RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి

LGTV


లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

**విలేకరులు కావలెను**

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,264 | పేజీలు -12 | ఆదివారం -26 - జూలై - 2026 | వెల రూ.2/-


# డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలి

## ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షించేలా సంస్థాగత నిర్మాణం





- డ్రగ్స్‌పై విద్యా సంస్థలకు బాధ్యత అప్పగించాలి
- రెండు లేదా మూడు నెలలకోసారి ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై సమీక్ష
- స్మార్ట్ సిగ్నలింగ్ విధానంపై సమగ్రంగా అధ్యయనం
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఒక బ్యూరోను ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రవాణా వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసే ఈ బ్యూరోకు సంస్థాగత నిర్మాణం ఉండాలని సూచించారు. మిగతా 2 లో




## గుంతకల్లు - బళ్లారి రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ మోదీకి చంద్రబాబు ధన్యవాదాలు

- గుంతకల్లు - బళ్లారి మధ్య 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం
- రాయలసీమ, ఉత్తర కర్ణాటక, గోవా రాష్ట్రాల మధ్య పెరగనున్న రవాణా అనుసంధానం
- లక్షలాది మందికి ప్రయోజనం కలుగుతుందన్న చంద్రబాబు

## విద్యార్థి నేత నుంచి కేంద్ర మంత్రిగా.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందించిన కిషన్ రెడ్డి




కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

విద్యార్థి ఉద్యమాల నుంచి అంకితభావంతో ప్రజా సేవకు వచ్చారన్న కిషన్ రెడ్డి



## విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నాను

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందించిన లోక్‌సభలో ప్రతిపక్ష నేత
- ప్రతి విద్యార్థికి, యువకుడికి అభినందనలు తెలిపిన రాహుల్
- ప్రధాన డిమాండ్లు ఇంకా నెరవేరలేదన్న కాంగ్రెస్ అగ్రనేత
- మోదీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ మిగతా 2 లో

# రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



- అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపన్న పొన్నం
- కేంద్రంపై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని వ్యాఖ్య

హైదరాబాద్: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మిగతా 2 లో

## ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ 'బంగారు' అవకాశం

చిగురుగుంట-బి.సొనత్తం గనుల్లో 12,500 కిలోల బంగారం ఉన్నట్లు అంచనా




ఏపీ తలుపుతట్టిన మరో 'బంగారు' అవకాశం.. చంద్రబాబు సొంత జిల్లాలో భారీ పసిడి నిక్షేపాలు!

ఈ-వేలంలో పాల్గొనడానికి ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ సన్నాహాలు

వేలం లేకుండానే గనుల్ని కేటాయించాలని కేంద్రాన్ని కోరేందుకు ప్రభుత్వం కసరత్తు




## మోదీ ప్రభుత్వ అహంకారం ఓడింది

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా.. ఘాటుగా స్పందించిన మల్లికార్జున ఖర్గే
- విద్యార్థుల గొంతుక ప్రభుత్వ గర్వాన్ని దించిందని వ్యాఖ్య
- ఇది యువత విజయం, మోదీ మొండితనం ఓటమన్న ఖర్గే
- ప్రియాంక గాంధీ రియాక్షన్ వైరల్




## దిగొచ్చిన ధర్మేంద్ర ప్రధాన్...

### కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా

- నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ తప్పుకొంటున్నట్లు ప్రకటన
- గత కొన్నిరోజుల పరిణామాలు బాధించాయని వ్యాఖ్య
- వ్యక్తిగత ప్రతిష్ఠకు పోవడం లేదని వెల్లడి
- యువత ఆకాంక్షలను గౌరవిస్తున్నట్లు లేఖలో పేర్కొన్న వైనం
- మోదీకి రాజీనామా పత్రాన్ని పంపిన ప్రధాన్

ఢిల్లీ: దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్, పరీక్షల అక్రమాలపై




## పదవులు శాశ్వతం కాదని, ప్రజా విశ్వాసమే ముఖ్యం

- ఇది బీజేపీ 'దేశమే ముందు' అనే సిద్ధాంతానికి నిదర్శనం
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్.. 'దేశమే ముందు' అని ప్రశంస
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రశంసించిన బండి సంజయ్

## ఇది యువత సాధించిన విజయం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రియాంక గాంధీ




నీట్-యూజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

ఇది యువత సాధించిన విజయమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ హర్షం

యువత గొంతును ఎప్పటికీ ఎవరూ అణచివేయలేరని ప్రియాంక వ్యాఖ్య

# తాత్కాలిక ఉపశమనం కాదు, శాశ్వత పరిష్కారం కావాలి

## పొగాకు రైతుల సమస్యలపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం

- పొగాకు సంక్షోభంపై కేంద్రం దృష్టి.. శాశ్వత పరిష్కారానికి సీఎం చంద్రబాబు పట్టు
- రైతులను ఆదుకునేందుకు కేంద్ర బృందం మూడు ప్రతిపాదనలు
- బయ్యర్లతో కేంద్ర మంత్రి పెమ్మసాని చర్చలు.. సోమవారం మరోసారి సమావేశం



అమరావతి: రాష్ట్రంలోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు జరిపిన నిరంతర సంప్రదింపుల ఫలితంగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఉన్నతస్థాయి బృందాన్ని రాష్ట్రానికి పంపింది. మిగతా 2 లో

# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే ప్రచారంలో నిజం లేదు

: పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఉద్దేశపూర్వకంగా కొందరు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్న పొంగులేటి

కాంగ్రెస్ పాలనలో 20 శాతం వరకు రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందిందని వెల్లడి

హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నామన్న మంత్రి



హైదరాబాద్: హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర మంత్రి మిగతా 2 లో

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం..
## క్షమాపణ చెప్పాల్సిందేనని ఆదేశం

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే వివాదంపై మూడుసార్లు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలైనప్పటికీ, ఆయన వైఖరిలో మార్పు రాకపోవడాన్ని ఉన్నత న్యాయస్థానం తీవ్రంగా మందలించింది. కనీసం క్షమాపణ కూడా కోరకుండా ఆయన దాఖలు చేసిన అఫిడవిట్ అహంకారపూరిత ధోరణికి నిదర్శనమని జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా లోతుకుంట పరిధిలోని 40 ఎకరాల భూమిలో జులై 17న హైడ్రా అధికారులు చేపట్టిన కూల్చివేతపై శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. కమిషనర్ వెంటనే క్షమాపణ చెప్పాలని, వివాదాస్పద భూమి విషయంలో మళ్లీ జోక్యం చేసుకోబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆదేశించింది. ఇలాంటి అధికారుల విషయంలో కఠినంగా వ్యవహరించకపోతే, చట్టం ముందు అందరూ సమానమే అనే ప్రాథమిక సూత్రం దెబ్బతింటుందని కోర్టు పేర్కొంది. కేసులో ప్రతివాది కాకపోయినప్పటికీ, సదరు అధికారి తనకు సర్వాధికారాలు ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, హైకోర్టు చరిత్రలోనే ఇటువంటి ప్రవర్తన చూడలేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అడ్వొకేట్ జనరల్ అభ్యర్థన మేరకు ప్రస్తుతం సంయమనం పాటిస్తున్నామని, లేనిపక్షంలో కస్టడీకి ఆదేశించేవారమని హెచ్చరించారు. కేవలం ఒక జీవో ద్వారా ఏర్పాటైన హైడ్రాకు ఇన్ని అధికారాలు ఎక్కడివని, ఎంపిక చేసిన స్థలాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కేసు తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. కమిషనర్ నూతన అఫిడవిట్ దాఖలు చేసిన అనంతరం, అవసరమైతే సైన్యాన్ని రంగంలోకి దింపడంపై గతంలో ఇచ్చిన ఆదేశాలను పరిశీలిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది.

## ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ 'బంగారు' అవకాశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ 'బంగారు' అవకాశం తలుపుతట్టింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఖనిజ సంపద వెలికితీతపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇటీవల కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు గనుల తవ్వకాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా అయిన చిత్తూరులో భారీ బంగారు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ గనులను దక్కించుకుని, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ద్వారానే బంగారం వెలికితీయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం చిగురుగుంట-బిసానత్తం ప్రాంతంలోని గనుల్లో సుమారు 22 లక్షల టన్నుల బంగారు ఖనిజం ఉన్నట్లు అంచనా. నిపుణుల లెక్కల ప్రకారం.. ఒక టన్ను ఖనిజాన్ని శుద్ధి చేస్తే 5.64 గ్రాముల బంగారం లభించే అవకాశం ఉంది. ఈ లెక్కన మొత్తం ఖనిజం నుంచి ఏకంగా 12,500 కిలోల (12.5 టన్నులు) బంగారం వెలికితీయవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఈ గనులను ఏపీఎండీసీకే దక్కేలా చూడాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఏపీఎండీసీ ఈ గనుల లీజు కోసం నిర్వహించనున్న ఈ-వేలంలో పాల్గొనడానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం రూ.37 కోట్ల బ్యాంకు గ్యారెంటీని కూడా సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. జులై నెలాఖరులోగా ఈ బిడ్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉంది. మరోవైపు వేలం ప్రక్రియ లేకుండానే ఈ గనులను నేరుగా ఏపీఎండీసీకి కేటాయించాలని కేంద్రాన్ని కోరేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇటీవల తెలంగాణలోని సింగరేణికి రెండు బొగ్గు గనులను, ఒడిశాలో బాక్సైట్ లీజును కేంద్రం వేలం లేకుండానే కేటాయించింది. ఇదే పద్ధతిలో తమకు కూడా చిగురుగుంట గనులతో పాటు రామగిరి, రొద్దం, జవకుల గనులను కేటాయించాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించనుంది. గతంలో ఈ ప్రాంతంలో తవ్వకాలు జరిగినా, 'పెరిగిన రవాణా ఖర్చులు, అప్పట్లో బంగారం ధరలు తక్కువగా ఉండటంతో 2000 సంవత్సరంలో గనులను మూసివేశారు. 2018లో జరిగిన వేలంలో ఎన్ఎండీసీ గనులను దక్కించుకున్నప్పటికీ, న్యాయపరమైన చిక్కులతో ముందుకు సాగలేకపోయింది. చివరికి ఎన్ఎండీసీ వెనక్కి తగ్గడంతో ఇప్పుడు ఈ గనులను దక్కించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మార్గం సుగమమైంది. వేలంలో గనులు దక్కితే, మరో సంస్థతో కలిసి తవ్వకాలు చేపట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు...
## శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం

తిరుపతి: తిరుమల కొండపై భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. వారాంతం కావడంతో... శ్రీవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరాగా, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. క్యూలైన్లు శిలాతోరణం వరకు విస్తరించాయి. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. శుక్రవారం (జులై 24) ఒక్కరోజే 78,721 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.98 కోట్లుగా నమోదైంది. శ్రీవారికి 38,018 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. టీటీడీ లడ్డూ విక్రయాల ద్వారా 4.37 లక్షల లడ్డూలను భక్తులకు అందజేసింది. అదేవిధంగా, అన్నప్రసాద కేంద్రాల్లో 2.87 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కొండపై ఉన్న వైద్య కేంద్రాల్లో 3,682 మందికి వైద్య సేవలు అందించారు. నేడు ఆదివారం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుమల యాత్రకు వచ్చే భక్తులు ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని సూచిస్తున్నారు.

## మోదీ ప్రభుత్వ అహంకారం ఓడింది

ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థుల నుంచి వెల్లువెత్తిన తీవ్ర నిరసనలు, విపక్షాల ఒత్తిడి నడుమ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రముఖ నటి ప్రియాంక చోప్రా సహా పలువురు ప్రముఖులు స్పందించారు. దేశంలోని విద్యార్థుల గొంతుక ఎట్టకేలకు అహంకారపూరిత ప్రభుత్వ గడపను తాకిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. విద్యావ్యవస్థ ప్రక్షాళనను కోరుతూ దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత సాధించిన విజయమిదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. "ఇది సత్యానికి లభించిన విజయం. ప్రధాని మోదీ మొండివైఖరికి దక్కిన ఓటమి. అవినీతిమయమైన ఈ ప్రభుత్వం కారణంగా నష్టపోయిన కుటుంబాలందరిదీ ఈ విజయం" అని ఖర్గే అభివర్ణించారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పార్లమెంటు నుంచి వీధుల వరకు ఏకతాటిపై నిలిచి పోరాడిన ప్రతిపక్షాల ఐక్యతే ఈ విజయానికి కారణమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ యువతరానికి క్షమాపణ చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేసి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

స్పందించిన ప్రియాంక చోప్రా

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నటి ప్రియాంక చోప్రా సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. విద్యార్థుల పోరాటాన్ని ప్రస్తావిస్తూ, "తమ డిమాండ్ల కోసం దృఢంగా నిలబడి నిరసన తెలిపిన యువతకు, ప్రజాస్వామ్యానికి ఇది దక్కిన భారీ విజయం" అని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ కాగా, దీనిపై ప్రియాంక చోప్రా స్పందిస్తూ 'నమస్కారం', 'లవ్' ఎమోజీలను జత చేసి తన మద్దతును చాటారు.

## గుంతకల్లు - బళ్లారి రైల్వే లైన్లకు
## కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్
### మోదీకి చంద్రబాబు ధన్యవాదాలు

అమరావతి: గుంతకల్లు - బళ్లారి మధ్య 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ ప్రాంత మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిర్ణయం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ఈ ప్రాజెక్టును ఆమోదించినందుకు ప్రధాని మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నూతన రైల్వే మార్గాల వల్ల తూర్పు, పశ్చిమ రైల్వే కారిడార్ మరింత బలోపేతం కావడంతో పాటు... రాయలసీమ, ఉత్తర కర్ణాటక, గోవా రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానం గణనీయంగా మెరుగుపడుతుంది. ప్రయాణికుల ప్రయాణ సమయం తగ్గడంతో పాటు సరకు రవాణా వేగవంతమై, ప్రస్తుతం ఉన్న మార్గాలపై రద్దీ తగ్గుతుంది. మొత్తం రూ.1,264 కోట్ల భారీ వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో దాదాపు రూ.600 కోట్లు కేవలం ఆంధ్రప్రదేశ్ పరిధిలోనే ఖర్చు కానున్నాయి. ఈ రైలు మార్గాల ద్వారా పరిశ్రమలకు ఊతం లభించడమే కాకుండా కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుంది. దీనివల్ల కొత్త ఆర్థిక అవకాశాలు సృష్టింపబడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వేగవంతమైన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిరంతర సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థుల ఐక్యతను
## చూసి గర్విస్తున్నాను

ఢిల్లీ: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. దేశంలో విద్యా వ్యవస్థను తిరిగి సరైన మార్గంలో పెట్టేందుకు ఈ పరిణామం ఒక పెద్ద అడుగు అని అభివర్ణించారు. వీధుల్లోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు పోరాడిన ప్రతి విద్యార్థికి, యువకుడికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని సోషల్ మీడియా వేదికగా సందేశాన్ని విడుదల చేశారు. విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నానని రాహుల్ వ్యాఖ్యానించారు. మంత్రి పదవి నుంచి ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకొన్నప్పటికీ, తమ ప్రధాన డిమాండ్లు ఇంకా నెరవేరలేదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులు, దేశ భవిష్యత్తును గౌరవిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన హింసకు, లాఠీఛార్జీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనే రెండు ముఖ్యమైన డిమాండ్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. బాధ్యులైన ప్రతీ ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టాల్సిందేనని ఉద్ఘాటించారు. ఈ ప్రభుత్వం చేతిలో అణచివేతకు గురైన రైతులు, కూలీలు, పేదలు, ఇతర వర్గాల ప్రజలందరూ తమ ఆత్మగౌరవం కోసం రాజ్యాంగబద్ధంగా నిలబడాల్సిన సమయం వచ్చిందని రాహుల్ పిలుపునిచ్చారు. అణచివేతకు భయపడకుండా ధైర్యంగా నిలబడటంలోనే అసలైన నిరసన బలం ఉందన్నారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించిన రాహుల్ గాంధీ, "ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని పేర్కొన్నారు.

## తాత్కాలిక ఉపశమనం కాదు,
## శాశ్వత పరిష్కారం కావాలి

మొదటి పేజి తరువాయి

శనివారం కర్నూలు జిల్లా పర్యటనకు బయలుదేరే ముందు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి నితిన్ కుమార్ యాదవ్, డైరెక్టర్ మౌనికా గౌర్ భేటీ అయ్యారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డీబీవీ స్వామి, వ్యవసాయ, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులు, టొబాకో బోర్డు ప్రతినిధులు పాల్గొన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు రూపొందించిన మూడు కీలక ప్రతిపాదనలపై కేంద్ర బృందం సీఎంతో చర్చించింది. వడ్డీ లేని వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, ప్రోత్సాహకాలు, ధర లోటు భర్తీ వంటి అంశాలు ఈ ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఏ నిర్ణయం తీసుకున్నా రైతుల ప్రయోజనాలకే పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు. ఏటా ఇదే సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కనుగొనాలని సూచించారు. "తాత్కాలిక ఉపశమన చర్యలతో సరిపెట్టకుండా, స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక వ్యూహాలతో ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. రైతులు, బయ్యర్లు, టొబాకో బోర్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. అందరి సమష్టి బాధ్యతతోనే ఇది సాధ్యం" అని ఆయన అభిప్రాయపడ్డారు. పంటను నిల్వ ఉంచుకుని ధరలు స్థిరపడ్డాక అమ్ముకునే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. చర్చలను ముందుకు తీసుకెళ్లి, పరిష్కారం కనుగొనాలని కేంద్ర మంత్రి పెమ్మసానికి సూచించారు.సీఎం సూచనల మేరకు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర ప్రభుత్వ అధికారులతో కలిసి పొగాకు బయ్యర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని, బయ్యర్లు కూడా సహకరించాలని కోరారు. తదుపరి చర్చల కోసం సోమవారం మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ భేటీలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొని రైతుల కష్టాలను కేంద్ర ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు.

## దిగొచ్చిన ధర్మేంద్ర ప్రధాన్...
## కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా

ఢిల్లీ: దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్, పరీక్షల అక్రమాలపై కొనసాగుతున్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి సమర్పించిన ఆయన.. దేశ యువత ఆకాంక్షలను గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ.. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణల కోసం పనిచేస్తున్నానని పేర్కొన్నారు. నీట్-యూజీ పరీక్షలో అక్రమాలు వెలుగులోకి రాగానే కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ దర్యాప్తునకు ఆదేశించిందని, పరీక్షను రద్దు చేసి రీ-ఎగ్జామ్ నిర్వహించిందని గుర్తు చేశారు. వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేశాయని ప్రధాన్ చెప్పారు. పరీక్షా మాఫియా వల్ల ఒక్క ప్రతిభావంతుడికీ అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతో మొదటి రోజు నుంచే తాను బాధ్యత తీసుకున్నానని తెలిపారు. అయితే రీ-ఎగ్జామ్ ఫలితాల సమయంలో కొందరు బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. గత పది రోజులుగా జరిగిన పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని, ఇది వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని ప్రధాన్ స్పష్టం చేశారు. జంతర్‌మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, దేశ వ్యతిరేక శక్తులు ఈ అంశాన్ని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా కాపాడేందుకు, వారు చదువుపై దృష్టి పెట్టేలా చేయడానికే తాను రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన, ప్రజాసేవను ఇకముందు కూడా కొనసాగిస్తానని పేర్కొన్నారు. కొందరు నిరుద్యోగులను ఉద్దేశించి సీజేఐ చేసిన వ్యాఖ్యలతో పుట్టిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ).. నీట్ పేపర్ లీక్, విద్యావ్యవస్థలో అవకతవకలపై 2026 జూన్ నుంచి ఉద్యమం మొదలుపెట్టింది. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజుల నిరాహార దీక్షతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. ఢిల్లీలోని జంతర్‌మంత్ వేదికగా సాగిన ఈ పోరు అనతి కాలంలో అనూహ్య ఆదరణను సొంతం చేసుకుంది. జులై 20న పార్లమెంట్ ముట్టడి లక్ష్యంగా తలపెట్టిన 'చలో సంసద్' కార్యక్రమంతో ఉద్యమం మరో స్థాయికి చేరింది. పోలీసుల లాఠీఛార్జి, వాంగ్‌చుక్‌ను బలవంతంగా ఆసుపత్రికి తరలించడం వంటి పరిణామాలతో దేశవ్యాప్తంగా యువత, ప్రముఖులు తమ గొంతుకను వినిపించారు. దీంతో దిగొచ్చిన కేంద్రం విద్యార్థులతో చర్చలు ప్రారంభించింది. స్వయంగా ప్రధాని ఉద్యమాన్ని చల్లార్చేందుకు ప్రకటనలు చేశారు. నీట్ పేపర్ లీక్‌కు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేపర్ లీక్ కేసులను వేగంగా విచారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలాగే సంబంధిత చట్టాలను సైతం కఠినతరం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులతో శుక్రవారం రెండు దఫాలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లను ఉంచారు. వాటిలో నీట్ పేపర్ లీక్ వల్ల చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసన చేపట్టిన విద్యార్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోబోమని హామీ వంటి వాటికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. దీంతో వాంగ్‌చుక్ సైతం తన దీక్షను విరమించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో మాత్రం సంశయించింది. కానీ, విద్యార్థులు ఆ విషయంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పడంతో మంత్రి రాజీనామా చేయక తప్పలేదు.

## పదవులు శాశ్వతం కాదని, ప్రజా విశ్వాసమే ముఖ్యం

హైదరాబాద్: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. ఇది బీజేపీ అనుసరించే "దేశం మొదట, పార్టీ తర్వాత, వ్యక్తిగతం ఆఖరు" అనే మూల సిద్ధాంతానికి నిదర్శనమని ఆయన శనివారం పేర్కొన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజల విశ్వాసమే అత్యంత కీలకమని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థి ఉద్యమ నేత స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా కీలక బాధ్యతల వరకు ధర్మేంద్ర ప్రధాన్ దశాబ్దాలుగా దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే ప్రజల గొంతుకను వినడం, వారి అభిప్రాయాలను గౌరవించడమేనని బండి సంజయ్ వివరించారు. క్లిష్ట సమయాల్లో బాధ్యతను స్వీకరించే ధైర్యం ప్రదర్శించడమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎదురైన అవకతవకలపై విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో, ప్రజాభిప్రాయానికి విలువనిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఆయన నైతిక విలువలకు నిదర్శనమని కొనియాడారు. నీట్-యూజీ సహా పలు పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ పరిణామాల మధ్యే ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన రాజీనామా లేఖను సమర్పించారు. కాగా, ఇది ప్రజాస్వామ్య పోరాట ఫలితమని, యువత ఉద్యమానికి లభించిన విజయమని ప్రతిపక్ష నేతలు అభివర్ణిస్తున్నారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు
## కఠిన నిబంధనలు తీసుకురావాలి

ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ఈ అంశంపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీల ఏర్పాటుపై ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రతి రెండు లేదా మూడు నెలలకోసారి ట్రాఫిక్ క్రమబద్ధికరణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని చెప్పారు. ట్రాఫిక్ వ్యవస్థలో నిబంధనలకన్నా క్రమబద్ధీకరణపై ఎక్కువగా దృష్టి సారించాలని, వాతావరణంలో వచ్చే మార్పులు, కార్యాలయాల పనివేళలు, రద్దీ సమయాలు, స్థానిక సంస్కృతిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కొత్తగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి ముందే ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన అధ్యయనం జరగాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చర్యలు పటిష్టం చేయాలని, ఓఆర్ఆర్‌పై ఇష్టానుసారం వాహనాలు నిలపకుండా నిరంతర పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు.

### హైదరాబాద్‌లో స్మార్ట్ సిగ్నలింగ్!

హైదరాబాద్ నగరంలో స్మార్ట్ సిగ్నలింగ్ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట్ల అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించాలని, సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలని సూచించారు.

### డ్రగ్స్‌పై విద్యా సంస్థలకు బాధ్యత అప్పగించాలి

'డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలి. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి సంస్థల యాజమాన్యాలను బాధ్యుల్ని చేయాలి. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాలనే బాధ్యుల్ని చేయాలి. క్యాంపస్ బయట జరిగే కార్యకలాపాలు గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలి. విద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలి. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలి..'అని సీఎం చెప్పారు.

### సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్

'డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలి. డ్రగ్స్‌ను గుర్తించడం, మాని?పంచడం, శిక్షించడం అన్న మూడు దశలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించాలి. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని పరిశీలించండి. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయండి..'అని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్‌రెడ్డి, కె.రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల
## కేంద్రం దిగివచ్చింది: పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ పోరాటం, దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దనే బలమైన గుణపాఠం కేంద్రానికి దక్కిందని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి మెట్టు అని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, మెట్రో సేవలు బంద్ చేసి, లాఠీ ఛార్జీలు జరిపినా వెరవకుండా వేలాది మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొనడం కేంద్రంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఉద్యమించి విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజావ్యతిరేక విధానాలపై ఇదే రీతిలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## రౌడీయిజం సహించేది లేదని,
## శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉంటాం

కర్నూలు: ముఖ్యమంత్రి చంద్రబాబు తన పాలనలో నిర్లక్ష్యానికి, అలసత్వానికి చోటు లేదని గట్టిగా హెచ్చరించారు. కర్నూలు జిల్లా ఆలూరులో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. వైసీపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించడంతో పాటు, ప్రభుత్వ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజాధనం వృథా అయినా, ప్రజలకు సేవలు అందడంలో జాప్యం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు.

ప్రతిపక్షంపై తీవ్ర విమర్శలు

గత ఐదేళ్ల పాలనలో రాయలసీమకు చేసిందేమీ లేదని, తాము రెండేళ్లలోనే ఇరిగేషన్‌పై రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తే, వారు ఐదేళ్లలో రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని చంద్రబాబు ఆరోపించారు. "బాబాయిని గొడ్డలితో లేపేసి, ఆ కేసును మా మీదకు నెట్టి సానుభూతితో ఓట్లు సంపాదించుకోవాలని చూశారు. ఇకపై అలాంటి నీచ రాజకీయాలు సాగవు. రౌడీయిజం చేసే వారిని, ఆడబిడ్డల జోలికి వచ్చేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. శాంతిభద్రతల పరిరక్షణకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది" అని చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. గతంలో రాయలసీమలో ఫ్యాక్షన్ గొడవలు ఉండేవని, తమ పాలనలో శాంతిని నెలకొల్పామని గుర్తుచేశారు.

అధికారుల పనితీరుపై అసహనం

అనంతరం, నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు, సేవల అమలుపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. 42 రకాల సేవలపై తన వద్ద ఉన్న డేటాను ప్రస్తావిస్తూ, పలువురు అధికారుల పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వెళ్లగక్కారు. అన్న క్యాంటీన్ నిర్వహణ, తాగునీటి సరఫరా, రోడ్లపై గుంతలు, రీసర్వే, మధ్యాహ్న భోజనం, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ వంటి అంశాల్లో ఆలూరు నియోజకవర్గం వెనుకబడి ఉందని గణాంకాలతో సహా వివరించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంపై సంబంధిత అధికారిని నిలదీసిన సీఎం, "మీ పరిస్థితి బాగాలేదు. మళ్లీ వస్తా.. పరిస్థితి మారకపోతే చాలా సీరియస్‌గా ఉంటుంది. అవసరమైతే ట్యాంకర్లు పెట్టండి, కానీ ప్రజలకు నీళ్లు ఇవ్వాల్సిందే" అని ఆదేశించారు. ఆర్టీసీ బస్సు సర్వీసులు కూడా సరిగా లేవన్న ఫిర్యాదులపై స్పందిస్తూ, "మీరు ఆంధ్రాలో ఉన్నారో, కర్ణాటకలో ఉన్నారో అర్థం కావడం లేదు. నెల రోజుల్లో పరిస్థితి మారకపోతే మీ కథ వేరేగా ఉంటుంది" అని ఆర్టీసీ అధికారికి వార్నింగ్ ఇచ్చారు. తాను ఇంత కష్టపడుతుంటే క్షేత్రస్థాయిలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలోనే, గిరిజన సంక్షేమ హాస్టళ్లు, శాప్ వంటి కొన్ని శాఖల పనితీరును ప్రశంసించడం గమనార్హం. ప్రజలకు మెరుగైన పాలన అందించే వరకు తన పోరాటం ఆగదని చంద్రబాబు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## ఇది యువత సాధించిన విజయం
## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రియాంక గాంధీ

ఢిల్లీ: నీట్-యూజీ పరీక్షల అవకతవకల వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని, వారి గొంతును ఎవరూ, ఎప్పటికీ అణచివేయలేరని ఆమె స్పష్టం చేశారు. శనివారం తన లోక్‌సభ నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడిన ప్రియాంక గాంధీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వార్త తనను కొంత భావోద్వేగానికి గురిచేసిందని తెలిపారు. "గత పది, పన్నెండేళ్లుగా మన యువత ఎప్పుడు చైతన్యవంతమవుతుందా అని నేను అనేకసార్లు నన్ను నేను ప్రశ్నించుకున్నాను. నేడు దేశ యువత గళం విప్పింది, వారి గొంతు వినిపించింది. ఇది ఎంతో సంతోషకరమైన విషయం" అని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పిస్తూ, "ఆర్ఎస్ఎస్ తన భావజాలంతో మొత్తం విద్యా వ్యవస్థను నింపేస్తోంది. మన పూర్వీకుల సిద్ధాంతాలను ప్రణాళికాబద్ధంగా నాశనం చేస్తున్నారు. నిరసన తెలిపిన వారిపై అధికార బలాన్ని ప్రయోగించారు. అయితే, ప్రజలే అత్యంత శక్తివంతులని ప్రతి పాలకుడూ ఈ ఘటన ద్వారా గుణపాఠం నేర్చుకోవాలి. ఈ రోజు మన దేశాన్ని మనం తిరిగి నిలబెట్టుకుంటున్నాం" అని ఆమె వ్యాఖ్యానించారు. నీట్-యూజీ పేపర్ లీక్ ఆరోపణలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ మద్దతుతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు ఉద్ధృతంగా జరిగాయి. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలన్నది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రజాస్వామ్య విజయంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సోనమ్ వాంగ్‌చుక్ అభివర్ణించారు.

## విద్యార్థి నేత నుంచి కేంద్ర మంత్రిగా..
## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందించిన కిషన్ రెడ్డి




హైదరాబాద్: కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన తన స్పందనను తెలియజేశారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ, దశాబ్దాల పాటు ప్రజా సేవకు అంకితమైన ధర్మేంద్ర ప్రధాన్ యువత ఆశయాలు, ఆకాంక్షలకు ఎల్లప్పుడూ చేరువగా ఉన్నారని కొనియాడారు. విద్యార్థి నాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ధర్మేంద్ర ప్రధాన్, యువత ఎదుర్కొనే సమస్యలతో పాటు విద్య ద్వారా వచ్చే పరివర్తనపై క్షేత్రస్థాయిలో లోతైన అవగాహన కలిగి ఉన్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అనుభవంతోనే ఆయన విద్యాశాఖ బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారని అభిప్రాయపడ్డారు. విద్యారంగంలోని క్లిష్టమైన సవాళ్లను సమన్వయం చేస్తూనే, విద్యా అభ్యాసన శక్తిపై పూర్తి విశ్వాసంతో ఆయన పనిచేశారని గుర్తుచేసుకున్నారు. భారతదేశ విద్యారంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, దేశ విద్యార్థుల సంక్షేమం పట్ల ఆయన చూపిన నిబద్ధత, జాతి నిర్మాణంలో ఆయన అందించిన అమూల్యమైన సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతాయని ప్రశంసించారు. కేంద్ర మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ అందించిన అంకితభావంతో కూడిన సేవలకు కిషన్ రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే
## ప్రచారంలో నిజం లేదు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్: హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ వద్ద ఉన్న స్పష్టమైన గణాంకాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. గత రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని, ప్లాట్ల విక్రయాలు ఏకంగా 40 శాతం వరకు పెరిగాయని వెల్లడించారు. గత పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలోనే రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పుంజుకుందని తెలిపారు. 2004-2014 మధ్య నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ సెక్టార్ అభివృద్ధితో హైదరాబాద్ రోల్ మోడల్‌గా మారి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని మంత్రి గుర్తుచేశారు. ఇటీవలి దావోస్ పర్యటనలో కూడా పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు నగరంలో పెట్టుబడులకు ఆసక్తి చూపారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.7 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టును చేపడుతున్నామని... తొలి విడత 28 కిలోమీటర్ల పరిధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే పాతబస్తీని కలుపుతూ రెండో విడతగా రూ.24 వేల కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో భూముల భద్రత, భరోసా కోసం 'భూభారతి' చట్టాన్ని అందుబాటులోకి తెచ్చామని, దానిలోని చిన్నపాటి సాఫ్ట్‌వేర్ సమస్యలను మరో 15-20 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జీహెచ్ఎంసీ/కోర్ పరిధిలోని పేదల కోసం తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ ప్రతినిధుల కోరిక మేరకు అనుమతుల ప్రక్రియలో 'ఫాస్ట్ ట్రాక్' సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పుస్తక బ్యాగుల పంపిణీ

గేట్ కారేపల్లి యన్ఆర్ఐ గుడిపూడి తిరుమల రావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 25 : వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గేట్ కారేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు యన్ఆర్ఐ గుడిపూడి తిరుమల రావు ఆధ్వర్యంలో పుస్తక బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు అవసరమైన పుస్తక బ్యాగులను అందజేసి వారి భవిష్యత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.అనూష, గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు జక్కుల కుమార్, ఓరికొర్ల వీరభద్రం, సామినేని తిరుపతిరావు, తాళ్లూరి అప్పారావు, చెరుకూరి రామారావు, మందా రామారావు, చెరుకూరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొని విద్యార్థులకు పుస్తక బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా గుడిపూడి తిరుమల రావు మాట్లాడుతూ, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం, విద్యా అభివృద్ధి, గ్రామీణ ప్రగతి, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్న ఆయనకు మరింత ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ వంటి సేవా కార్యక్రమాలతో ఎమ్మెల్యే జన్మదినాన్ని అర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అభిప్రాయపడ్డారు.

## ఉచిత టూర్ పేరుతో రూ. 22 లక్షల టోకరా హాలిడే మెంబర్‌షిప్ పేరుతో 15 మందికి మోసం

గచ్చిబౌలి పోలీసుల దర్యాప్తు ముమ్మరం



లోకల్ గైడ్ సైబరాబాద్ ఉచిత కూపన్లు, ఆకర్షణీయమైన బహుమతులు, విలాసవంతమైన టూర్ ప్యాకేజీల పేరుతో అమాయకులను వలలో వేసుకుని లక్షల రూపాయలు కాజేస్తున్న ముఠా గుట్టును గచ్చిబౌలి పోలీసులు రట్టు చేశారు. హాలిడే మెంబర్‌షిప్ పేరుతో తక్కువ ఖర్చులో దేశ, విదేశీ పర్యటనలు కల్పిస్తామని నమ్మించి పలువురి నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు 15 మంది బాధితులు పోలీసులను ఆశ్రయించగా, వారి నుంచి రూ.22 లక్షలకు పైగా వసూలు చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం న్యూఢిల్లీ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న 4ఆర్ సీజన్స్ హాలిడేస్ ప్రైవేట్ లిమిటెడ్, ది పసిఫిక్ హాలిడే వరల్డ్ సంస్థల పేరుతో రాజేష్ కుమార్, ముఖర్జీ రిలన్ అగర్, అల్పు యాదవ్, రామ్ సింగ్ రామ్ తదితరులు ఈ మోసానికి పాల్పడుతున్నట్లు గుర్తించారు. హైదరాబాద్‌లోని ప్రముఖ షాపింగ్ మాల్స్, కమర్షియల్ ప్రాంతాల్లో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి ఉచిత కూపన్లు, గిఫ్ట్ వోచర్లు, లక్కీ డ్రా బహుమతుల పేరుతో ప్రజలను ఆకర్షించేవారు. అనంతరం ఎంపికైనట్లు చెప్పి వారిని నగరంలోని ప్రముఖ స్టార్ హోటళ్లకు, ముఖ్యంగా రాడిసన్ హోటల్‌కు ఆహ్వానించి హాలిడే మెంబర్‌షిప్ పథకాలపై గంటల తరబడి ప్రజెంటేషన్లు ఇచ్చేవారు. రూ. లక్షా 25 వేలు చెల్లిస్తే ఐదేళ్లపాటు ప్రతి సంవత్సరం ఏడు రాత్రులు, ఎనిమిది రోజుల దేశీయ టూర్ సౌకర్యం కల్పిస్తామని, 10 ఏళ్ల మెంబర్‌షిప్ తీసుకుంటే దేశంతో పాటు విదేశీ పర్యటనలు కూడా ఏర్పాటు చేస్తామని నమ్మించేవారు. ప్రత్యేక డిస్కౌంట్లు, జీవితకాల ప్రయోజనాలు, కుటుంబ సభ్యులకు అదనపు సదుపాయాలు, ఆకర్షణీయమైన సర్టిఫికెట్లు చూపిస్తూ వినియోగదారులను ఒప్పించేవారు. సమావేశం ముగిసేలోపే నిర్ణయం తీసుకోవాలని ఒత్తిడి తెచ్చి, క్రెడిట్ కార్డులను స్వైప్ చేయించి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో బాధితుల్లో ఒకరు ఈ నెల 24న గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఈ నెల 16న గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్‌కు పిలిపించి పలు హామీలు ఇచ్చి తన నుంచి క్రెడిట్ కార్డు ద్వారా రూ.3.40 లక్షలు చెల్లించేలా చేశారని, డబ్బు చెల్లించిన తర్వాత ఒప్పందంలో పేర్కొన్న సేవలు అందించకపోగా సంస్థ ప్రతినిధులు సరైన స్పందన కూడా ఇవ్వలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో ఇదే తరహాలో మోసపోయిన మరో 14 మంది కూడా ముందుకు వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు నమోదైన ఫిర్యాదుల ఆధారంగా నిందితులు సుమారు రూ.22 లక్షలకు పైగా వసూలు చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. మరిన్ని బాధితులు ఉండే అవకాశముందని భావిస్తున్న పోలీసులు సంస్థ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, నిర్వాహకుల పాత్రపై లోతుగా విచారణ చేపట్టారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఏదైనా హాలిడే లేదా పెట్టుబడి పథకంలో చేరే ముందు సంస్థ విశ్వసనీయతను పూర్తిగా నిర్ధారించుకోవాలని, ఆకర్షణీయమైన ఆఫర్లకు వెంటనే ఆకర్షితులై డబ్బు చెల్లించవద్దని హెచ్చరించారు. ఒప్పంద పత్రాలను పూర్తిగా చదివిన తర్వాతే సంతకాలు చేయాలని, క్రెడిట్ కార్డులను స్వైప్ చేయాలని ఒత్తిడి చేసే వారిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి మోసాలకు గురైన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సైబర్ నేరాల విభాగాన్ని సంప్రదించి ఫిర్యాదు చేయాలని పోలీసులు కోరారు.

## వికలాంగుల న్యాయమైన హక్కులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి.

వికలాంగు హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీనివాసులు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. వికలాంగుల న్యాయమైన హక్కులను ప్రభుత్వం అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చినటువంటి పెంచిన వికలాంగుల పెన్షన్స్ వెంటనే అందించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో వికలాంగుల జీవో ప్రకారం 5 శాతం రిజర్వేషన్స్ కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. బస్, ట్రైన్ పాస్ లను పునరుద్ధరించాలన్నారు. అంతేకాకుండా ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ లు ప్రభుత్వాన్ని తమ వికలాంగుల హక్కుల గురించి, వాటి అమలు గురించి ప్రశ్నించకపోవడం బాధగా ఉందన్నారు. కేవలం ఓట్ల సమయంలో మా వికలాంగులకు ప్రాధాన్యతనిచ్చి ఇప్పుడు విస్మరించడం ఎంతవరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పార్టీలు వికలాంగులను మోసం చేస్తున్నట్లు ఆరోపించారు. నూతన పెన్షన్స్ అందించి మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు మాదిరిగా పెంచిన పెన్షన్స్ ను తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెరిగిన పెన్షన్స్ వికలాంగులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగుల హక్కులు, న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కులు పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

## పెరిక విద్యార్థి వసతి గృహ అధ్యక్షులు డా. దొంగరి వెంకటేశ్వర్లు చేయూత

కోకాపేట భవన నిర్మాణానికి ఐదు లక్షల విరాళం ప్రకటన

నాలుగు లక్షల రూపాయల అందజేత.

మరింత మంది దాతలు ముందుకు రావాలని పిలుపు.

హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై(లోకల్ గైడ్ న్యూస్):మూడు దశాబ్దాలకు పైగా నిస్వార్థ సేవలతో వేలాది మంది పెరిక విద్యార్థులకు,కుల సమాజానికి అండగా నిలుస్తూ, పెరిక విద్యార్థి వసతి గృహ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న పెరిక విద్యార్థి వసతి గృహ అధ్యక్షులు డా. దొంగరి వెంకటేశ్వర్లు మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. కోకాపేటలో నిర్మాణంలో ఉన్న పెరిక ఆత్మగౌరవ భవనం కోసం రూ.5,00,000 విరాళాన్ని ప్రకటించి, అందులో గతంలో రూ.3,00,000, ప్రస్తుతం మరో లక్ష రూపాయల చెక్కును రాష్ట్ర అధ్యక్షుడు గటక విజయ్ కుమార్ కి,గౌరవ అధ్యక్షుడు మద్దాలింగయ్య , భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సుందరి వీరభాస్కర్ సమక్షంలో అందజేసి భవన నిర్మాణానికి తన వంతు చేయూతను అందిస్తున్నారు. సంఘ సేవలో ముందుండే నాయకత్వం, సమాజం పట్ల అంకితభావం, విద్యార్థుల పట్ల మమకారం, దాతృత్వం డా. దొంగరి వెంకటేశ్వర్లు ని పెరిక సమాజంలో ప్రత్యేక వ్యక్తిగా నిలబెట్టాయి. వారి సేవలు, ఉదారత భావితరాలకు స్ఫూర్తిదాయకం. చెక్కును అందించిన అనంతరం డాక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం అంకితభావంతో భవన నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా మరింత మంది దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డా. దొంగరి వెంకటేశ్వర్లు సేవాభావానికి తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం అధ్యక్షులు గటిక విజయ్ కుమార్ , గౌరవాధ్యక్షులు మద్దా లింగయ్య , కోకాపేట భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సుందరి వీరభాస్కర్ , ముఖ్య సలహాదారు శ్రీరామ్ భద్రయ్య , మాజీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం దయానంద్ , దాసరి మల్లేశం , బొలిశెట్టి వీరయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్ , పరపతి సంఘం అధ్యక్షులు అందె శ్రీనివాస్ , సంక్షేమ సమితి అధ్యక్షులు బత్తిని పరమేష్ , రాష్ట్ర కోశాధికారి సందెల లింగం , నిర్మాణ కమిటీ కో-చైర్మన్ చుంచు ఉషన్న , నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి కుంచాల బాలరాజు శ్రీనివాస్ , రాష్ట్ర నాయకులు, నిర్మాణ కమిటీ సభ్యులు, పలువురు కుల ప్రముఖులు హృదయపూర్వక అభినందనలు తెలియజేసి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సమిష్టి సాగుతోనే రైతుకు లాభం -- ఎఫ్‌పీఓలతో అభివృద్ధి సాధ్యం: రాజయ్య

**కారేపల్లిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు -- భూసార పరీక్షలు, ఆధునిక సాగుపై రైతులకు సూచనలు**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 25 : రైతులు సమిష్టి తత్వంతో ముందుకు సాగితేనే వ్యవసాయ రంగంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కోఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య అన్నారు. శనివారం కారేపల్లిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ), కారేపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన సదస్సుకు సంఘ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోలేకపోవడంతో ఉత్పత్తి తగ్గి, సాగు వ్యయాలు పెరుగుతున్నాయని తెలిపారు. రైతులకు సాంకేతిక సేవలు, మార్కెటింగ్ సౌకర్యాలు, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందించేందుకు ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేసిందన్నారు. రూ.2 వేలతో సభ్యత్వం పొందిన ప్రతి రైతుకు ప్రభుత్వం మరో రూ.2 వేల వాటాను జతచేస్తుందని, ఆ నిధులతో రైతులకు అవసరమైన సేవలను సంస్థ ద్వారా అందిస్తామని వివరించారు. ఎఫ్‌పీఓలో 750 మంది సభ్యులను చేర్చుకునే అవకాశం ఉండగా, కారేపల్లి సొసైటీలో ఇప్పటికే 400 మంది సభ్యులు చేరి కార్యకలాపాలు ప్రారంభించారని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కవిరాజ్ మాట్లాడుతూ వరిని నేరుగా విత్తే పద్ధతి ద్వారా సాగు ఖర్చు, నీటి వినియోగం తగ్గడమే కాకుండా అధిక దిగుబడి లభిస్తుందని చెప్పారు. ఈ విధానంతో పంట కాలం సుమారు 15 రోజులు తగ్గుతుందని తెలిపారు. రైతులు తమ భూముల భూసార స్థాయిని తెలుసుకుని, అవసరానికి అనుగుణంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. అందుకోసం భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం భూసార పరీక్షలు నిర్వహించే విధానాన్ని రైతులకు వివరించి, భూసార పరీక్షల కిట్లను పంపిణీ చేశారు. అలాగే సమిష్టి తత్వంతో వ్యవసాయం అభివృద్ధి చేసేందుకు రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఓ డొమైన్ ఎక్స్‌పర్ట్ చావా అరుంధతి, సీఈవో బొల్లు హనుమంతరావు, దిశ కమిటీ సభ్యురాలు దారావత్ హేమలత బాలాజీ, సర్పంచ్‌లు అంగోత్ మత్రు, ఈసాల వెంకటేశ్వరరావు, భూక్య పద్మ, భూక్య రంజిత్ కుమార్, పూసం రామారావు, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, రైతు ప్రతినిధులు బానోత్ రాంమూర్తి, కడియాల సుధాకర్, సురేందర్ మనియర్, కిలారి అప్పారావు, సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దబోయిన ఉమాశంకర్, ఆదెర్ల రాములు, అడపా పుల్లారావు, అజ్మీర నరేష్, కాసాని లక్ష్మీనారాయణ, గడ్డం వెంకటేశ్వర్లు, పెర్ని వెంకటేశ్వర్లు, వడ్డె అనంతయ్య, ఈసాల ఛాయాదేవి, నాగండ్ల జగన్, అజ్మీర ఈర్యా, చాగంటి వెంకటేశ్వర్లు, అజ్మీర హేమ్లా, బట్టు సంగయ్య, ధళ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బివికె) ఆధ్వర్యంలో కుట్టు మిషన్స్ పంపిణీ



( లోకల్ గైడ్. ఖమ్మం) 2026:-- స్థానికఖమ్మం మంచికంటి హాల్ నందు బివికె ఆధ్వర్యంలో రెండవ విడత కుట్టు మిషన్లు పంపకం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో నన్నక గోవిందరావు అధ్యక్షతన జరిగిన సభలో విశిష్ట అతిధి బి.వి.కె ( లిదీ.ఎ.ఖ)ట్రస్టు జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు మరియు ముఖ్య అతిథిగా విచ్చేసిన బి.వి.కె ట్రస్టు ప్రధాన కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ట్రస్టు ద్వారా గత 20 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు మరియు ఉచిత కుట్టు మిషన్, ఉచిత యోగాలు మరియు కంప్యూటర్ కేంద్రాలు నడపటం తమకు గర్వంగా ఉన్నదని వీటికి సహకరించే ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. మహిళలకు ప్రత్యేకంగా కుట్టు మిషన్ల ద్వారా తమ ఆర్థిక సాధికారతను సాధించేందుకు ఉపయోగపడే విధంగా ఉంటుందని ఈ కార్యక్రమంలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ల మహిళా టీచర్ పి ప్రమీల, ఖమ్మం జిల్లా వివిధ ట్రస్టుల నిర్వాహకులు డి సుధాకర్,వాసిరెడ్డి దయానంద్,పసుమర్తి రంగారావు, పెన్షనర్స్ సంఘం అధ్యక్ష-కార్యదర్శులు గోపీచంద్ -నెల్లూరు వీరబాబు, పారుపల్లి ఝాన్సీ కుమారి తదితరులు మాట్లాడారు. వేదిక మీదకు వక్తలను బివికె సెంటర్ కార్యదర్శి ఎస్ కె అఫ్జల్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి వీరభద్రం, టి వెంకట్రావ్,సామినేని నాగేశ్వరరావు, జి రామారావు, జాన్ , పుల్లయ్య, పి రామకృష్ణ,టి శివనారాయణ, భాస్కరరావు, జి శ్రీదేవి, రమా శేఖరం, స్వామి మరియు కుట్టు మిషన్లు నేర్చుకున్న మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోట్ల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు ప్రవీణ్ మరియు ఎన్ ఆర్ ఐ పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు కె హిమబిందు సహకారంతో మిషన్లు ఇవ్వడం జరిగింది.

## ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన -- రేగులగూడెంలో జాగ్రత్తలపై సూచనలు

సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 25:కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాగు చేయదగిన ప్రత్యామ్నాయ పంటలు, నీటి వినియోగంలో పాటించాల్సిన మెళకువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి అధ్యక్షతన, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగుపై విస్తృతంగా వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అలాగే వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని, నేల తేమను సంరక్షించే పద్ధతులను అనుసరించాలని వివరించారు. పంటల ఎంపిక, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యంపై రైతులకు పలు సూచనలు చేశారు. సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి మాట్లాడుతూ, రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అందిస్తున్న సూచనలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ స్థాయిలో రైతులకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీసాం రవి కుమార్, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ , పాలకవర్గ సభ్యులు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై అధికారులు తెలిపిన సూచనలను ఆసక్తిగా విన్నారు.

## భవ్య టాలెంట్ స్కూల్‌లో ఉచిత నేత్ర , దంత వైద్య శిబిరానికి విశేష స్పందన...!




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:మియాపూర్‌లోని అల్విన్ కాలనీలో ఉన్న భవ్య టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో, ఎలైట్ ఐ హాస్పిటల్ , విజయ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్స్, మదీనగూడ సంయుక్త సహకారంతో శుక్రవారం శు క్రవారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉచిత నేత్ర మరియు దంత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 200 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత నేత్ర, దంత పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్. ఎస్. రావు, ప్రధానోపాధ్యాయురాలు పుష్ప సరిత, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొని శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎస్. ఎస్. రావు మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులో కూడా నిర్వహించేందుకు భవ్య టాలెంట్ స్కూల్ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

## దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా



న్యూఢిల్లీ/ హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై25(లోకల్ గైడ్ న్యూస్):దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన నీట్(టీజుజు) పేపర్ లీకేజీ వ్యవహారంలో సంచలన పరిణామం చోటుచేసుకుంది. దేశ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నీట్ పేపర్ లీకేజీపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా న్యూఢిల్లీలోని చారిత్రాత్మక జంతర్ మంతర్ వద్ద నీట్ అభ్యర్థులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. విద్యార్థుల నిరసనలకు తీవ్ర నిరసన జ్వాలలు తోడవడంతో కేంద్రంపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఎట్టకేలకు విద్యార్థుల సుదీర్ఘ పోరాటం ఫలించడంతో మంత్రి రాజీనామా బాట పట్టక తప్పలేదు. నిందితులపై కఠిన చర్యలకు కేంద్రం సిద్ధమరోవైపు, నీట్ పేపర్ లీకేజీకి పాల్పడిన సూత్రధారులు, పాత్రధారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా పావులు కదుపుతోంది. ఈ కుంభకోణంతో సంబంధం ఉన్న నిందితులపై చట్టపరమైన తీవ్ర చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షా విధానంలో కీలక సంస్కరణలు తెచ్చేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది.

## రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ గా గుండె గణేష్ ముదిరాజ్ నియామకం

లోకల్ గైడ్ మియాపూర్ : రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ గా శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ కు చెందిన సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ను అధిష్ఠానవర్గం నియమిశీచారు. సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావం, ప్రజాసేవాలో ఉంటూ పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పకుండా పాటించడం వల్ల తన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టాన వర్గం తనను జిల్లా కమిటీలో తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి రావడానికి కారకులైన శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్ గారికి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి గారికి, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు గారికి, స్థానిక నాయకులకు, అనుబంధ సంఘాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ అభివృద్ధి కి మరింత శక్తి వంచన లేకుండా పనిచేస్థానన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అందరిని కలుపుకొని, ప్రజలను చైతన్య పరుస్తామని పేర్కొన్నారు

## వంగూరి వాచకం- నవరత్నాలు

**1. తీయదనమే లేకుంటే**
**తేనెకు విలువెక్కడిది**
**నీతో ధనమే లేకుంటే**
**మర్యాద నీకెక్కడిది.**

**2.ఎంతో సాధించానని**
**ఏల మిడిసిపడతావు**
**చెప్పు సూర్యచంద్రులకైనా**
**తప్పునా గ్రహణం ముప్పు.**

**3.వంకర మాటలను**
**ప్రజలు నమ్ముతారా**
**వంకాయల రేటుకు**
**వజ్రాలు అమ్ముతారా.**

**4.నోరు ఊరిస్తాయి**
**ఊహలు**
**నీరు కారుస్తాయి**
**అపోహలు.**

**5.ఒకరితో ఒకరు కలిస్తే**
**కాపురం**
**ఒకరినొకరు భరిస్తే**
**గోపురం.**

**6.ఈమధ్య బౌద్ధమతం**
**బహుళ విస్తరణం**
**ఇంటింటా బుద్ధుడే**
**ఇస్తుందు దర్శనం.**

**7.అలుపు లేకుండా**
**ఫలితమెలా వస్తుంది**
**రాపిడి లేకుండా**
**రత్నమైనా మెరుస్తుందా.**

**8.అందమైన జీవితం**
**పొందలేదని కుంగిపోతావేలా**
**నవజీవన నిర్మాతగా**
**ముందుకు కదిలి అందుకోవేలా.**

**9.పిట్టకు విసిరితే తగలవచ్చు**
**చెట్టుకు బాణం**
**మనిసిని కసిరితే గుచ్చవచ్చు**
**మనసును వాగ్బాణం**

**వంగూరి గంగిరెడ్డి**
**9652286270**
**షాద్ నగర్**



## నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ బాధ్యులపై కఠిన చర్య తీసుకోవాలి

### సంబంధిత శాఖ మంత్రిని వెంటనే పదవి నుంచి తొలగించాలి:

బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ డా. కూరపాటి రమేష్....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై25(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ ,దేశవ్యాప్తంగా ఆందోళనకు గురిచేసిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ డా. కూరపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ప్రవేశ పరీక్షల్లో చోటుచేసుకున్న లోపాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ సంబంధిత శాఖ మంత్రిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతు నొక్కివేయడం రాజకీయాలు కాదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడమే ప్రభుత్వ ధర్మమని ప్రొఫెసర్ డా. కూరపాటి రమేష్ అన్నారు. ప్రభుత్వం ఎప్పుడూ నాయకుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే విధంగా వ్యవహరించాలని సూచించారు.భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతను మరింత పటిష్టం చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించేలా చీూా వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన రద్దు చేస్తూ ఖూరాజ లాంటి స్వయం ప్రతిపత్తి గల కేంద్ర స్థాయి సంస్థ ను నీట్ ప్రవేశ పరీక్ష కు నిర్వహించే బాధ్యతను అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రెస్ మీట్ లో పాల్గొన్నవారు డా. కొణతం కృష్ణ, ప్రో. బెనర్జీ రాష్ట్ర వైస్ చైర్మన్, దారం జనార్ధన్, ధనలక్ష్మి, దేవిక, ప్రో. అంజయ్య, కొలిపాక ప్రకాష్, నగేష్, దొమ్మటి ప్రవీణ్ కుమార్, రవితేజ, నిరంజన్ మొదలగు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డిని విమర్శించే అర్హత సామెల్ కు లేదు.

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించే అర్హత మందుల శామ్యూల్ కు లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మాలాంటి దళిత నాయకులకు ఎమ్మెల్యే పెద్దపీట వేషాడన్నారు .రాజగోపాల్ రెడ్డి ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదు.. యావత్తు తెలంగాణ ప్రజలు ఆయన వైపు చూస్తున్నారు అని అన్నారు. కులం, మతం, ప్రాంతం అనే తేడా లేకుండా రాజ్ గోపాల్ రెడ్డి మానవత్వం తో చేస్తున్న సేవలు తెలంగాణకే ఆదర్శం అన్నారు .నువ్వు టికెట్ ఇప్పియ్యమని రాజ్ గోపాల్ రెడ్డి ఇంటి చుట్టూ తిరిగి బతిమాలుకున్న విషయం మర్చిపోయినవేమో కానీ మేం మరచిపోలేదు అని అన్నారు. నీకోసం మేమంతా వచ్చి అక్కడ ప్రచారం చేసినది మర్చిపోయావా ,రాజ్ గోపాల్ రెడ్డి సహకారం లేకపోతే నేను గెలిచేవాడినే కాదు అని నువ్వు మీడియాతో మాట్లాడింది నిజం కాదా ? అని ప్రశ్నించారు.సాయం చేసిన మనిషి పై దుమ్మెత్తిపోస్తూ నీ నీచపు తత్వాన్ని దళితజాతికి పూస్తున్నావ్ అని విమర్శించారు.దళిత జాతి బిడ్డలకు పదవులు ఇస్తూ ప్రోత్సహిస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని కొనియాడారు.కోమటిరెడ్డి బ్రదర్స్ పై మందుల సామెల్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని.. బేషరతుగా క్షమాపణ చెప్పాలి. లేకుంటే అదే దళితుల బిడ్డల చేతిలో చెప్పుదెబ్బలు తింటావ్ ఖబర్దార్ మందుల సామేల్ అని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాల వెంకన్న యాదవ్, పందుల భాస్కర్, పందుల నరసింహ, మాధగోని రాజేష్ గౌడ్, పాలకూరి యాదయ్య గౌడ్, కుంభం చెన్నారెడ్డి, మిరియాల వెంకన్న, వివిధ గ్రామాల కాంగ్రెస్ సర్పంచులు ఏర్పుల మోహన్ బాబు, జీడిమెట్ల సైదులు, కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు, దాసరి గోవర్ధన్, కదిరి లింగయ్య, చీమల రాజు, నాయకులు పంతంగి స్వామి గౌడ్, నడిపల్లి యాదగిరి, నకరికంటి యాదయ్య గౌడ్, మక్కెన అప్పారావు, పుట్ట శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఓ సిటీలో వైభవంగా బీరన్న బోనాలు

### బోనం ఎత్తి మొక్కులు చెల్లించుకున్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై25(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ ఓ సిటీ లోని బీరన్న బోనాల పండుగ అత్యంత వైభవంగా జరిగింది అన్నారు. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలు, భక్తులతో కలిసి ఆయన సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్రబెల్లి ప్రదీప్ రావు స్వయంగా తలపై బోనం ఎత్తి, బీరన్న స్వామివారికి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని కొనియాడారు. మన ఊరు, మన ప్రజలు చల్లగా ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆ బీరన్న స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## పేటలో ఫీజు రీయింబ ర్స్మెంట్ బకాయిపై సంత కాల సేకరణ



నారాయణపేట జూలై 25:బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఫీజుల బకాయి బిజెపి లడాయి కార్యక్రమం లో భాగంగా శనివారం నారాయణపేట పట్టణం లోని వివిధ కళాశాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబ ర్స్మెంట్ ,స్కాలర్షిప్ బకాయిల వివరాలతో కూడిన సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేవైఎం పట్ట ణ అధ్యక్షుడు జాజాపూర్ మణిశంకర్ మాట్లాడుతూ ,2021 నుండి 2026 వరకు విద్యార్థులకు రావాల్సిన ఫీజురియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్స్ ఇవ్వకుండా ప్రభు త్వం విద్యార్థుల జీవితాల తో చెలగాటం ఆడుతున్న దని అన్నారు.ప్రభుత్వ నిర్ల క్ష్య ధోరణి తో కళాశాల యాజమాన్యం రియంబ ర్స్మెంట్ రాకపోవడంతో చాలా ఇబ్బందులతో కళాశాల నడుపుతున్నార న్నారు.ప్రభుత్వానికి విద్యా ర్థుల ఫీజు రియాంబర్స్మెం ట్,స్కాలర్ షిప్లు చెల్లించా లని హైకోర్టు సూచించినా ప్రభుత్వం నిర్లక్ష్యం విడడం లేదని అన్నారు. విద్యార్థుల సమస్యల సాధన కోసం మునుముందు బిజెవైఎం కార్యాచరణ రూపొందించి ఉద్యమం ఉధృతం చేస్తా మనిహెచ్చరించారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో బీజేవైఎం నాయ కులు మోహన్, మనీ మోడీ, ప్రకాష్, డి మణి, అంజి, చేతన్, అరవింద్, నవీన్ చామకూర, బాలకృ ష్ణ, గోకుల్, ఏబీవీపీ నాయ కులు నరేష్, చరణ్ ఇంతి యాజ్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ పట్టణాన్ని సూపర్ సిటీగా తీర్చి దిద్దుతా.

### హైదరాబాద్ మాదిరిగా నల్గొండలో రోడ్ల అభివృద్ధి-రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. నల్గొండ జిల్లా కేంద్రం, మర్రిగూడ జంక్షన్ వద్ద నామ్ రోడ్డుపై 65 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఫ్లైఓవర్ ను శనివారం రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మర్రిగూడ ఫ్లైఓవర్ జంక్షన్ ను హైదరాబాద్ ఫ్లై ఓవర్ ల మాదిరిగా పెయింటింగ్స్, ఆర్ట్స్,ప్రముఖుల చిత్రాలతో మనసుకు ఆహ్లాదాన్ని కలిగించేలా తీర్చిదిద్దడం జరిగిందని చెప్పారు. మర్రిగూడ వద్ద నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ వద్ద అందరికీ తెలిసే విధంగా పేర్లు తెలిపే బోర్డ్ ల్ తో పాటు, ఇండికేటర్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల ఆక్సిడెంట్లు తగ్గే అవకాశం ఉందని, నల్గొండ పట్టణ వాసులు కాలుష్యం బారిన పడకుండా అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఇదివరకే 750 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.చర్లపల్లి మర్రిగూడెం తో పాటు, మరికొన్ని చుట్టుపక్కల గ్రామాలలో రోడ్లు,డ్రైన్ల అభివృద్ధికి గాను మట్టి రోడ్డు లేకుండా అన్ని సిసి రోడ్లే వేసేందుకు 300 కోట్ల రూపాయలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందు కు ప్రతిపాదనలు సమర్పించినట్లు మంత్రి వెల్లడించారు. రైల్వే ట్రాక్ వద్ద ఫ్లైఓవర్ రానుందని వాటి తెలిపారు.రోడ్ల నిర్మాణం సందర్భంగా భూములు కోల్పోయిన రైతులు నష్టపోకుండా గతంలో ఎవరూ చెల్లించని విధంగా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిందని మంత్రి వెల్లడించారు. పట్టణంలో ఇటీవలే తాగునీటి పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయించడం జరిగిందని, మరో 290 కోట్ల రూపాయల మంజూరుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ,నెల రోజుల్లో మంజూరు వస్తుందని ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. నల్గొండ పట్టణాన్ని సూపర్ సిటీగా తీర్చి దిద్దుతానని ఇదివరకే చెప్పడం జరిగిందన్నారు.నల్గొండ నియోజకవర్గంలో డబుల్ రోడ్ల నిర్మాణంతో పాటు, అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లెముల వద్ద మినీ ట్యాంక్బండ్ అభివృద్ధి, బక్కతాయికుంట పై భాగంలో 7 కోట్లతో చెరువు పనులకు, అలాగే పట్టణానికి అవసరమైన అదనపు సబ్ స్టేషన్ ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ అభివృద్ధికి ఎన్ని నిధులైనా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా రాష్ట్రంలో అన్ని హ్యాం రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నామని, గతంలో మండలం నుంచి జిల్లా కేంద్రానికి డబల్ రోడ్లు లేవని ,తమ హయాంలో వీటిని చేపట్టడం జరుగుతున్నదని, నల్గొండ-దేవరకొండ 4 లైన్ల హ్యాం రోడ్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా శంకుస్థాపన చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా ఇలాంటి డబల్ రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నామన్నా రు .దీని ద్వారా తెలంగాణలో ఆర్ అండ్ బి శాఖను రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్నామని తెలిపారు. అభివృద్ధితో పాటు ,విద్య, వైద్య రంగాలలో నిరుపేదలకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మంత్రి తెలిపారు.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,స్థానిక కార్పొరేటర్ పెరిక స్వాతి మాట్లాడారు.మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, కార్పొరేటర్లు బొడ్డుపల్లి లక్ష్మి,గుమ్మల జానకి,నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకురి రమేష్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ పున్నమోహన్,ఈ ఈ శ్రీధర్ రెడ్డి ,డిఈ గణేష్,ఏ ఈ లు ,తహసీల్దార్ పరుశురాం, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## బీసీ సాధికారత సదస్సు ను విజయవంతం చేయాలి

### తెలంగాణ రక్షణ సేన నాయకుల పిలుపు




నారాయణపేట జూలై 2:ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఆగస్టు 6న టి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ బిసి సాధికారత సదస్సును విజయవంతం చేయాలని టి ఆర్ ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని టి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 6న ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న బీసీ సాధికారత సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జి గవినోళ్ల శ్రీనివాస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అదే విధంగా మక్తల్ నియోజకవర్గ టి ఆర్ ఎస్ ఇంచార్జి డి.కె.సి.హెచ్. వెంకటన్న మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సోదర సోదరీమణులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు మాట్లాడుతూ టి ఆర్ ఎస్ ప్రకటించిన పంచ జన్యం"లో భాగంగా ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతే రాజు, ఉద్యోగాల కల్పన, ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సాధికారతతో పాటు సామాజిక న్యాయం అత్యంత కీలకమైన అంశమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని సామాజిక న్యాయ సాధన దినోత్స వంగా నిర్వహించాలని పార్టీ అధినేత్రి కవిత నిర్ణయించిన నేపథ్యంలో, నారాయణపేట జిల్లా ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా మహిళా నాయకురాలు సంధ్యారాణి మాట్లాడుతూ, తెలంగాణలో సామాజిక న్యాయం సాధించాలంటే కవిత అక్క నాయకత్వమే సరైన దిశ అని అన్నారు.ఈ కార్యక్రమంలో దామ ర్గిద్ద మండల పార్టీ అధ్య క్షులు నర్సింహారెడ్డి, నాయకులు డాక్టర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర రాజీనామా విద్యార్థి శక్తి విజయం

బండి వేణు



నారాయణపేట జూలై 25:కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి శక్తి విజయమని నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్,ఎబివిపి పూర్వ నాయకుడు బండి వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విద్యార్థుల ఐక్యత, పోరాట పటిమ ముందు ఎంతటి పెద్ద వ్యక్తి అయినా తలవంచాల్సిందేనని మరోసారి రుజువైందన్నారు. "స్టూడెంట్స్ పవర్ - నేషన్ పవర్"అనే సూక్తి నేడు నిజమైందన్నారు.విద్యార్థుల హక్కులను కాలరాస్తూ, అక్రమాలకు పాల్పడిన ధర్మేంద్ర తన పదవికి రాజీనామా చేయడమే ఇందుకు రుజువు అన్నారు.వారం రోజులుగా విద్యా ర్థులు, యువత చేసిన శాంతియుత నిరసనలు, సోషల్ మీడియా ఉద్య మం, ప్రజల మద్దతు వల్లనే ఈ నిర్ణయం సాధ్యమైం దన్నారు.ఇది ఒక్క వ్యక్తి రాజీనామా కాదు. ఇది ప్రజాస్వామ్యానికి, విద్యార్థి శక్తికి దక్కిన విజయం అన్నారు.విద్యా వ్యవస్థను కాపాడేందుకు, అవినీతికి తావు లేకుండా చేయడానికి విద్యార్థులు ఇకపై కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.ప్రజల గొంతు విన్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇకనైనా విద్యార్థుల భవి ష్యత్తుకు భరోసా ఇచ్చే నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మిగిలింది ఆరు రోజులే...ఓటును సురక్షితం చేసుకోండి

### కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్



నారాయణపేట జూలై 25: ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమం మరో ఆరు రోజుల్లో ముగుస్తుందని నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరు పాల్గొని తమ ఓటును సురక్షితం చేసుకో వాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో ప్రజలకుపిలుపునిచ్చారు.ప్రజల నిర్లక్ష్యం వల్లే ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ దరఖాస్తు గడువు ఆగస్ట్ 3 వరకు పొడిగించింద న్నారు.అయినప్పటికీ ప్రజలు శ్రద్ధ చూపడం లేదని అన్నారు.శ్రద్ధ చూపి ఎన్యూమరేషన్ దరఖాస్తు చేయకపోతే ఓటు గల్లంతు అవుతుందనిసూచించారు.అలాగే బి ఎల్ ఏ 2లు సహకరించి వేగవంతంవ చేయాలనికోరారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో ఇప్పటి వరకు 50 శాతం కూడా పూర్తి కాలేదని తెలుస్తోందని అన్నారు. వంద శాతం సర్ ను పూర్తి చేసేందుకు బూత్ ల వారీ గా నియమించిన బిజెపి బి ఎల్ ఓ లు ఫారాలు భర్తీ చేసి సహకరించాలని కోరా రు.రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు ఓటర్లు తమ వివరా లను అందజేసేందుకు ఆగస్ట్ 3 వరకు గడువు ఉందని,దీనిపై ఎలాంటి అపోహలు కలగకుండా గడువుకు ముందే సంబంధి త బిఎల్ఓలు, యువత సంబంధిత ప్రజలకు సరైన అవగాహన కల్పించి ఎస్ఐ ఆర్ ప్రక్రియను వందశాతం విజయవంతం చేయాలని కోరారు.

## పోలీసులు పక్షపాత ధోరణి మానుకోవాలి

### బి జె వై ఎం అధ్యక్షుడు మణిశంకర్



నారాయణపేట జూలై 25: పోలీసులు పక్షపాత ధోరణి మానుకోవాలని నారాయణపేట బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు జాజాపూర్ మణిశంకర్ అన్నారు. ఇటీవల ఏబీవీపీ ఆధ్వర్యం లో నారాయణపేట పట్టణంలోని సవర్కర్ చౌరస్తా లో విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తు న్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమం చేయడం జరిగిందన్నా రు.ఈ కార్యక్రమాన్ని పోలీసులి అడ్డుకొని ఎబివిపి నాయకులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మానికి రెండు రోజుల ముందే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ ను దహనం చేయడం జరిగిందన్నారు.కానీ ఆ సమయంలో పోలీసులు అక్కడే ఉండి ప్రేక్షక పాత్ర పోషించారనీ విమర్శిం చారు.,కనీసం ఆపే ప్రయత్నం కూడా చేయలే దన్నారు, వారిపై ఎలాంటి చర్యలు కేసులు కూడా చేపట్టలేదన్నారు. దీన్ని బట్టి పోలీసులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తు న్నారని అర్థం అవుతుందన్నారు.దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ విషయమై పునరాలోచించి ఏబీవీపీ విద్యార్థులపై నమోదు చేసిన కేసును ఎత్తివేయాలని కోరారు చేశారు .లేదా యూత్ కాంగ్రెస్ నాయకులపై సుమోటో గా కేసునైన నమోదు చేయాలని డిమాండ్ చేశారు.దేశ ప్రధానిపై ఇలాంటి చిన్న చూపు ధోరణి సరికాదని అన్నారు.

## ఆధునిక నేరాలను ఎదుర్కోవాలంటే..

### న్యాయవాదులు నిరంతరం

### నూతన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి:

ఫ్యాకల్టీ నల్సార్ లా యూనివర్సిటీ డాక్టర్ డి. బాలకృష్ణ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నేటి సమాజంలో నేరాల స్వరూపం వేగంగా మారుతుందని, సాంప్రదాయ నేరాలతో పాటు సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు,డిజిటల్ ఫ్రాడ్లు, కృత్రిమ మేధస్సు దుర్వినియోగం,డీప్ఫేక్లు, డేటా చోరీ, ఆన్లైన్ వేధింపులు,అంతర్జాతీయ నేరాల వంటి సవాళ్లు రోజురోజుకు పెరుగుతున్నాయని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, హైదరాబాద్ ఫ్యాకల్టీ డా.డి.బాలకృష్ణ అన్నారు.ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ , బార్ అసోసియేషన్ నల్లగొండ ఆధ్వర్యంలో సంయుక్తంగా శనివారం నల్లగొండ బార్ అసోసియేషన్ హాల్లో "ఆధునిక నేరాలు , క్రిమినల్ న్యాయవ్యవస్థ,నూతన సవాళ్లు, న్యాయపరమైన స్పందనలు" అంశంపై నిర్వహించిన న్యాయవాదుల అవగాహన సదస్సుకు ఐఏఎల్ జిల్లా అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి అధ్యక్షత వహించగా నల్సార్ లా యూనివర్సిటీ ఫాకల్టీ ఢి బాలకృష్ణ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు.నేరాల పరిణామానికి అనుగుణంగా క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ కూడా ఆధునికీకరణ చెందాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత (బి ఎన్ ఎస్ ఎస్), భారతీయ సాక్ష్య అధినియమం (బి ఎస్ ఏ) అమల్లోకి వచ్చిన నేపథ్యంలో న్యాయవాదులు వాటి నిబంధనలను లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు.డిజిటల్ సాక్ష్యాలు,ఎలక్ట్రానిక్ రికార్డులు,మొబైల్ ఫోరెన్సిక్ విశ్లేషణ, సీసీటీవీ ఫుటేజ్, సోషల్ మీడియా ఆధారాలు,కాల్ డేటా రికార్డులు వంటి ఆధారాలు నేటి క్రిమినల్ ట్రయల్స్లో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ ఆధారాల సేకరణ,సంరక్షణ,న్యాయస్థానంలో వాటి ఆమోదయోగ్యతపై న్యాయవాదులకు సమగ్ర అవగాహన ఉండాలన్నారు.కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం ఒకవైపు నేరాల దర్యాప్తుకు సహకరిస్తున్నప్పటికీ, మరోవైపు డీప్ఫేక్ వీడియోలు,డిజిటల్ మోసాలు,వ్యక్తిగత గోప్యత ఉల్లంఘనలు వంటి కొత్త సవాళ్లను సృష్టిస్తోందన్నారు. అందువల్ల చట్ట అమలు సంస్థలు,న్యాయవ్యవస్థ, న్యాయవాదులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.నేరాల నియంత్రణలో కేవలం శిక్షలు విధించడం మాత్రమే కాకుండా, వేగవంతమైన దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, బాధితులకు న్యాయం, నిందితుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, పారదర్శక విచారణ వంటి అంశాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.రాజ్యాంగం కల్పించిన న్యాయమైన విచారణ,సహజ న్యాయ సూత్రాలు, మానవ హక్కుల పరిరక్షణ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థకు మూలస్తంభాలని ఆయన పేర్కొన్నారు.సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు వ్యక్తిగత స్వేచ్ఛలను కూడా సమతుల్యంగా కాపాడటమే ఆధునిక న్యాయవ్యవస్థ లక్ష్యమని పేర్కొన్నారు.న్యాయవాదులు జీవితాంతం విద్యార్థులుగానే ఉంటారని,చట్టాల్లో వస్తున్న మార్పులు, సుప్రీంకోర్టు మరియు హైకోర్టుల తాజా తీర్పులు,సాంకేతిక పరిణామాలపై నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా మాత్రమే సమర్థవంతమైన న్యాయ సేవలను అందించగలరని డా.డి.బాలకృష్ణ అన్నారు.న్యాయవాదులు కాలానుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటేనే ఆధునిక నేరాలను సమర్థంగా ఎదుర్కొని, సమాజానికి న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించగలరని ఆయన వారన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ రాష్ట్ర నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, మునగాల నారాయణరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకవరపు సతీష్ కుమార్, కార్యదర్శి బి అశోక్ కుమార్,న్యాయవాదులు జీ.వెంకటేశ్వర్లు, జి.జవహర్ లాల్, భువనగిరి రవి, గుర్రం వెంకట్ రెడ్డి, నాంపల్లి నరసింహ, ఎన్ భీమార్జున్ రెడ్డి, నాగిరెడ్డి,పందుల సైదులు, నాంపల్లి భాగ్య,బి.వెంకటేశ్వర్లు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో వైభవంగా శత, సహస్రశత కటాభిషేకం...

### వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నాయిని...



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై25(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా వరంగల్‌లోని ప్రముఖ వేయి స్తంభాల దేవాలయంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా శత, సహస్రశత కటాభిషేక మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. తొలుత శ్రీ గణపతి మహారాజును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, అనంతరం శ్రీ రుద్రేశ్వర స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ నేతృత్వంలో నిర్వహించిన శత, సహస్రశత కటాభిషేక పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని, రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.పూజా కార్యక్రమం అనంతరం ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజాసేవే లక్ష్యంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు కారేపల్లి మండల కేంద్రంలో ఘనంగా

### కార్యకర్తలు రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహణ

### ఎమ్మెల్యే తనయుడు విగ్నేష్ నాయక్ కేక్ కట్ చేసి వేడుకల్లో





ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్,జూలై 25:కారేపల్లి మండల కేంద్రంలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ జెండాలతో, బ్యానర్లతో, జన్మదిన శుభాకాంక్షల ఫ్లెక్సీలతో కళకళలాడగా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తనయుడు విగ్నేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జైజైకారాలతో సభా ప్రాంగణాన్ని మారుమోగించారు. పూలమాలలు, శాలువాలతో విగ్నేష్ నాయక్‌ను సత్కరించి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రజాసేవా కార్యక్రమాలను కొనియాడారు.జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకు పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా భావాన్ని చాటిచెప్పారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు భోజన వసతి కల్పించారు. ఈ సేవా కార్యక్రమాలు కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చాయి.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వైరా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపుతున్న చొరవ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా ఎమ్మెల్యే ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.కార్యక్రమంలో కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జైజైకారాలు, నినాదాల నడుమ కారేపల్లి మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాతృమూర్తి అకాల మరణం

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ నేతలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ అకాల మరణం పట్ల ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నాయకులు మరియు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేష్ రెడ్డి,రామ్ మోహన్ రెడ్డి,రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోల్ల కార్తీక్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.షాబాద్ లోని పట్నం రుక్కమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి సంఘీభావం వ్యక్తం చేశారు.ఈ విషాద సమయంలో పట్నం నరేందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి మరియు అవినాష్ రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ క్లిష్ట సమయంలో పట్నం కుటుంబానికి తాము అండగా ఉంటామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

# పంట మార్పిడితోనే రైతులకు, సమాజానికి మేలు: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



లోకల్ గైడ్ మహబూబాబాద్, జూలై.25శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన గిరిజన రైతు బాదావత్ వీరన్న--బుజ్జి దంపతుల పొలంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పెసర విత్తనాలు వేసి పంట మార్పిడి విధానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు అవసరమైన సలహాలు అందించాలని ఆదేశించారు.వాతావరణ మార్పులు, అకాల వర్షాలు మరియు 'సూపర్ ఎల్-నినో' వల్ల ఏర్పడే వర్షాభావ పరిస్థితులను తట్టుకోవడానికి రైతులందరూ పంట మార్పిడి పద్ధతులను పాటించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.కేవలం వరి, మొక్కజొన్నలకే పరిమితం కాకుండా పప్పు దినుసులు, నూనె గింజలు (కుసుమ/ ఆయిల్ పామ్, నువ్వులు), కూరగాయల సాగుపై దృష్టి సారించాలి. ప్రతి రైతు తమ భూమిని భాగాలుగా చేసి వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటలు పండించాలన్నారు. జిల్లాలో నూతన ప్రాజెక్ట్ ద్వారా ప్రతి గ్రామంలో అన్ని రకాల పోషకాహార పంటలు పండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.(ఉపాధి హామీ) పథకంలోని యానిమల్ హెల్త్ క్లినిక్స్ సౌకర్యాన్ని ఉపయోగించి, కుక్కల మాదిరిగానే కోతులకు కూడా 'స్టెరిలైజేషన్' చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని అన్నారు. అధిక యూరియా, పురుగుమందుల వాడకం వల్ల ఆహారంలో పోషకాలు తగ్గి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతోందని. రైతులు సామాజిక బాధ్యతతో ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ/ఆరోగ్యకరమైన పంటలను పండించాలి. తక్కువ రసాయనాలు వాడే రైతుల ఉత్పత్తులకు నగరాల్లో మంచి మార్కెటింగ్ కల్పిస్తామని అన్నారు.అవసరం లేని పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి వేల కోట్లు వెచ్చించే బదులు, ఆ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు, మంచి పాఠశాలలు, కళాశాలలు నిర్మించుకోవచ్చని కలెక్టర్ అన్నారు.రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆలోచించి, ప్రభుత్వానికి సహకరిస్తూ లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు.పంట మార్పిడి అవగాహన కార్యక్రమంలో భాగంగా భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి- భారతీయ ఉద్యాన పరిశోధన స్థానం, బెంగళూరు వారిచే రూపొందించబడిన నల్ల తామర పురుగులు తట్టుకునే అర్క తేజస్వి రకం విత్తనాలను రైతులకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతి మీద పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. మధ్య తెలంగాణ మండలి జిల్లాలకు సంబంధించి మిరప సాగు గురించి పరిశోధనలు జరుపుతున్న ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల వారిచే ఈ రకాన్ని 2022 సంవత్సరం నుండి రైతుల క్షేత్రాలు లో సాగు చేయించి ఎకరానికి 40 క్వింటాల్ వరకు మిరప దిగుబడి సాధించడం జరిగింది. 2026 సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 250 ఎకరాలలో ఈ రకం విత్తనాన్ని రైతులకు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ విత్తనాల పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో డా.ప్రశాంత్ ప్రధాన శాస్త్రవేత్త, మల్యాల వారు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, మరిపెడ వ్యవసాయ సహాయ సంచాలకులు పి .మురళి, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ ప్రశాంత్ , కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్, ఉద్యాన శాస్త్రవేత్త ఎల్ సుహాసిని, వ్యవసాయ అధికారులు వీరా సింగ్, శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు, సర్పంచ్ లచ్చుపతి, మరిపెడ మున్సిపల్ చైర్మన్, మండల అభివృద్ధి అధికారి, తాసిల్దార్, ఇరిగేషన్ అధికారులు, విద్యుత్ అధికారులు,ఉద్యాన అధికారులు శాంతిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల అభ్యున్నతికి సహకార సంఘాలు మరింత బలోపేతం కావాలి .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్లగొండలోని చర్లపల్లి చేనేత సహకార సంఘం లిమిటెడ్ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చేనేత కళ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, మన అస్తిత్వానికి ప్రాణవాయువు లాంటిది. కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి నేసే అద్భుతమైన వస్త్రాలు మన రాష్ట్రానికి దేశస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చిందన్నారు.చేనేత కార్మికుల సంక్షేమం, వారి జీవనోపాధి బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలినాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా వారికి అందేలా సహకార సంఘాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. చేనేత రంగ అభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్న మంత్రి, చేనేత ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం కల్పించడం, కార్మికులకు ఉపాధి అవకాశాలను విస్తరించడం, యువతను చేనేత రంగం వైపు ఆకర్షించే కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నూతన పాలకవర్గం చేనేత కార్మికుల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకొని పనిచేయాలని ఆకాంక్షించారు.నూతన పాలకవర్గం సమష్టి కృషితో చర్లపల్లి చేనేత సహకార సంఘం మరింత అభివృద్ధి సాధించి చేనేత కార్మికులకు ఆదర్శంగా నిలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం నూతన పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా విద్యా ఫలితాల్లో రాష్ట్రంలో నే మొదటి స్థానంలో నిలవాలి జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట జూలై 25:విద్యా ఫలితాల్లో వచ్చే సంవత్సరం రాష్ట్రంలోనే నారాయణపేట జిల్లా మొద టి స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. శనివారం మరిక ల్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ సెంటర్ లో మరికల్ మండలంలోని ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్స్ మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూశిక్షణ ఎలా జరుగుతోంది, ఉపాధ్యా యులు ఎలా బోధిస్తున్నా రు అనే విషయాన్ని ప్రత్య క్షంగా చూడాలనే ఆసక్తితో శిక్షణ కార్యక్రమానికి వచ్చా నని తెలిపారు. వచ్చే ఏడా ది మన జిల్లా విద్యా ఫలితా ల్లో మరింత మెరుగైన స్థాయికి చేరుకొని, రాష్ట్రం లో మొదటి స్థానంలో నిలవాలని ఆమె ఆకాంక్షిం చారు. ఇప్పటి నుంచే మనమంతా కలిసి కృషి చేస్తే ఆ లక్ష్యాన్ని తప్పకుం డా సాధించగలం అన్నారు. రెండు రోజుల క్రితం ధన్వా డ మండలంలోని మందిప ల్లి పాఠశాలను సందర్శించ డం జరిగిందని, అక్కడ ఒక ఉపాధ్యాయుడు పిల్ల లకు ఎంతో చక్కగా బోధిం చడం చూశానని, పిల్లలతో నిరంతరం సంభాషిస్తూ, పాటలు, మ్యాప్‌లు వంటి బోధనా సామగ్రిని ఉపయో గించి, వారు మరచిపో కుండా నేర్పించడం ప్రధానం అన్నారు. పిల్లలు నేర్చుకు న్న విషయాలను గుర్తుంచు కోవడమే ముఖ్యమైన లక్ష్యం అని ఆమెతెలిపారు. ముఖ్యంగా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమంలో ఇంగ్లీష్, గణితం వంటి ప్రాథమిక అంశాలు ఎంతో కీలకం అన్నారు. ఈ బలమైన పునాదిపైనే వారి భవిష్య త్తు విద్య నిర్మాణం జరుగు తుందన్నారు.అందుకే ప్రతి ఉపాధ్యాయుడు బోధనను మరింత ఆసక్తికరంగా, పిల్లల భాగస్వామ్యంతో నిర్వహిస్తే వారు నేర్చుకున్న విషయాలను ఎప్పటికీ మర్చిపోరనీ, పిల్లలు టీవీ లో చూసిన పాటలు, సిని మాలు ఎందుకు గుర్తుంచు కుంటారంటే, అవి వారి మనసులో బలంగా ముద్ర పడతాయని చెప్పారు. అదే విధంగా వీడియోలు, డిజిట ల్ పాఠాలు, ఆన్ లైన్ బోధ నా వనరులను కూడా ఉప యోగిస్తే వారు త్వరగా అర్థం చేసుకుని ఎక్కువ కాలంగుర్తుంచుకుంటారన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా మనం కొత్త పద్ధతులను నేర్చుకుం టామనీ, ప్రతిరోజూ ఒకే విధంగా బోధించడం కాకుం డా, కొత్త ఆలోచనలు, వినూత్న బోధనా పద్ధతు లు, బోధనా సామగ్రిని ఉపయోగించడం ద్వారా ఉపాధ్యాయులకు కూడా సంతృప్తి కలుగుతుందనీ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు కొంత అదనపు శ్రద్ధ, సమయం, శక్తి కేటాయించడం చాలా అవసరం అన్నారు. గ్రామీ ణ ప్రాంత విద్యార్థులు ఎన్నో సామాజిక, ఆర్థిక సవాళ్ల మధ్య నుంచి వస్తుంటారనీ తెలిపారు. భవిష్యత్తు తరాన్ని తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యా యుల చేతుల్లోనే ఉందని ఆమె పేర్కొన్నారు.తాను ఎప్పుడూఉపాధ్యాయులకు ఒక విషయం చెబుతుం టానని, తల్లిదండ్రులు చెప్పి న మాట కంటే, ఉపాధ్యా యులు చెప్పిన మాటనే పిల్లలు ఎక్కువగా నమ్ము తారన్నారు. ఒక విద్యార్థికి "నువ్వు చేయలేవు" లేదా "నీకు మార్కులు రావు" అని చెప్పితే, అతను అదే నిజమని నమ్మి ముందుకు సాగలేడనీ,నా జీవితంలో కూడా అలాంటి అనుభవం ఉంది అని ఆమె గుర్తు చేశా రు. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి మాట పిల్లల మనసు లో బలంగా నిలిచిపో తుందనీ,అందుకే మీరు చెప్పే ప్రతి మాట, చేసే ప్రతి పని విద్యార్థులకు ఆద ర్శంగా ఉండాలనీ చెప్పా రు. భాషలోనూ, ప్రవర్తనలో నూ, బోధనలోనూ మీరు సరైన ఉదాహరణగా ఉండా లనీ సూచించారు. మన నారాయణపేట జిల్లా వెను కబడిన ప్రాంతం అయిన ప్పటికీ, ఇక్కడ ఎంతో ప్రతి భావంతులైన ఉపాధ్యా యులు, మంచి విద్యార్థులు ఉన్నారనీ, అందువల్ల మీ బాధ్యత కూడా అంతే ఎక్కువగాఉంటుందన్నారు.మీ అందరూ ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశా లను పాఠశాలల్లో పూర్తిగా అమలు చేస్తారని ఆశిస్తు న్నాననీ, జిల్లా యంత్రాంగం కూడా మీకు అవసరమైన ప్రతి విషయంలో అండగా ఉంటుందనీ ఈ సందర్భం గా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఎఫ్ ఎల్ ఎన్ సర్వేలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లా మూడో స్థానంలో నిలిచి నందుకు జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు ను కలెక్టర్ శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ రామ్ కోటి, ఎం ఇ వో కరిముల్లా, ఏ ఎం వో విద్యా సాగర్, మాస్టర్ ట్రైనీ లు తదితరులు పాల్గొన్నారు.

## "యువత ఐక్యతే ప్రజాస్వామ్య విజయం -- హర్ష నాయక్"

### నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై కేంద్రం స్పందించాల్సి వచ్చింది

#### విద్యార్థుల హక్కుల పరిరక్షణకు యువజన కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 25 : నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపట్టిన ఉద్యమం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనమని సింగరేణి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన వారిపై యువత దేశవ్యాప్తంగా ఐక్యంగా గళమెత్తడంతో కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.విద్యా వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ప్రజాస్వామ్యానికి దక్కిన విజయమని హర్ష నాయక్ అభిప్రాయపడ్డారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేలా ప్రశ్నాపత్రాల లీకేజీలు జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పూర్తి పారదర్శకతను తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని, నిందితులకు తగిన శిక్షలు విధించాలని కోరారు. అలాగే విద్యార్థుల్లో విశ్వాసం పెంపొందించేలా పరీక్షల నిర్వహణలో సంస్కరణలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.దేశవ్యాప్తంగా యువత, విద్యార్థులు ఐక్యంగా నిలబడి తమ శక్తిని చాటిచెప్పారని, ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతు ఎంత శక్తివంతమో ఈ ఉద్యమం మరోసారి నిరూపించిందని హర్ష నాయక్ అన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం యువజన కాంగ్రెస్ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.విద్యార్థుల హక్కులు పూర్తిగా రక్షించబడే వరకు ఉద్యమం ఆగబోదని, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలు, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై యువత పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన పేర్కొన్నారు. యువత ఐక్యతే దేశంలో సానుకూల మార్పులకు బాటలు వేస్తుందని, ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరించే ఏ ప్రభుత్వమైనా ప్రజాస్వామ్య తీర్పును ఎదుర్కోవాల్సిందేనని హర్ష నాయక్ అన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించేది యువతేనని, యువత సంకల్పబలానికి ఈ ఉద్యమం నిదర్శనంగా నిలిచిందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 25 : నిజామాబాద్ జిల్లా పర్యటనకు హాజరైన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ తంగిరాల మాధవీదేవి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, జస్టిస్ గడి ప్రవీణ్ కుమార్ లకు ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. హైకోర్టు న్యాయమూర్తులు ముందుగా స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకుని, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా జడ్జి జీవీఎన్.భరత లక్ష్మి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ల ప్రతినిధులు హైకోర్టు జడ్జీలను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, సీ.పీ, అదనపు కలెక్టర్ తదితరులతో హైకోర్టు న్యాయమూర్తులు అతిథి గృహంలో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు**

# సీనియర్ న్యాయవాది రవి నాయక్‌కు కారేపల్లి ప్రముఖుల ఘన నివాళి

న్యాయవ్యవస్థకు తీరని లోటు: అజ్మీరా వీరన్న



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 25 : ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది రవి నాయక్ అకాల మరణం న్యాయవర్గానికే కాకుండా గిరిజన సమాజానికి కూడా తీరని లోటని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. శనివారం నిర్వహించిన రవి నాయక్ దశదిన కార్యక్రమంలో కారేపల్లి మండలానికి చెందిన ప్రముఖులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు భావోద్వేగానికి గురయ్యారు. రవి నాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన మాట్లాడుతూ, "రవి నాయక్ నాకు తమ్ముడితో సమానం. చిన్న వయసులో నా వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేస్తూ తన ప్రతిభతో ఎదిగి బార్ అసోసియేషన్ అధ్యక్షుడి స్థాయికి చేరుకోవడం ఎంతో గర్వకారణం. అందరినీ ఆప్యాయంగా కలుపుకొని వెళ్లే వ్యక్తిత్వం ఆయనది. అలాంటి వ్యక్తిని కోల్పోవడం వ్యక్తిగతంగానే కాక న్యాయవర్గానికీ తీరని విషాదం" అని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన కుటుంబంలో జన్మించిన రవి నాయక్ కష్టపడి చదువుకుని న్యాయవాదిగా పేరు సంపాదించారని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు న్యాయసేవలు అందించడంలో విశేష కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. ఇల్లందు, కొత్తగూడెం పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొనే న్యాయపరమైన సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కారం కోసం నిరంతరం శ్రమించేవారని కొనియాడారు. గిరిజన నాయకుడు అజ్మీరా వీరన్న మాట్లాడుతూ, రవి నాయక్ మృతి న్యాయవ్యవస్థకు, గిరిజన సమాజానికి తీరని లోటని అన్నారు. చిన్న వయసులోనే ఉన్నత స్థాయికి ఎదిగి సమాజ సేవకు అంకితభావంతో పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రమేష్, ఆడప పుల్లారావు, దమ్మలపాటి ప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్త కాటేపల్లి నవీన్, న్యాయవాది ధారావత్ చందు నాయక్, వాంకుడోత్ విజయ్ తదితరులు పాల్గొని రవి నాయక్‌కు ఘనంగా నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# 13వ వార్డులో ప్రమాదకర గుంతలు, విషసర్పా ల బెడద.. చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల వినతి



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, జూలై 25:రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ప్రజల భద్రతకు ముప్పుగా మారిన ఖాళీ స్థలాన్ని వెంటనే శుభ్రం చేసి ప్రమాదాలను నివారించాలని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, చైర్మన్ పత్య నాయక్ కు వినతిపత్రం సమర్పించారు. వార్డు పరిధిలోని సర్వే నెం. 662/ఆ/2లో ఉన్న ఖాళీ స్థలంలో పెద్ద పెద్ద లోతట్టు గుంతలు, కంపచెట్లు, భారీ రాళ్లు పేరుకుపోవడంతో అది విషసర్పాలు, విషజంతువులు, పందులకు నిలయంగా మారిందని నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ విషసర్పా లు ఇళ్లలోకి వస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గుంతల్లో నీరు నిల్వ ఉండి దోమలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని, దీంతో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆ స్థలంలో పిల్లలు ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు గుంతల్లో పడే ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా మట్టి జారి అక్కడ ఉన్న భారీ రాళ్లు సమీపంలోని ఇళ్లపై పడే ప్రమాదం కూడా ఉందని, దీంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉందని వినతి లో వివరించారు. కాబట్టి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన లోతట్టు గుంతలను పూడ్చివేయడం, భారీ రాళ్లను తొలగించడం, కంపచెట్ల ను శుభ్రం చేయడం వంటి చర్యలు తక్షణమే చేపట్టి కాలనీవాసుల కు రక్షణ కల్పించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ వినతి పత్రంపై 13వ వార్డు కౌన్సిలర్ పుల్లారెడ్డి శ్రీశైలం అనూష తో పాటు గుజ్జరి గోపి, చాంద్ పాషా, కుర్షిదా బేగం, మానస, లక్ష్మమ్మ, కళావతి, అమృతమ్మ, జంగమ్మ, గుజ్జరి రాజు, ఆయిలు రాము, యాదగిరి, కృష్ణారెడ్డి చారి, పవన్ తదితర కాలనీవాసులు సంతకాలు చేశారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# 6వ వార్డులో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్‌నాణ్యతతో,

వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, జూలై 25:ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో గౌరవ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో రూ.25 లక్షల వ్యయంతో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన చైర్మన్ పత్య నాయక్, నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యుడు పూసల సత్యం, స్థానిక నాయకులు పుల్లయ్య, తోట కృష్ణ యాదవ్, పాషా తదితరులు పాల్గొన్నారు. స్థానికులు పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, త్వరగా పూర్తి చేయాలని కోరారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా యువత పోరాట విజయమే: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

విద్యార్థుల నమ్మకాన్ని నిలబెట్టే పారదర్శక పరీక్షా వ్యవస్థ అవసరమని అభిప్రాయం



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, జూలై 25:కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా దేశ యువత, విద్యార్థులు, తల్లిదండ్రులు సాగించిన ప్రజాస్వామ్య పోరాటానికి లభించిన విజయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నిజం, న్యాయం, జవాబుదారీతనం కోసం లక్షలాది మంది విద్యార్థులు, యువత అలుపెరగని పోరాటం చేశారని, ఆ సంకల్పానికి ఈ పరిణామం నిదర్శనమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారి సమస్యలను పార్లమెంట్ లోపల, బయట నిరంతరం ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని జవాబుదారీతనం కోరిన ప్రతిపక్షాల పాత్రను ఆయన అభినందించారు. మంత్రి రాజీనామాతో సమస్య ముగిసినట్లు గా భావించరాద ని, దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో విశ్వాసం పెంపొందించే విధంగా పారదర్శకమైన, విశ్వసనీయమైన, ప్రతిభకు న్యాయం చేసే పరీక్షా వ్యవస్థను నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. "యువత న్యాయం కోసం ఏకమైతే ప్రజాస్వామ్యం తప్పక స్పందిస్తుంది" అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ పరిణామం దేశ విద్యా వ్యవస్థలో అవసరమైన సంస్కరణలకు నాంది కావాలని ఆయన ఆకాంక్షించారు.

# ఆగస్టు 4న నూతనచేనేత సహకార సంఘాల అధ్యక్షుల అవగాహన సదస్సు జయప్రదం చేయండి.

చర్లపల్లిలో కరపత్రం ఆవిష్కరణ.



నల్లగొండ కుమ్మరి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 4న నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులకు హైదరాబాదులోని కర్నాటి గార్డెన్స్ లో అవగాహన రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తెలిపారు. శనివారం నల్గొండ పట్టణంలోని చర్లపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షులు ముషం రవి అధ్యక్షతన సంఘ భవనం లో జరిగిన సమావేశంలో పాల్గొని గంజి మురళీధర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఏర్పడి చేనేత కార్మికుల కోసం చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం నాటి నుండి నేటి వరకు నిరంతరాయంగా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా చేనేత పరిశ్రమ అభివృద్ధి -కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. 2013లో జరిగిన చేనేత సహకార సంఘాల ఎన్నికల తర్వాత ప్రభుత్వాలు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్న క్రమంలో సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా 2026 జూలైలో ఎన్నికలు జరిగిందని అన్నారు నూతన పాలకవర్గాల సభ్యులకు సహకార సంఘాల బలోపేతం కార్మికుల సంక్షేమం గురించి సహకార సంఘాల చట్టాలపై అవగాహన కల్పించడం కోసం సీనియర్ రిటైర్డ్ అధికారి మూనాస వెంకటేశం సీనియర్ రిటైర్డ్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ చే అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు సమావేశ అనంతరం తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులకు అభినందన సభ జరిపి మెమొంటోలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. చర్లపల్లి పాలకవర్గ సభ్యులచే ఆగస్టు 4న జరిగే సభాకార పత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో చర్లపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షులు మిషన్ రవి ఉపాధ్యక్షులు గంజి రమేష్ (తండ్రి ఈశ్వరయ్య) కార్యదర్శి గంజి రమేష్ (తండ్రి బక్కయ్య) కోశాధికారి రాపోలు శేషమ్మ డైరెక్టర్లు రాపోలు గణేష్ చిట్టిపోలు రమేష్ కటకం వెంకటేశ్వర్లు రాపోలు బిక్షం గంజి వెంకమ్మ పవర్ లూమ్ వివర్ రాపోలు శ్రీను, మేనేజర్ దేవలపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# పట్టు పరిశ్రమ విస్తీర్ణాన్ని పెంచాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




లోకల్ గైడ్. ఖమ్మంనాణ్యమైన పట్టు ఉత్పత్తికి చర్యలు చేపట్టాలి నా పట్టు - నా అభిమానం కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ఖమ్మం, జిల్లాలో పట్టు పరిశ్రమ విస్తీర్ణాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన "నా పట్టు -- నా అభిమానం 2.0" జిల్లా స్థాయి భాగస్వామ్యుల సంప్రదింపుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర పట్టు బోర్డు బెంగళూరు మరియు తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పట్టుపరిశ్రమ రైతులతో ఎన్ని ఎకరాలు చేస్తున్నది, ఎంత కాలం చేస్తున్నది, ఖర్చు, నీటి వినియోగం, రాబడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 150 ఎకరాల్లో పట్టుపరిశ్రమ ఉందని, ఈ విస్తీర్ణాన్ని 1000 ఎకరాలకు పెంచే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అధికారులు సమర్థవంతంగా పనిచేసి, రైతులకు పట్టుపరిశ్రమ పై అవగాహన కల్పించి, జిల్లాకు క్లస్టర్ హోదా సాధించాలన్నారు. కేంద్ర పట్టు బోర్డు అభివృద్ధి చేసిన ఆధునిక సాంకేతికతలను ప్రతి రైతు తప్పనిసరిగా ఆచరణలోకి తీసుకువచ్చి ఆత్మనిర్భరత సాధించాలని సూచించారు. తెలంగాణలో పట్టుపరిశ్రమ అభివృద్ధిలో ఖమ్మం జిల్లా అగ్రగామిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. పట్టుపరిశ్రమ కు నీటి వినియోగం చాలా తక్కువని, రిస్క్ కూడా తక్కువని, రాబడి ఎక్కువగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. అనుభవజ్ఞులైన రైతులు ఇతర రైతులకు అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. సబ్సిడీ పెంపు విషయమై ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ సమర్పిస్తామని, ప్రస్తుతానికి సబ్సిడీ తో పాటు లబ్ధిదారులు కొంత భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. ఒక్కో రైతు విడివిడిగా కాకుండా ఎక్కువ మంది రైతులు కలిసి చేస్తే మార్కెటింగ్ లాభం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర పట్టు బోర్డు, బెంగళూరు సీనియర్ సైంటిస్ట్ డా. జి. సుబ్రహ్మణ్యం కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. పట్టు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా అందించి, ఉత్పాదకత, నాణ్యతను మెరుగుపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టు పరిశ్రమ శాఖ సంయుక్త సంచాలకులు అనసూయ జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి శాఖ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. సమావేశంలో జిల్లా లో పట్టు పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో నిర్వహించిన బేస్‌లైన్ సర్వే వివరాలను సమీక్షించి, రైతులకు సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, నాణ్యమైన పట్టు ఉత్పత్తి, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు, సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కేంద్ర పట్టు బోర్డు, ములుగు కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ తిరుపమ్ రెడ్డి, డాక్టర్ గుండి రాఘవేందర్, హార్టికల్చర్ అధికారిణి అనిత శ్రీ, అధికారులు, రైతు ప్రతినిధులు, ఇతర భాగస్వామ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని.



లోకల్ గైడ్. బోనకల్. గార్లపాడులో వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన సోలార్ పంప్ సెట్ పనితీరును శనివారం రైతు డిస్కం , రెడ్‌కో వైస్ చైర్మన్ ఉ ఎండీ ముషారఫ్ ఫరూఖి, ఐఏఎస్ , ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర, ఐఏఎస్, టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్, పరిశీలించారు. నేరుగా రైతుతో మాట్లాడుతూ పనితీరును తెలుసుకొని సోలార్ పంప్ సెట్ వలన కలిగే లాభాలను వివరించారు. ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. రైతు మాట్లాడుతూ చాలా సంతోషంగా



ఉందని వ్యక్తం చేస్తూ అనంతరం రావినూతల గ్రామంలో ఇంటిపై ఏర్పాటు చేస్తున్న రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ పనితీరును నేరుగా లబ్ధిదారుని తో మాట్లాడి , ఉచిత విద్యుత్ తో పాటు అదనపు ఆదాయం సమకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వం వలన చాలా సంతోషముగా ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో రెడ్కో ఉన్నతాధికారులు ఖమ్మం సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# 'సీపీ కనెక్ట్'లో ప్రతిభ కనబరిచిన 7 మంది పోలీసు సిబ్బందికి సీపీ రష్మి పెరుమాళ్ ప్రశంసలు




సిద్దిపేట, జూలై 25(లోకల్ గైడ్): శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని ప్రోత్సహించే 'సీపీ కనెక్ట్' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ ఉత్తమంగా విధులు నిర్వహించిన ఏడుగురు పోలీసు సిబ్బందిని అభినందించారు. కమిషనరేట్ కార్యాలయంలో వారికి ప్రశంసా పత్రాలు, ప్రత్యేక కిట్లను అందజేసి సత్కరించారు. గత వారం ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద గస్తీ నిర్వహించిన కానిస్టేబుళ్లు ఎస్. కృష్ణ, వి. రమేష్ అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, క్రైమ్ పార్టీ కానిస్టేబుల్ ఎం. నరేందర్ సహాయంతో వేలిముద్రల సాంకేతికత ద్వారా గుర్తించారు. అతడు పాత నేరస్థుడిగా తేలడంతో, విచారణలో తిరుమలగిరి బస్టాండ్ పరిధిలో దొంగిలించిన స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మార్కూక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యోనస్ అహ్మద్ అలీ, కానిస్టేబుళ్లు కిషోర్ కుమార్, ఉపేందర్ రెడ్డి, హోంగార్డ్ వేణుతో కలిసి కరకపట్ల వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీల్లో అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనంలో తరలిస్తున్న ఐదు దొంగిలించిన సబ్‌మెర్సిబుల్ పంప్ మోటార్లను గుర్తించి, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రాత్రి గస్తీల్లో అప్రమత్తంగా ఉండటం, సాంకేతికతను సమర్థంగా వినియోగించి నేరస్థులను పట్టుకోవడం అభినందనీయమని సీపీ రష్మి పెరుమాళ్ పేర్కొన్నారు. ఇదే నిబద్ధతతో ప్రతి పోలీసు సిబ్బంది పనిచేసి కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు 'సీపీ కనెక్ట్' కార్యక్రమం ద్వారా బలమైన, సమైక్య, స్పందించే పోలీసు వ్యవస్థను నిర్మించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# "ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ప్రజానేత ఎమ్మెల్యే రాందాస్ నాయక్ -- సర్పంచ్ బానోత్ హీరాలాల్"



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 25 : వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినోత్సవాన్ని భాగ్యనగర్ తండాలో సర్పంచ్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, యువజన కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రజాక్షేత్రంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి, ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ప్రజానాయకుడిగా రాందాస్ నాయక్ ప్రజల గుండెల్లో చిరస్థాయి స్థానం సంపాదించుకున్నారని అన్నారు. వైరా నియోజకవర్గ అభివృద్ధికి ఆయన నాయకత్వం మరింత బలాన్ని చేకూర్చాలని, ప్రజలకు మరెన్నో సేవలు అందిస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ భిక్కులాల్, వార్డు సభ్యులు గాంధీ, మహేష్, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ హర్షనాయక్, మండల నాయకులు గుగులోత్ భగవాన్ దాస్, బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు లావుడ్యా ఈర్య, రాంబాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, గోపాలమిత్ర మహేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది హేంచంద్, రమేష్, రాందాస్, చరణ్, నంద, రాకేష్, లకన్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తొలి ఏకాదశి సందర్భంగా కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్న:బక్కి వెంకటయ్య



సిద్దిపేట, జూలై 25(లోకల్ గైడ్): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జగిత్యాల జిల్లా కొండగట్టులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయస్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన బక్కి వెంకటయ్య, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ సోదరులతో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు శాలువాతో సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులతో చైర్మన్ ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా డీఎస్పీ, ఆలయ ఈవో, ఇతర ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా శ్రీ కృష్ణ కాలచక్రం 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం

మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి సహా పలువురు ప్రముఖుల పాల్గొన్నారు



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, జూలై 25:కల్వకుర్తి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ గ్రౌండ్‌లో నిర్వహించిన శ్రీ కృష్ణ కాలచక్రం 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ మహాయాగానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కుటుంబ సమేతంగా మహాయాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు ఠాకూర్ బాలాజీ సింగ్ కుటుంబ సమేతంగా హాజరై యాగంలో పాల్గొన్నారు. జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యుడు, జాతీయ బీజేపీ నాయకుడు తల్లోజు ఆచారి తన సతీమణి గీతతో కలిసి మహాయాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశంలో శాంతి, సౌభాగ్యం, ప్రజల సంక్షేమం కోసం యాగంలో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల



నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆధ్యాత్మిక గురువులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగ మహోత్సవాన్ని విజయవంతం చేశారు. విశ్వశాంతి, లోకకల్యాణం, ప్రజల ఆయురారోగ్యాల కోసం నిర్వహించిన ఈ మహాయాగం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి.. ప్రజలకు

నాణ్యమైన పోలీసింగ్ సేవలందించాలని అధికారులకు ఆదేశం



లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 25:రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ను మహేశ్వరం డివిజన్ ఏసీపీ జానకి రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ కు చేరుకున్న ఏసీపీకి ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో కలిసి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను సందర్శించి తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలపై ఏసీపీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. స్టేషన్ విజిటింగ్ నోట్‌లో పలు సూచనలు నమోదు చేసిన ఆయన, పెండింగ్ లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసులను అత్యంత సున్నితంగా, ప్రాధాన్యతతో విచారించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టి ట్రాఫిక్ నియంత్రణను మరింత పటిష్టం చేయాలని సూచించిన ఏసీపీ, సీసీటీఎన్ఎస్ ఈ-సాక్షి, వంటి సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించి దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచాలని ఆదేశించారు. స్టేషన్ లో రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి ఫిర్యాదులను వెంటనే స్వీకరించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల స్థితిగతులను పరిశీలించిన ఏసీపీ జానకి రెడ్డి, ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసింగ్ సేవలు అందించేందుకు ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

# స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో యూ కే జీ చిన్నారి సహస్ర దుర్మరణం పాలు..

బాధితులకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్...




లోకల్ గైడ్ న్యూస్ 25 కొండుర్గ్..చౌదరిగూడ మండల కేంద్రంలోని అబ్యాస్ విద్యాపీఠం లో గల ప్రైవేట్ పాఠశాల లో చదువుతున్న యూ కే జీ చిన్నారి సహస్ర నిన్న సాయంత్రం 5 గంటల సమయంలో స్కూల్ బస్ ప్రమాద ఘటన లో దుర్మరణం పాలైంది అయితే కస్తూరిబాద్ గ్రామానికి చెందిన కృష్ణయ్య -మనీష దంపతుల కుమార్తె,సహస్ర ఆ పసి పాప అబ్యాస్ విద్యాపీఠం లో గల పాఠశాలలో యూకేజీ చదువుతున్న చిన్నారి.. స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా నిన్న సాయంత్రం తన ఇంటి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం అత్యంత హృదయ విదారకం చాలా బాధాకరం. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం మరియు డ్రైవర్ బాధ్యతారహిత చర్యల కారణంగానే పసికందు సహస్ర ప్రాణాలు గాల్లో కలిసిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది....ఈ దారుణ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చవాన్ మరియు రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ మృతిచెందిన చిన్నారి సహస్ర తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఏఐఎస్ఎఫ్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ....పాఠశాల బస్సుల నిర్వహణలో భద్రతా ప్రమాణాలను సరిగా పాటించకుండా విస్మరిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిర్లక్ష్యంగా వ్యవహరించి చిన్నారి ప్రాణాల బలికి కారణమైన బస్సు డ్రైవర్‌తో పాటు స్కూల్ మేనేజ్‌మెంట్‌పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు.నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారిని కోల్పోయి రోదిస్తు పడిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని, వారికి తక్షణమే రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ మరియు రవాణా శాఖ అధికారులు స్కూల్ బస్సులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రతి బస్సు వద్ద అటెండర్లు ఉండేలా మరియు పిల్ల ప్రయాణ సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించేలా కఠిన నిబంధనలు అమలు చేయాలని వారు విద్యార్థి సంఘం నాయకులు ఈసందర్భంగా ఘాటుగా హెచ్చరించారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా.! విద్యార్థుల విజయం.

బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మునగాల నారాయణరావు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయడం విద్యార్థుల, ఈ దేశ యువత చేసిన పోరాట ఫలితమని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది మునగాల నారాయణరావు అన్నారు.దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థులు,తల్లిదండ్రులు ఉంచిన విశ్వాసానికి నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం తీవ్రమైన దెబ్బ తీసిందని అన్నారు. దేశ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయడాన్ని కీలక పరిణామంగా భావిస్తూ శనివారం నల్లగొండ న్యాయవాదుల కోర్టు ఆవరణలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ యువత ప్రాణాలు పణంగా పెట్టి చేసిన పోరాటానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిగివచ్చి రాజీనామా చేయడంతో ప్రభుత్వం యొక్క తప్పిదం బహిర్గతమైందన్నారు.దేశవ్యాప్తంగా యువత సాగించిన ఉద్యమాలు,వ్యక్తమైన ప్రజా ఆందోళనల నేపథ్యంలో ఏర్పడిన పరిణామాలు కేంద్ర ప్రభుత్వానికి ఒక గట్టి హెచ్చరిక అన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన పరీక్షల విషయంలో నిర్లక్ష్యం, పరిపాలనా వైఫల్యం లేదా భద్రతా లోపాలకు అర్థం పడుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో పదవులు అధికారాన్ని అనుభవించడానికి మాత్రమే కాదు,వైఫల్యాలకు జవాబుదారీతనం కూడా వహించాలన్నది అవసరం ఉందన్నారు.బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ వ్యవస్థాగత వైఫల్యాలను సరిదిద్దకపోతే ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతమవుతాయి అన్నారు. అందువల్ల పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తిస్థాయి సంస్కరణలు, అత్యాధునిక భద్రతా వ్యవస్థలు,పారదర్శక పర్యవేక్షణ,స్వతంత్ర ఆడిట్ వ్యవస్థను వెంటనే అమలు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వానికి మా స్పష్టమైన హెచ్చరిక ఏమిటంటే దేశ యువత సహనాన్ని బలహీనతగా భావించవద్దు అన్నారు.తప్పు, ఉదాసీ, పోటీ పరీక్షల విషయంలో జరిగే ప్రతి వైఫల్యానికి ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలు మరింత ఉధృతమవుతాయన్నారు.విద్యార్థుల కలలతో, వారి జీవితాలతో చెలగాటం ఆడే ఏ ప్రభుత్వాన్నీ చరిత్ర క్షమించదు అన్నారు.ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆది రెడ్డి మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి పాల్పడిన ప్రతి వ్యక్తిని, అధికారులు ఎవరైనా సరే, రాజకీయ జోక్యం లేకుండా చట్టం ముందు పెట్టాలని డిమాండ్ చేశారు.యువతకు న్యాయం చేయడం, పరీక్షలపై విశ్వాసాన్ని పునరుద్ధరించడం కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అన్నారు.ప్రభుత్వాలు మారవచ్చు,మంత్రులు మారవచ్చు, కానీ విద్యార్థుల భవిష్యత్తు ఒక్కసారి దెబ్బతింటే దాన్ని తిరిగి తీసుకురావడం సాధ్యం కాదన్నారు. అందుకే ఈ ఘటనను కేంద్ర ప్రభుత్వం చివరి హెచ్చరికగా తీసుకుని విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. దేశ యువత ప్రజాస్వామ్యబద్ధంగా మరింత బలమైన ఉద్యమాలతో తమ హక్కులను సాధించుకునే దిశగా ముందుకు సాగడం అనివార్యం అవుతుందని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నజీరుద్దీన్,గిరి లింగయ్య గౌడ్, పెరుమాళ్ళ శేఖర్,అన్నపూసల జలేష్, పందుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలి

శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




లోకల్ గైడ్, వికారాబాద్ : శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ....ఒక్కో మెడికల్ విద్యార్థి విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం డెబ్బై లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ నియామకాల వల్ల ప్రభుత్వ ఉద్యోగం కల్పించడం జరిగిందని, ఇంత చేసిన ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వైద్య అధికారులు అంకితభావంతో పని చేయాలని సభాపతి తెలిపారు.విభాగాల అధిపతులు హైదరాబాద్ నుండి రోజు వచ్చి పోవడం కాకుండా స్థానికంగా ఉంటే ఎక్కువ సమయం వైద్య సేవలు అందించవచ్చని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీ అందుబాటులో ఉందని, కాలేజీ అధ్యాపకులతో పాటుగా హాస్పిటల్ హెచ్ఓడి లు కూడా తమ అనుభవాలను విద్యార్థులకు నేర్పాలని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వలన నిధులను పెద్ద ఎత్తున మంజూరు చేయలేకపోతున్నామని అయినప్పటికీ ఉన్నంతలో అవసరమైన మేరకు నిధులను మంజూరు చేస్తున్నామని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధికంగా ప్రాముఖ్యత ఇస్తున్నదని ఆయన అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు అధికంగా వచ్చేది పేదలు మాత్రమేనని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు. వికారాబాద్ చుట్టూ గ్రామాలు ఎక్కువ, ఇక్కడ వైద్యం అందకపోతే హైదరాబాద్ పోవాల్సిన పరిస్థితి ఉందని ఆయన అన్నారు.పెద్దపెద్ద జబ్బులకు పేదలు ప్రవేటు ఆసుపత్రులకు వెళ్తే ఖర్చులు తట్టుకోలేక ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఉంటాయని ఆయన అన్నారు.ప్రభుత్వం పేదల కోసం ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల టెస్టులు, చికిత్సలు, ఆపరేషన్లు చేయడానికి అవసరమైన పరికరాలు, వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని సభాపతి అన్నారు.ప్రభుత్వం వందలు, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి బిల్డింగ్ లు, పరికరాలు, ఆపరేషన్ థియేటర్లు ఇతర వసతులు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రభుత్వం ఎంత ఖర్చు చేసినా డాక్టర్లు, సిబ్బంది నాణ్యమైన వైద్యం చేసి రోగులకు నయం జరిగితేనే సర్కారు వైద్యంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.మౌలిక వసతులు కల్పించడం మా బాధ్యత అయితే మంచి చికిత్స అందించడం వైద్యుల బాధ్యత అని ఆయన అన్నారు.వికారాబాద్ మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న వంద బెడ్ల వికారాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను 30 కోట్ల రూపాయలతో 330 బెడ్లుగా అభివృద్ధి చేయడం జరిగిందని, 50 బెడ్ల క్రిటికల్ కేర్ యూనిట్ కూడా త్వరలోనే అందుబాటులోకి రాబోతుందని ఆయన తెలిపారు. వైద్య విద్యార్థులు అందుబాటులో ఉంటారు కాబట్టి ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని ఆయన అన్నారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పోకుండా మన ఆసుపత్రిలోనే వైద్య సేవలు అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా యాక్సిడెంట్లు అయినప్పుడు మొదటి గంట చాలా ముఖ్యమని గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తే బతికించే అవకాశం ఉంటుందని కాబట్టి డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఇందుకు 24 గంటలు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని ఆయన సూచించారు. అంబులెన్స్ ఎప్పుడు కూడా వర్కింగ్ కండిషన్ లో ఉంచాలని, సమాచారం రాగానే నిమిషంలో బయల్దేరే విధంగా చూసుకోవాలని ఆయన తెలిపారు. హాస్పిటల్ కు అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని, రోగులు హాస్పిటల్ కు బాధతో రావాలి, తిరిగి వెళ్ళేటప్పుడు నవ్వుతూ వెళ్ళే విధంగా అందరూ సేవలను అందించాలని ఆయన కాంక్షించారు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు విశ్వాసం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆస్పత్రిలో మంచి ఫలితాలు సాధించే దిశగా వైద్యాధికారులు అంకితభావంతో పని చేయాలని ఎంపీ సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలందిస్తూ గౌరవాన్ని సంపాదించుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అంబులెన్స్ అందుబాటులో ఉండడంతో పాటు పరికరాలను కూడా సమకూర్చుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా కొడంగల్, వికారాబాద్ లలో జిల్లా ఆసుపత్రులు ఉన్నాయి కాబట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఆసుపత్రిలో ఏవైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా సిబ్బంది కొరత ఉంటే కారుణ్య నియామకాల ద్వారా ఖాళీగా ఉన్న పోస్టులను నియమించేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ మాట్లాడుతూ... సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా మాతా శిశు సంరక్షణ సేవలు అందిస్తున్నామన్నారు. ఆసుపత్రుల్లో 100 శాతం ప్రసవాలు చేపడుతూ, నవజాత శిశువుల మరణాలు తగ్గే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.సుబోధ్ కుమార్, డిసిహెచ్ఓ కోఆర్డినేటర్ డాక్టర్ ఆనంద్, ఐఎంఎ జిల్లా డాక్టర్ల అసోసియేషన్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి టి.సాయి చౌదరి, వివిధ విభాగాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

పలు సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా వారి సమస్యలను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు .శనివారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయం (ఇందిరా భవన్)లో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి వినతుల స్వీకరించారు .వారి సమస్యలను విన్న అనంతరం మంత్రి పలువురు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. కొందరి బాధితుల సమస్యలను అక్కడికక్కడే మాట్లాడి పరిష్కరించారు .ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వెళ్ళినప్పుడు వారి సమస్యలను సావధానంగా విని పరిష్కరించాలని సూచించారు.కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు .ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు .పేద ప్రజల కోసం తాను ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు .పలువురు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, ఆర్థిక సహాయం తదితర వాటికోసం మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు.

# చర్లపల్లిలో మంత్రి కోమటిరెడ్డికి ఘన స్వాగతం మర్రిగూడ బైపాస్ వద్దకు భారీ ర్యాలీ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ జంక్షన్ వద్ద రూ.65 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చర్లపల్లి వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఘన స్వాగతం పలికారు .అనంతరం భారీ ర్యాలీతో చర్లపల్లి నుంచి బైపాస్ వరకు చేరుకొని మంత్రి బైపాస్ పై ఓవర్ వంతెనను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు గుమ్మల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, వంగూరి లక్ష్మయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దె శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు.



నిర్మల్ : లోకల్ గైడ్ :ఖైంసాపట్టణంలోని ఎరుకల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న భైంసా పట్టణ మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి వివిధ వార్డుల కౌన్సిలర్లు చెర్ల సుభాష్,తాలోడ్ శ్రీనివాస్, పుర ప్రముఖులు ,ఆదివాసి ఆత్మగౌరవానికి, గురుభక్తికి, పట్టుదలకు ప్రతీక అయిన వీర ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు మాట్లాడుతూ, ఏకలవ్యుడు గురువు లేకుండానే తన కృషితో విలువిద్యలో సాధించిన తీరు నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సంఘ సభ్యులు, పెద్దలు, యువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాదాలు చేశారు.

# వన్ టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో శ్రీ చైతన్య పాఠశాలలో 'పోలీస్ అక్క' అవగాహన సదస్సు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.విద్యార్థినుల భద్రత, హక్కులు మరియు అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ గారి ఆదేశానుసారం నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో 'పోలీస్ అక్క' విశేష అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు చెందిన మహిళా పోలీస్ సిబ్బంది అంజమ్మ, రమాదేవి, మరియు మహేశ్వరం ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.గుడ్ టచ్ - బ్యాడ్ టచ్: చిన్నతనం నుంచే గుడ్ టచ్ (మంచి స్పర్శ), బ్యాడ్ టచ్ (చెడు స్పర్శ) లపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు.సైబర్ నేరాలు ఓ సోషల్ మీడియా: ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అపరిచితులతో వ్యక్తిగత వివరాలు, ఫోటోలు పంచుకోవద్దని హెచ్చరించారు.అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు: ఆపద సమయాల్లో భయపడకుండా డయల్ 100, షీ టీమ్స్ , మరియు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబర్లను ఎలా సంప్రదించాలో వివరించారు.ధైర్యంగా ముందుకు రావాలి: విద్యార్థినులు ఎలాంటి సమస్య వచ్చినా దాచకుండా, తమ ఇంట్లో అక్క లా భావించి 'పోలీస్ అక్క'ల దృష్టికి తీసుకురావచ్చని ధైర్యం చెప్పారు.పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ... విద్యార్థినులలో భద్రతా భావాన్ని పెంపొందించడానికి పోలీస్ శాఖ వారు ఇటువంటి 'పోలీస్ అక్క' కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# దావరి పుష్కరాలు-- 2027కు పోలీసుల ముందస్తు సన్నాహాలు

డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్ వీడియో కాన్ఫరెన్స్‌లో సమగ్ర సమీక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ),జూలై 25:గోదావరి పుష్కరాలు--2027ను భక్తులకు సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, గోదావరి పరివాహక ప్రాంతాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రద్దీ నిర్వహణ, అత్యవసర సేవల సమన్వయం, విపత్తు నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతంపై సమగ్రంగా సమీక్షించారు.నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రెంజల్, మెండోరా, ఏర్గట్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న గోదావరి పుష్కర ఘాట్ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను సూచించారు.సీసీటీవీలు, డ్రోన్ నిఘా, కమాండ్ కంట్రోల్ పారిశీలన భద్రతా కోసం తాత్కాలిక పోలీస్ ఔట్‌పోస్టులు, ఆధునిక సాంకేతికతతో కమాండ్ అండ్ కంట్రోల్ హాల్, సీసీటీవీ కెమెరాల విస్తరణ, డ్రోన్ నిఘా, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, బ్యారికేడింగ్, పార్కింగ్ ప్రణాళిక, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, మహిళలు, చిన్నారులు, వృద్ధుల కోసం ప్రత్యేక సహాయ కేంద్రాల ఏర్పాటుపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.పుష్కరాల సమయంలో భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్ నిర్వహణ, అగ్నిమాపక, వైద్య, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం, తాగునీరు, లైటింగ్, పారిశుద్ధ్యం, తప్పిపోయిన వారి కోసం ప్రత్యేక కేంద్రాలు, సమాచార వ్యవస్థ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు.అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రతి పోలీస్ అధికారి ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని, అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం పెంచుకుని భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన పుష్కరాలను అందించేలా చర్యలు చేపట్టాలని డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య , అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాశ్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, గోదావరి పరివాహక ప్రాంతాల సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

ఆదివారం - 26 జూలై - 2026

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



లోకల్ గైడ్ ఖమ్మంఆసుపత్రుల్లో అవసరమైన మందుల నిల్వలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలిల్యాబ్ పరీక్షల నివేదికలు త్వరితగతిన అందించి రోగులకు సమయానికి చికిత్స అందించాలిరఘునాథపాలెం మండలం మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ఖమ్మం, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా సేవల నాణ్యతను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు.శనివారం రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్ సేవలు, మెడికల్ వార్డులు, రోగుల నమోదుతో పాటు ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు.క్యాజువాలిటీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు మందులు, పరీక్షలు, చికిత్సలు సకాలంలో అందుతున్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు.ఆసుపత్రిలోని ఔషధ నిల్వల గదిని పరిశీలించిన కలెక్టర్, అత్యవసర మందులతో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో స్టాక్ ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ల్యాబ్ పరీక్షలు, డయాగ్నస్టిక్ హబ్ సేవలను సమర్థవంతంగా వినియోగించి రోగులకు అవసరమైన పరీక్షల ఫలితాలను వీలైనంత త్వరగా అందించాలని ఆదేశించారు. పరీక్షల నివేదికలు ఆలస్యమైతే చికిత్స కూడా ఆలస్యమవుతుందని, అందువల్ల సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, రోగులు కూర్చునే ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకమైన ఆరోగ్య సేవల కేంద్రాలుగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రతి ప్రత్యేక వైద్య విభాగానికి సంబంధించిన సేవలు, వైద్యుల అందుబాటు రోజులు, పరీక్షల వివరాలు, చికిత్స విధానాలు, మందుల నిల్వల సమాచారం ఆసుపత్రి ఆవరణలో స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్ సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి...
## సాగర్ కు పోటెత్తిన భక్తజనం....
## సాగర్లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు....



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ . నాగార్జున సాగర్, జూలై, 25: తొలి ఏకాదశి పర్వదినాన్ని శనివారం నాడు నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సంవత్సరం తొలి ఏకాదశి శనివారం నాడు రావడంతో సాగర్ చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో సాగర్ కు చేరుకొని కృష్ణా నదిలో పుణ్య స్నానాలు ఆచరించి దేవాలయాలలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ లోని కృష్ణా నది తీరాన ఉన్న దేవాలయాలు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో కిటకిటలాడాయి. సాగర్ చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో సాగర్లో వాహనాల రద్దీ పెరగడంతో సాగర్ పోలీసులు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా 300 మందికి పైగా దంపతులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. తొలి ఏకాదశి సందర్భంగా రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మంచికంటి కిషోర్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా స్థానిక ఎస్ఐ సతీష్ ముఖ్య అతిథిగా హాజరైనారు. నాగార్జునసాగర్ జలాశయంలో నీటిమట్టం తక్కువగా ఉండడంతో భక్తులు స్నానాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులకు గురైనారు. కృష్ణా నది తీరాన నదిలో లోతైన ప్రాంతంలో స్నానాలకు భక్తులు వెళ్లకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాగర్ పోలీసులు బందోబస్తు చర్యలను నిర్వహించారు. ఏకాదశి సందర్భంగా అధిక సంఖ్యలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు సాగర్ కి రావడంతో సాగర్ లోని పర్యటక ప్రాంతాలైన బుద్ధవనం, లాంచి స్టేషన్, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, కొత్త బ్రిడ్జి వద్ద సందడి నెలకొంది.

## విద్యార్థుల చిరునవ్వుల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు

మొట్లగూడెం సర్పంచ్ పొడుగు పెంటయ్య



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) లోకల్ గైడ్, జూలై 25 : వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కారేపల్లి మండలం మొట్లగూడెం గ్రామపంచాయతీలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కటింగ్‌తో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ, “విద్యా దానమే మహాదానం” అనే సందేశంతో స్థానిక ప్రభుత్వ పాఠశాలలైన మొట్లగూడెం, చింతలపాడు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పెన్నులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పొడుగు పెంటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెంపొందించడంతో పాటు వారి భవిష్యత్తుకు చిన్న సహాయమే పెద్ద ప్రోత్సాహంగా నిలుస్తుందనే ఉద్దేశంతో పెన్నుల పంపిణీ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ పొడుగు పెంటయ్య మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, తాగునీరు, రహదారులు, సంక్షేమ పథకాల అమలులో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవను మరింత విస్తరించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పెన్నులు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాటి రామారావు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, చింతలపాడు, మొట్లగూడెం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నందికొండ మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల పట్టివేత ...



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ .నందికొండ మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడదను నివారించేందుకు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక పట్టివేత చర్యలు మొదలుపెట్టారు ప్రజారక్షణ మరియు కాలనీవాసుల భద్రతే ధ్యేయంగా కుక్కల పట్టివేత కార్యక్రమం నిర్వహిస్తున్నామని నందికొండ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు తెలిపారు, నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో వీధి కుక్కల సంచారం ఎక్కువై ప్రజలు, పిల్లలు భయాందోళన చెందుతున్న నేపథ్యంలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస, వైస్ చైర్మన్ రాజా ప్రసాద్, మరియు వార్డు కౌన్సిలర్ల సమిష్టి నిర్ణయంతో కుక్కల పట్టివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు, కుక్కలను సురక్షితంగా పట్టుకోవడానికి నిపుణులైన బృందాలను రప్పించి మున్సిపల్ సిబ్బందితో కలిసి చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు పట్టుకున్న కుక్కలను జంతు సంరక్షణ నిబంధనల ప్రకారం శస్త్ర చికిత్సలు, వ్యాక్సిన్ల కోసం తరలిస్తున్నామని తెలిపారు. నందికొండ మున్సిపాలిటీ కార్యవర్గం తీసుకున్న ఈ నిర్ణయం పై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అలాగే విద్యార్థులు వృద్ధులు సంచరించే ప్రదేశాలలో కుక్కల వల్ల ప్రమాదాలు జరగకుండా అధికారులు ముమ్మరంగా ఈ డ్రైవ్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

## కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల అందజేత



( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబుర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్, 18వ వార్డు కౌన్సిలర్ సంతోషి చందులాల్ చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు నేరెళ్ల సుమిత్ర, ఖురేషి మహమ్మద్ హసీనా, గన్నోజు సరళ, జంగం శ్రీకళలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముబారక్, దిలీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగిడిపల్లి శంకర్, గ్రంథాలయ జాయింట్ ట్రెజరర్ కత్తి చంద్రశేఖరప్ప తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ జానపద సాంప్రదాయానికి అద్దం పట్టే ‘బాయిలోనే బంగారు తల్లి’ పాట

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

‘బాయిలోనే బంగారు తల్లి ఎల్లమ్మ’ బోనం పాట పోస్టర్ ఆవిష్కరణ




( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్‌నగర్ పట్టణంలోని ఈశ్వర్ కాలనీకి చెందిన విఘ్నేష్, కీర్తి తదితరులు కలిసి రూపొందించిన “బాయిలోనే బంగారు తల్లి ఎల్లమ్మ బోనం” జానపద గీతం పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగకు సంబంధించిన జానపద గీతాలను యువత రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి పాటలు తెలంగాణ ఆత్మను, గ్రామీణ సంప్రదాయాలను భావితరాలకు చేరవేస్తాయని అన్నారు. పాట విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షునికి సన్మానం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి నియోజకవర్గ పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎండి ఆసిఫ్,ఉపాధ్యక్షుడు మహిపాల్,బత్తుల అనిల్ జనరల్ సెక్రెటరీ బత్తుల అనిల్,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ ను శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పెయింటర్ అసోసియేషన్ సంఘానికి ఆయనను గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెయింటర్ అంటే కేవలం రంగులు వేసే వ్యక్తి కాదు తన శ్రమతో సమాజానికి రంగులు అద్దే నిజమైన కళాకారుడు అని అన్నారు.కార్మికుల హక్కులు,వారి గౌరవం,సంక్షేమం కోసం ఎల్లప్పుడు అండగా నిలిచేది భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అని,సంఘటిత శక్తితోనే ప్రతి కార్మికుడి సమస్యకు పరిష్కారం లభిస్తుందిని ఆయన అన్నారు.కార్మికుల ఐక్యతే వారి అతిపెద్ద బలం అని,ఒక్కటిగా ఉంటే సమస్యలకు పరిష్కారం,హక్కులకు రక్షణ, భవిష్యత్తుకు భరోసా లభిస్తాయని అన్నారు.పెయింటర్స్ యూనియన్ మరింత బలోపేతం కావాలని,ప్రతి కార్మికుడి కుటుంబంలో సంతోషం,గౌరవం,ఆర్థిక భద్రత నెలకొనాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాలతో బండి ప్రభాకర్ నియోజకవర్గ పెయింటర్ సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పెయింటర్స్ అసోసియేషన్ కార్యాలయం నిర్మించడానికి స్థలం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.స్థలం అలాట్మెంట్ అయిన రోజు యూనియన్ ఆఫీసుకు 50వేల రూపాయలు చందా ఇస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కన్వీనర్ టిపిసిసి ఎంసిడి దేవసాని ఆనంద్,దెబ్బేటి రమేష్,దుబాసి వెంకటస్వామి,పారేపల్లి పరమేష్,అరకొండ మొండి,దాసరి రాజలింగు,ఖలీల్,వాజిద్,నాయిని శేఖర్,చుంచుల వెంకటేష్,వేముర్ల పోషం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు అనంతరం మధ్యలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్




( లోకల్ గైడ్ షాద్నగర్) షాద్ నగర్ పట్టణ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించవలసిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. ఎప్పుడైతే రోడ్ల వెడల్పు, రవాణా వ్యవస్థ బలోపేతం అవుతుందో ఆ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు అవకాశాలు ఉంటాయనే విషయాన్ని గ్రహించాలని కోరారు.బీముఖ్యంగా షాద్ నగర్ చౌరస్తా విస్తరణ అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరు చేసినప్పటికీ వివిధ కారణాల చేత రోడ్డు విస్తరణ పనులు జరగలేదని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో రోడ్డు విస్తరణ పనులు చేస్తామని వెలువడుతున్న వార్తలు నేపథ్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు విస్తరణ చేపట్టిన అనంతరం సర్కిల్ (మద్యన)ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. స్థానికుల, పట్టణ వ్యాపారుల అభిప్రాయాల మేరకు వీలైనంత ఎక్కువగా రోడ్డు విస్తరణ చేస్తే సౌలభ్యంగా ఉంటుందని సూచించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై ప్రభుత్వంతోపాటు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# అంబేద్కర్ విగ్రహం పట ఎమ్మెల్యే శంకరయ్య ద్వంద వైఖరి విడాలి

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్

విగ్రహానికి చౌరస్తాలోనే సెంటర్ వలయం ఏర్పాటు చేయాలి..

దళిత ప్రజా సంఘాల నాయకులు. బహుజన సమాజ్ పార్టీ

..యం ఆర్ పి ఎస్..



లోకల్ గైడ్ న్యూస్ 25 కొందుర్గ్..భారతదేశంలో సమానత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండే సమానత్వ వాడి డా. బి.ఆర్. అంబేద్కర్ ఆయన విగ్రహాన్ని చౌరస్తాలోనే సర్కిల్ ఏర్పాటు చేసి ప్రతిష్ఠించాలని బిఎస్పి డిఎస్పి, సిపిఎం ,యం ఆర్ పి ఎస్ ,టి, యం ఆర్ పి ఎస్ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ,తెలంగాణ ఉద్యమకారుల సంఘం, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ పార్టీలు మరియు ఆలాగే ప్రజా సంఘాలు ఉమ్మడిగా డిమాండ్ చేస్తున్నాయి.భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రజలందరికీ సమాన అవకాశాలు, సమాన ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం , మహిళ సమానత్వం మరియు సోదర భావం, నవ సమాజ సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని ఆయన్ని కొనియాడతారు, అలాంటి మహనీయుని విగ్రహాన్ని భారతదేశంలో కాకుండా ప్రపంచ దేశాలు ప్రతిష్టించుకొని గర్వంగా మాట్లాడుతుంటే షాద్నగర్ నియోజకవర్గం లో ఎందుకు భిన్నంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరించడం. చాలా దురదృష్టకరమని రాజకీయ పార్టీల మరియు, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారు ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందు అఖిలపక్ష సమావేశంలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని చౌరస్తల్లో ప్రతిష్టించి, వలయం ఏర్పాటు చేసి దానికి అంబేద్కర్ చౌరస్తా నామకరణం చేయాలని మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు , అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే శంకర్ గారిలో మార్పు వచ్చిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా వాళ్ల పార్టీ నాయకుల చేత అధికారులపై ఒత్తిడి తీస్తూ పరోక్షంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చౌరస్తా నుంచి తీసివేయడానికి కారకులవుతున్నాడని దుయ్యబట్టారు, ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ కు వ్యతిరేకమా అని ప్రశ్నించారు, ఎన్నో పోరాటాలతో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహం మహనీయుని విగ్రహం ప్రతిష్టించే సమయంలో అప్పుడున్న పోలీసులు నాయకుల తలపై గన్ని పెట్టి ప్రాణం తీస్తామని బెదిరించిన ప్రాణం పోయినా అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి తీరుస్తామన్న నాయకుల పోరాటాన్ని తక్కువ చేసి చూడడం తగదన్నారు, ప్రస్తుతం షాద్నగర్ చౌరస్తాలో రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టిచ్చింది కాంగ్రెస్ నాయకులేనని, అందువల్లనే ఆక్సిడెంట్లు జరిగి చాలామంది మరణాలకు కారణం అని తెలిపారు, ట్రాఫిక్, సమస్యలకు అంబేద్కర్ విగ్రహం కారణం కాదని, రహదారులు మరియు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలేనని తెలిపారు. అందువల్ల ముందుగా అన్ని అక్రమ నిర్మాణాలను చట్టప్రకారం తొలగించి, అనంతరం చౌరస్తాను శాస్త్రీయంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.అక్రమ నిర్మాణాలను వదిలిపెట్టి, అంబేద్కర్ విగ్రహం జోలికి రావడం సమంజసం కాదు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడానికి లేదా తరలించడానికి ప్రయత్నిస్తే ప్రజలు సహించరు. అలాంటి ప్రయత్నాలను అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు ఐక్యంగా అడ్డుకుంటాయి.షాద్‌నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం చుట్టూ అందమైన సర్కిల్, రక్షణ కంచె, లైటింగ్, పచ్చదనం, సీసీ కెమెరాలు, తగిన మౌలిక సదుపాయాలు కల్పించి, ఆ ప్రాంతాన్ని ఆదర్శప్రాయమైన ప్రాంతంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. లేకపోతే రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి, ప్రజల మనోభావాలను గాయపరిచే విధంగా వ్యవహరిస్తే, ప్రజలు సహించరని జరిగే పరిణామాలకు కాంగ్రెస్ పార్టీ మరియు షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ గారు బాధ్యత వహించాలని అల్టిమేట్ మ్ జారీ చేశారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజల ఆత్మగౌరవం కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, బిఎస్పి షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తుప్పరి కుమార్ , అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొండేటి మహేందర్ , ధర్మ సమాజ్ పార్టీ నాయకులు చెన్నయ్య, పోమాల జయప్రసద్, సిపిఎం పార్టీ షాద్నగర్ డివిజన్ బాధ్యులు ఈశ్వర్ నాయక్, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ మాదిగ, టి ఎమ్మార్పీఎస్ నాయకులు సింగపాగ జంగయ్య, మాల మహానాడు రంగారెడ్డి జిల్లా బాధ్యులు మహేష్ మాల, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు మోహన్ నాయక్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం




ఫరుక్ నగర్ మండల అధ్యక్షులు దొడ్డి రవీందర్, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ జిల్లా నాయకులు జనార్దన్, టెలిఫోన్ వెంకటయ్య గారు, ఎమ్మార్పీఎస్ ఫరూక్ నగర్ మండల నాయకులు బొబ్బిలి పాండు , ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆకాశ నాయక్, తదితర రాజకీయ ప్రజాసంఘాల విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రేపటి సిద్దిపేట ప్రజావాణి రద్దు:జిల్లా కలెక్టర్ కె. హైమావతి

జిల్లా ప్రజలకు కలెక్టరేట్ రావద్దని విజ్ఞప్తి..జనాభా లెక్కలు,రీ-సర్వే శిక్షణలతో ప్రజావాణి రద్దు



సిద్దిపేట, జూలై 25(లోకల్ గైడ్): ఈ నెల 27వ తేదీ సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.సోమవారం జనాభా లెక్కలు, భూముల రీ-సర్వేకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి, జూలై 27న ప్రజావాణి కోసం ఐడీఓసీకి రావద్దని సూచించారు.శిక్షణ కార్యక్రమాలు పూర్తయిన అనంతరం వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి స్పష్టం చేశారు.

## పేదల బియ్యంతో అక్రమ వ్యాపారం.. గజ్వేల్ రేషన్ మాఫియాపై పీడీ యాక్ట్



సిద్దిపేట, జూలై 25(లోకల్ గైడ్): ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి, నిల్వ ఉంచి, బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్న గజ్వేల్‌కు చెందిన బచ్చు రత్నాకర్ (46)పై సిద్దిపేట పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేసి, శనివారం చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం, బచ్చు రత్నాకర్ ఎలాంటి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా రేషన్ కార్డుదారులు, రేషన్ డీలర్ల నుంచి తక్కువ ధరలకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, రాయిపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలోని ఓ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచి రీసైక్లింగ్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. దీంతో పేదలకు అందాల్సిన నిత్యావసర వస్తువుల సరఫరాకు తీవ్ర విఘాతం కలుగుతోంది.నిందితుడిపై ఇప్పటికే 2024లో రెండు కేసులు, 2026లో నాలుగు కేసులు నమోదైనప్పటికీ అక్రమ కార్యకలాపాలు కొనసాగించడంతో, అతని నేర చరిత్రను పరిశీలించిన అనంతరం సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.పేదల కోసం ఉద్దేశించిన రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారిపై భవిష్యత్తులోనూ కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ హెచ్చరించారు.

## కలగానే మిగిలిపోతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో అట్టహాసంగా డబల్ బెడ్ రూమ్ లను లక్కీ డ్రా పద్ధతిలో నిర్వహించి,లక్కీ డ్రా లో వెళ్లిన వారికి వెంటనే అందజేస్తామని చెప్పి ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన వారికి ఇంతవరకు కేటాయించకపోవడం సిగ్గుచేటు అని ఎంసిపిఐయు నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్,పసులేటి వెంకటేష్ లు అన్నారు.శనివారం వారు పార్టీ కార్యాలయంలో మాట్లాడుతు ఇండ్లు కేటాయించేందుకు డ్రా తీసి మూడు నెలలు అవుతున్న సంబంధిత పాలకులు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.లక్కీ డ్రా లో వెళ్లిన అర్హులు అయోమయంలో పడి తమకు డ్రాలో వెళ్లిన డబల్ బెడ్ రూంలు తమ చేతికి అందుతాయోలేదోనని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణం అని,ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి లక్కీ డ్రా లో డ్రా వెళ్లిన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ లు అందించాలని డిమాండ్ చేశారు.లేనియెడల డబల్ బెడ్ రూమ్ ల లక్కీ డ్రా లో వెళ్లిన ప్రతి ఒక్కరిని సమన్వయపరిచి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు తోగరి రాహుల్,ఆకాష్ పాల్గొన్నారు.

## ఊరూరా విస్తృత స్థాయిలో జలసిరి కార్యక్రమాలను చేపట్టాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 25 : ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) సూచించారు. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లు, డీ.ఆర్.డీ.ఓలు, జెడ్పీ సీ.ఈ.ఓలు, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో, ఎం.పీ.డీ.ఓలతో మంత్రి సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెర్ప్ సీ.ఈ.ఓ దివ్యదేవరాజన్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో వీబీజీ రామ్-జీ (ఎదీ+-=ూవీ-+) పథకం కింద గ్రామాల్లో ఇంకుడుగుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు విరివిగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలని అన్నారు. గ్రామ సభలను నిర్వహిస్తూ ఈ పనుల ఆవశ్యకత గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో ఈ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం వీబీజీ రామ్-జీ పథకం కింద ఇంకుడుగుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ వంటి నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో విరివిగా జలసిరి కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. ఈ పనుల పరిశీలన కోసం మండల స్థాయిలో గ్రామీణ నీటి సరఫరా ఏ.ఈ, పంచాయతీరాజ్ ఏ.ఈ, ఎం.పీ.డీ.ఓ, ఎం.పీ.ఓ, ఏ.పీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసి, వారి అధ్వర్యంలో పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రతీచోట పండగ వాతావరణంలో జలసిరి కార్యక్రమాలు అమలు జరగాలని, ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. కూలీలకు చేతినిండా పని కల్పిస్తూ, పనిదినాల లక్ష్యాన్ని సాధించడంతో పాటు నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలని హితవు పలికారు. వీబీజీ రామ్-జీ పథకం కింద 318 రకాల పనులను చేపట్టవచ్చని, అయితే ప్రస్తుత తరుణంలో భూగర్భ జలాల పెంపునకు దోహదపడే జలసిరి కార్యక్రమాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వన మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటించాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామ సభలలో చర్చించుకుని చేపట్టే ప్రతి పని ప్రజలకు ఉపయోగకరంగా నిలువాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉద్యమానికి విజయం...

చర్చలతో కేంద్ర ప్రభుత్వం--సీజేపీ ఒప్పందం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం

కేశంపేట్ మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్నగర్ )ప్రజా సమస్యలను ప్రారంభం నుంచే చర్చల ద్వారా పరిష్కరించి ఉంటే దేశవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ఆందోళనలు నివారించేవని కేశంపేట్ మాజీ జడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. ప్రజల గొంతును అణిచివేయడం, నిరసనలను నిర్లక్ష్యం చేయడం కంటే సంభాషణ ద్వారా సమస్యలను పరిష్కరించడమే నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.ఆలస్యమైనా కేంద్ర ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చి సీజేపీతో ఒప్పందానికి రావడం సానుకూల పరిణామమే అయినప్పటికీ, ఒప్పందంలో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో, నిర్దిష్ట కాలవ్యవధిలో అమలు చేయాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని ఆమె స్పష్టం చేశారు.దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే ప్రజల గొంతును వినడం, చర్చలకు ప్రాధాన్యం ఇవ్వడం, రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, శాంతియుత ప్రజాస్వామ్య ఉద్యమాలకు అండగా నిలుస్తుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఒప్పందంలో ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కోరారు.

## జూలై 27, 28, 29 తేదీలలో అన్ని మండలాల రైతు వేదికల్లో విత్తన మేళాలు



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలు, కూరగాయల సాగు వైపు మొగ్గు చూపేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా, మండల స్థాయిల్లో రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించి, కంటింజెన్సీ ప్రణాళికను రూపొందించినట్లు రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి సుజాత తెలిపారు.ఈ ప్రణాళికలో భాగంగా జిల్లాలోని 24 మండలాల పరిధిలో ఉన్న రైతు వేదికలలో రైతులకు అవసరమైన ఆరుతడి పంటల విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ముఖ్యంగా కంది, పెసర, ఆముదం, సజ్జలు, ప్రొద్దుతిరుగుడు వంటి పంటలతో పాటు వివిధ రకాల కూరగాయల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయి.రైతులు తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలను సులభంగా కొనుగోలు చేసుకునేందుకు జూలై 27, 28, 29 తేదీలలో జిల్లాలోని అన్ని మండలాల రైతు వేదికలలో విత్తన మేళాలు నిర్వహించబడతాయని తెలిపారు.అందువల్ల జిల్లాలోని రైతులు ఈ విత్తన మేళాలకు పెద్ద సంఖ్యలో హాజరై, తమ ప్రాంత పరిస్థితులకు అనుకూలమైన పంటల విత్తనాలను కొనుగోలు చేసి, ప్రభుత్వ సూచనల మేరకు ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి, రంగారెడ్డి జిల్లా ఒక ప్రకటనలో తెలిపారు.

## కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌కు జూలై 26న ప్రారంభోత్సవం




సిద్దిపేట, జూలై 24( లోకల్ గైడ్): కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్మించిన కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ను ఈ నెల 26న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మతో పాటు పలువురు అధికారులు హాజరుకానున్నారు.మనోహరాబాద్--సిద్దిపేట కొత్త రైల్వే మార్గంలో భాగంగా సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ స్టేషన్‌లో హై లెవెల్ ప్లాట్‌ఫారం, ప్లాట్‌ఫారం షెల్టర్, వేచి ఉండే గది, తాగునీటి సౌకర్యం వంటి ఆధునిక వసతులు కల్పించారు.ప్రస్తుతం సికింద్రాబాద్--సిద్దిపేట మధ్య నడుస్తున్న నాలుగు డెమూ రైళ్లకు ఈ స్టేషన్‌లో అదనపు స్టాపేజీ ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సిద్దిపేట--సికింద్రాబాద్ డెమూ రైలు (నం. 77654)కు కొమురవెల్లి పుణ్యక్షేత్రం స్టేషన్ నుంచి జెండా ఊపి ప్రారంభించనున్నారు.ఈ రైల్వే స్టేషన్‌తో కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే భక్తులతో పాటు ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం లభించనుంది. అలాగే ఆధ్యాత్మిక పర్యాటకానికి ఊతమివ్వడంతో పాటు ప్రాంతీయ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కూడా దోహదం చేయనుంది.

## ప్రజల చెంతకే పోలీస్....

## నేరరహిత సమాజమే లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్...

జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నేరాల నిర్మూలన,శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ఆదేశాల మేరకు జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులతో శనివారం తెల్లవారుజామున కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎసన్వాయి గ్రామంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీ చేస్తు నివాసితుల వివరాలను సేకరించారు.గ్రామంలోకి కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చారా లేదా అనుమానాస్పద వ్యక్తులు తలదాచుకుంటున్నారా అనే కోణంలో విస్తృతంగా సోదాలు నిర్వహించి,సరైన ధ్రువపత్రాలు లేని 30ద్విచక్ర వాహనాలు,5 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతు ప్రజలలో భద్రతా భావాన్ని పెంపొందించడం,నేరస్తుల కదలికలపై నిఘా ఉంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.ముఖ్యంగా అరైవ్ అలైవ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం,అతి వేగం లాంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని,హెల్మెట్,సీట్‌బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని వివరించారు వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల పత్రాలను కలిగి ఉండాలని,నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.మహిళలు,చిన్న పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని,ఏదైనా ఆపద కలిగితే వెంటనే స్థానిక పోలీసులకు,డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.గ్రామాల రక్షణ కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,సిసి కెమెరాలు నేరాల అదుపులో కీలక పాత్ర పోషిస్తాయని సూచించారు.అనంతరం గ్రామంలోని గుడుంబా ప్రభావిత ప్రాంతాలపై ఎక్సైజ్ పోలీసులు సివిల్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి,సుమారు 1000లీటర్ల బెల్లపు పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు.30లీటర్ల నిషిద్ధ గుడుంబాను స్వాధీనం చేసుకుని తయారీ,విక్రయాలకు పాల్పడుతున్న 9మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు చెన్నూరు ఎక్సైజ్ సీఐ హరి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు రూరల్ సిఐ ఆర్ కృష్ణ,ఎక్సైజ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ రామ్ రెడ్డి,ఎక్సైజ్ సిఐ లు సమ్మయ్య,అక్బర్ హుస్సేన్,కోటపల్లి, నీల్వాయి ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## చందాపూర్‌లో రూ.8 లక్షలతో డ్రైనేజీ పనులకు శ్రీకారం



సిద్దిపేట, జూలై 25(లోకల్ గైడ్): మండలంలోని చందాపూర్ గ్రామంలో రూ.8 లక్షల ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం గ్రామ సర్పంచ్ చందా లావణ్య, స్వామి, ఉప సర్పంచ్ ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి అవసరమైన వెంటనే డ్రైనేజీ పనుల కోసం నిధులు మంజూరు చేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ఉప సర్పంచ్ ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్‌తో పాటు బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, వార్డు సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు ఆత్మకూరి శ్రీనివాస్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు బెజగమ ఆంజనేయులు, ఎనుముల శ్రీనివాస్ యాదవ్, బూత్ అధ్యక్షుడు బొడ్డు పోచయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఎనుముల స్వామి, నర్సెట్టి మహేందర్, బొడ్డు స్వామి తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అన్నారం కు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన రాయికల్ శ్రీనివాస్

కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ లావణ్య రామక్రిష్ణ





( లోకల్ గైడ్ షాద్నగర్ ) ఫరూక్నగర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులైన జావాజీ అనిత మరియు సనుగుముల్లా వినోద కు కళ్యాణ లక్ష్మి చెక్కులను షాద్నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అదే విధంగా ఫరూక్నగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ చేతుల మీదుగా కూడా చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ మరియు అన్నారం సర్పంచ్ లావణ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం



కామారెడ్డి, జులై 25 లోకల్ గైడ్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ మాధవీ లత, జస్టిస్ లక్ష్మీనారాయణ , జస్టిస్ ప్రవీణ్ కుమార్ కి, కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘన స్వాగతం లభించింది.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. ముక్తిదా, జిల్లా న్యాయాధికారులు న్యాయమూర్తులను ఆహ్వానించి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ పూల మొక్కలను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.వి.ఎన్. భారత లక్ష్మి , కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల న్యాయాధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని న్యాయమూర్తులకు ఆత్మీయ స్వాగతం పలికారు.తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు శనివారం, ఆదివారం రెండు రోజులపాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పర్యటించి వివిధ న్యాయస్థానాల పనితీరు, న్యాయపరిపాలనకు సంబంధించిన కార్యక్రమాలను పరిశీలించనున్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..రూ.4 లక్షల ఆస్తి నష్టం.

- బంగారం వెండి భూ పత్రాలు సహా విలువైన వస్తువులు అగ్నికి ఆహుతి.
- తృటిలో తప్పిన ప్రాణనష్టం ప్రభుత్వ సాయం కోసం బాధితుల విజ్ఞప్తి.



లోకల్ గైడ్/బంట్వారం:వికారాబాద్ జిల్లా బంట్వారం మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదం ఓ రైతు కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా చెలరేగిన మంటలు ఇంటి మొత్తాన్ని చుట్టుముట్టడంతో సుమారు రూ.4 లక్షల విలువైన నగదు, బంగారం, వెండి, గృహోపకరణాలు, భూ పత్రాలు అగ్నికి ఆహుతయ్యాయి. బాధితుడు బిర్లా వెంకటేష్ తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగి క్షణాల్లో ఇంటి మొత్తం వ్యాపించాయి. ప్రమాదంలో ఒకటిన్నర తులాల బంగారం, 70 తులాల వెండి, ఐదు ఎకరాల భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్కులు, ఫ్రిజ్, వాషింగ్ మెషిన్‌తో పాటు ఇతర విలువైన గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. మంటలు సమీప ఇళ్లకు వ్యాపించే పరిస్థితి ఏర్పడటంతో స్థానికులు అప్రమత్తమై తీవ్ర శ్రమతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదం సంభవించిన సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లో లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అయితే జీవితకాలంగా కూడబెట్టుకున్న ఆస్తి కళ్లముందే బూడిద కావడంతో బాధిత కుటుంబం కన్నీరుమున్నీరైంది. సంబంధిత అధికారులు వెంటనే ఘటనాస్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తరపున తక్షణ ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# శివ్వారం గ్రామంలో గోదావరి పైపులైన్ ఎవరు వినియోగించరాదు.

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలోని జైపూర్ మండలం శివ్వారం గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి సరఫరా కోసం గోదావరి నది నుండి ఏర్పాటు చేసిన పైపులైన్‌ను ఎవరు వినియోగించరాదని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య అన్నారు.పైప్ లైన్ ను గ్రామ సర్పంచ్ అక్రమంగా వేలం వేశారనే ఫిర్యాదులు అందిన నేపథ్యంలో శనివారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు,గ్రామీణ నీటి సరఫరా శాఖ (మిషన్ భగీరథ) ఈఈ వెంకటేశ్వర్,డిప్యూటీ ఈఈ కిరణ్ లతో కలిసి విచారణలో భాగంగా గ్రామపంచాయతీని సందర్శించి గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన పైపులైన్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం సంబంధిత శాఖల అధికారులు,సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సమక్షంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ ఆస్తులు,ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను అనధికారికంగా వినియోగించడం,నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగించడం చట్టరీత్యా నేరమని తెలిపారు.ఒకవేళ ఎవరైనా ఈ పైపులైన్‌ను వినియోగించినట్లయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు.ఈ పైప్ లైన్ ను ఎవరు వినియోగించరాదని తెలుపగా గ్రామ ప్రజలందరు ఏకగ్రీవంగా స్పందిస్తూ ఇకపై ఎవరు ఈ పైపులైన్‌ను ఉపయోగించరాదని తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి సత్యనారాయణ,మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు,గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎఈ ఎన్ రాజమల్లయ్య,శివ్వారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సృజన,సర్పంచ్ అంజన్ గౌడ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్ద చల్లా విశ్వంబర్ రెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రుక్కమ్మకు అశ్రునివాళి పరామర్శించిన మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): శాసనమండలి ప్రభుత్వ చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిల మాతృమూర్తి పట్నం రుక్కమ్మ అంత్యక్రియలు శనివారం భారీ జన సందోహం మధ్య జరిగాయి. రుక్కమ్మ ను ఉదయం 10:30 వరకు హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో గల పట్నం మహేందర్ రెడ్డి గృహంలో బంధువుల సందర్శన కోసం ఉంచి అనంతరం షాబాద్ లోని మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి గృహంలో కాసేపు షాబాద్ ప్రాంత ప్రజలకు సందర్శించే అవకాశం కల్పించి స్వగ్రామం గొల్లూరిగూడలో అంత్యక్రియలు జరిగాయి. మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, యాలాల శ్రీరామ్ రెడ్డి, డిసిసిబి అధ్యక్షుడు పట్లోళ్ల కృష్ణారెడ్డి తదితరులు పాడె మూశారు.మాతృ యోగానికి గురైన పట్నం సోదరులను పలువురు పరామర్శించారు. మాజీ మంత్రి, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కోడంగల్ మాజీ ఎంఎల్ఏ పట్నం నరేందర్ రెడ్డి మాతృ మూర్తి పట్నం రుక్కమ్మ మృతి చెందిన నేపథ్యంలో బంజారాహిల్స్ లోని మహేందర్ రెడ్డి నివాసంలో రుక్కమ్మ పార్థివ దేహానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర బాబులు పూల మాలలు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పార్టీలకు అతీతంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని,మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీత రెడ్డిని, మహేందర్ రెడ్డి సోదరి పుల్ల నర్మదారెడ్డిని పలకరించారు. అలాగే మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డిని సైతం పలకరించారు. మహేందర్ రెడ్డి కుమారుడు రినీష్ రెడ్డి , నరేందర్ రెడ్డి కుమారుడు హితీష్ రెడ్డిలను సైతం ఆయన ఆప్యాయంగా పలకరించారు.అదే విధంగా ఎంఎల్ఏలు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, ఈర్లపల్లి శంకర్,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీ గడ్డం రంజీత్ రెడ్డి,ఎంఎల్సీలు ఏవీఎన్ రెడ్డి,దామోదర్ రెడ్డిమాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్, మాజీ ఎంఎల్ఏ లు కేఎస్ రత్నం, కేఎల్ ఆర్, జైపాల్ యాదవ్,రంగారెడ్డి,వికారాబాద్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి,ధారాసింగ్, వజ్రేష్ యాదవ్,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి,షాబాద్ లోని మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి గృహం నుండి అంత్యక్రియలు ప్రారంభమై స్వగ్రామం గొల్లూరు గూడ వరకు సాగాయి.మాజీ మంత్రులు సవిత ఇంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఏ. చంద్రశేఖర్, ఆయన కూతురు చంద్ర ప్రియా లతో పాటు, ఏపీ మాజీ మంత్రి బై రెడ్డి రాజశేఖర్ రెడ్డి తో పాటుమాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, మెతుకు ఆనంద్, సుధీర్ రెడ్డి, అంజయ్య యాదవ్,రాజేందర్రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి,మలిపెద్ది సుధీర్ రెడ్డి, కొప్పుల మహేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వెంకటేశ్వర్ రెడ్డి ,నాగేందర్ గౌడ్, బైండ్ల విజయకుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లు షరీఫ్, మైపాల్, కొండల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, చల్ల శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.మాజీ జెడ్పీటీసీ లు సత్యనారాయణ రెడ్డి, కాలే శ్రీకాంత్, మహిపాల్, రవి గౌడ్ తదితరులు పట్నం సోదరులను పరామర్శించారు.



### .శోక సంద్రంలో గొల్లూరుగూడ...

అందరూ పెద్దమ్మగా పిలిచే రుక్కమ్మ మరణ వార్త తెలియడంతో చుట్టు పక్కల గ్రామాల్లో శోకసంద్రమైంది. గొల్లూరులతోపాటు చుట్టుపక్కల గ్రామాలు కొమరబండ, ముద్యం గూడ, బొబ్బిలిగామ తదితర గ్రామాల ప్రజలు ముఖము మరణ వార్త విని చెల్లించిపోయారు.వందలాదిమంది చుట్టుపక్కల గ్రామస్తులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లోని మేడ్చల్, వికారాబాద్ ,రంగారెడ్డి జిల్లాలతో పాటు పొరుగు మహబూబ్నగర్ జిల్లాకు చెందిన నేతలు కార్యకర్తలు, పార్టీలకతీతంగా పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం గెలిచింది.. విద్యార్థుల పోరాటమే విజయానికి నిదర్శనం: మాజీ సర్పంచ్ భద్రు నాయక్

నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే ఏ ప్రభుత్వం నిలవదని హెచ్చరిక



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 25 : నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపట్టిన ఆందోళనల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి వచ్చిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని మాజీ సర్పంచ్ భద్రు నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ప్రభుత్వాలను ప్రజలు ఎన్నటికీ క్షమించరని అన్నారు.నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా బాధ్యత వహించాలని అన్నారు.విద్యార్థులు, యువత చేపట్టిన శాంతియుత నిరసనలపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో ప్రమేయం ఉన్న నిందితులను కఠినంగా శిక్షించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యా వ్యవస్థలో పూర్తి పారదర్శకతను తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థుల హక్కులను కాపాడడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని, యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా ఎక్కువ కాలం నిలవలేదని భద్రు నాయక్ స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని ఆయన కోరారు.

# నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.



నారాయణపేట జూలై 25:నారాయణపేట మండలం లోని లింగంపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన దారిలో రూ.200 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు. అగ్రిమెంట్ ప్రకారం 2027 జూన్ నాటికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నియోజక వర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ ను నిర్మింప చేయిస్తోందని, అందులో భాగంగానే నారాయణపేట నియోజక వర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఇక్కడి లింగంపల్లి గ్రామ సమీపములో నిర్మించడం జరుగుతోందని తెలిపారు. స్కూల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆమె అధికారులను ఆదేశించారు. స్కూల్ నిర్మాణంలో 4 అకాడమిక్ బ్లాక్‌లు, ఒక సీనియర్ డార్మిటరీ ,ఒక జూనియర్ డార్మిట్, ఒక వంటగది, భోజనశాల, ప్రధాన నివాస గృహం, రెండు సింగిల్ క్వార్టర్లు, 6 డబుల్ ఒ సంప్ లు, తల్లిదండ్రుల లాంచ్ ఉంటాయని టీజీ ఈ డబ్ల్యూ ఐ డీ సీ డీ.ఈ.ఈ వెంకట్ రెడ్డి మ్యాప్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. పనుల్లో వేగం పెంచి అగ్రిమెంట్ ప్రకారం స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# పదవి కన్నా బిజెపి కి బాధ్యతే గొప్పది రతంగ్ పాండురెడ్డి



నారాయణపేట జూలై 25:బిజెపి నేతలకు పదవి కన్నా బాధ్యతే గొప్పదని అందుకే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేశారని బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ధర్మేంద్ర ప్రధాన్ విద్యార్థి ఉద్యమం నుంచి కేంద్ర మంత్రి దాకా పనిచేశారని విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు చేశారని అన్నారు.ప్రజల విశ్వాసం అత్యంత విలువైనదని అన్నారు.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ను బిజెపి స్వాగతిస్తుందని పేర్కొన్నారు.

# కళల కాణాచి భారత దేశం భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

-శిల్పకళావేదికలో అంతర్జాతీయ శాస్త్రీయ సంగీత నృత్య సదస్సు ప్రారంభం

- అద్భుతం స్వాతి సోమనాథ్ బృందం కామసూత్ర నృత్య నాటకం

ఘనంగా - నల్లాన్ చక్రవర్థుల మూర్తి, అలేఖ్య పుంజాల, కౌశికి చక్రవర్తి లకు విపంచి జీవన సాఫల్య పురస్కారాల ప్రదానం




కుత్బుల్లాపూర్ జులై 25 (లోకల్ గైడ్ ప్రతినిధి)భారత శాస్త్రీయ సంగీత నృత్య కళలే ప్రపంచానికి ఆదర్శనీయంగా ఆకర్షిస్తున్నాయని, భారత దేశం కళల కాణాచి అని భారత పూర్వ రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అన్నారు. భారతీయ మూలాలు మరచిపోకుండా సాంస్కృతిక వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శనివారం శిల్పకళావేదికలో విపంచి సంస్థ పదవ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా అంతర్జాతీయ భారతీయ శాస్త్రీయ సంగీత నృత్య సదస్సు ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును ముఖ్య అతిథి ఎం.వెంకయ్య నాయుడు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. దివంగత గాయని ఎస్. జానకి చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షిస్తూ పరివ్యాప్తి చేస్తున్న విపంచి సంస్థను ఆయన అభినందించారు. భారతీయ కళలు కేవలం మానసిక ఉల్లాసాన్ని స్వాంతనను మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని విలువలు సంస్కృతి సంప్రదాయాలను నేర్పిస్తాయని, గురు పరంపర కొనసాగిస్తూ పిల్లలకు కుటుంబ వ్యవస్థ పట్ల గౌరవం పెంపొందించాలని కోరారు. భారత దేశం ఒకప్పుడు ప్రపంచానికి విశ్వ గురువు అని, బ్రిటిష్ వారి దండయాత్ర తరువాత మన మూలాలు సంస్కృతి మరచిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ అంటే మతం కాదని, అది భారతీయ జీవన విధానమని, కానీ నేటి రాజకీయం ఆ అర్ధాన్నే మార్చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. కళల పట్ల అభిరుచి పెంపొందించుకుని లోతైన అధ్యయనం చేసి సమాజానికి అందించాలని కోరారు. విశిష్ఠ అతిథిగా విచ్చేసిన ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు తరతరాలుగా కొనసాగుతున్నాయని, యువతకు సరైన దిశా నిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కళా వికాసంతో సమాజభివృద్ధి జరుగుతుందని శాంతి సౌభాగ్యం వెల్లివిరుస్తుందని, సాంస్కృతిక వైభవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విపంచి పదేళ్ల ప్రస్థానం ప్రత్యేక సంచికనుఆవిష్కరించారు.సభాధ్యక్షత వహించిన విపంచి అధ్యక్షులు, మహీంద్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రాజారావు త్రిపురనేని మాట్లాడుతూ భారతీయ కళా శక్తి మహత్తరం అని, సంగీత నృత్య మధురిమల గురించి చర్చించి యువతకు సరికొత్త స్ఫూర్తిని అందించేందుకు అంతర్జాతీయ స్థాయిలో సదస్సు ఏర్పాటు చేశామని, తొలి రోజు సదస్సును గాయని ఎస్.జానకికి అంకితం చేసినట్లు తెలిపారు. మహారాష్ట్ర తెలుగు సంఘం చైర్మన్ పుచ్చా వెంకటరమణ, కాట్రగడ్డ రాజగోపాలరావు, కాంటినెంటల్ కాఫీ ఎండి చల్లా రాజేంద్రప్రసాద్, కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు డా. ఎస్. పి. భారతి, డా. శైలజ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కె. హరిబాబును తెలుగు వెలుగులు పురస్కారంతో సన్మానించారు. కర్ణాటక సంగీత కళానిధి డాక్టర్ నల్లాన్ చక్రవర్తుల మూర్తి, ప్రఖ్యాత హిందూస్థాని శాస్త్రీయ గాయని డాక్టర్ కౌశికి చక్రవర్తి, ప్రముఖ కూచిపూడి నర్తకీమణి ప్రొఫెసర్ డాక్టర్ అలేఖ్య పుంజాల లను విపంచి జీవన సాఫల్య పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. సంగీత నృత్య అభినయ ఉపన్యాస సదస్సులో సెంట్రల్ యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య డాక్టర్ అనూరాధ జొన్నలగడ్డ, సితార విద్వాంసురాలు డాక్టర్ అనుపమ భగవత్, సంగీత దర్శకులు డాక్టర్ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం, పద్మశ్రీ దీపికారెడ్డి, డాక్టర్ కళాకృష్ణ, డాక్టర్ అయ్యగారి శ్యామ సుందర్, వయోలిన్ డాక్టర్ అశోక్ గుర్జాలే, డాక్టర్ రాఘవాచారి, డాక్టర్ రాజ్యలక్ష్మి సేథ్, డాక్టర్ రమాప్రభ యర్రమిల్లి తదితర ప్రముఖులు పాల్గొని వివిధ సంగీత నృత్య అంశాలపై మాట్లాడారు. కళాపోషకులు మండవ ఆశాప్రియ, పద్మప్రియ కాసరనేని, లయన్ టి.పద్మావతి పాల్గొన్నారు. తొలిరోజు సదస్సులో 'కామసూత్ర' నృత్య నాటకం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ప్రముఖ నాట్య గురు డాక్టర్ స్వాతి సోమనాథ్ (శ్రీకాకుళం) "సంప్రదాయం" శిష్య బృందం రచయిత బ్నిమ్ రచించిన కామసూత్ర నృత్య రూపకం అద్భుతంగా ప్రదర్శించారు. కాట్రగడ్డ హిమాన్షి, పద్మప్రియ అశాప్రియ నృత్య ప్రదర్శనలు, బెంగళూరుకు చెందిన అనుపమ భగవత్ సితార్ నాదం, పద్మజా విశ్వాస్ బృందం జానపద సంగీత ప్రదర్శనలు అలరించాయి. డాక్టర్ గాయత్రి రావు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, విపంచి అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ రాజారావు త్రిపురనేని పర్యవేక్షించారు.

# నల్గొండ పట్టణ 2 టౌన్ సిఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆది రెడ్డికి శుభాకాంక్షలు

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నూతనంగా నల్గొండ జిల్లా 2టూ టౌన్ సి ఐ గా




బాధ్యతలు చేపట్టిన ఆది రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి బిక్షపతి ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు కందుల విజయ్ కుమార్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కట్టెల శివకుమార్ రాష్ట్ర కార్యదర్శి బండారు శంకర్ సహాయ కార్యదర్శి మాతంగి శ్రీకాంత్ రాష్ట్ర కోఆర్డినేటర్ బాకీ తరుణ్ తదితరులు పాల్గొన్నారుల

# దేశ యువత ఐక్య పోరాట ఫలితమే ధర్మేంద్ర రాజీనామా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి



నారాయణపేట జూలై 25:అధికారం ఎంత బలంగా ఉన్నా, చైతన్యవంతమైన యువత సంకల్పం ముందు తలవంచక తప్పదని జెన్ జీ ఉద్యమం మరోసారి నిరూపించిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ గతంలో చెప్పిన 'దేశం కోసం అవస రం వచ్చినప్పుడు ఇండి యా రియాక్ట్ అవుతుంది' అనే మాటలను ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. నేడు దేశ యువత అదే విషయా న్ని చేతల్లో చూపించిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో చోటు చేసుకున్న అవకతవకలకు వ్యతిరేకంగా యువత చేపట్టిన ప్రజాస్వామ్య బద్ధమైన ఉద్యమం ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం స్పందించక తప్పలేదని పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువత పోరాట స్ఫూర్తికి దక్కిన విజయంగా ఆయన అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం, పరీక్షల వ్యవస్థలో పారదర్శకత కోసం దేశవ్యాప్తంగా చేసిన ఉద్యమం కేంద్ర ప్రభు త్వాన్ని బాధ్యత వహించే లా చేసిందన్నారు. విద్యా ర్థుల ఉద్యమాన్ని అణ చివేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలకు దిగినా, యువత ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ప్రజాస్వా మ్యబద్ధంగా తమ నిరసన ను కొనసాగించిందన్నారు. ఏ అహంకార ప్రభుత్వ మైనా ప్రజల ముందు తలవంచాల్సిందేనని పేర్కొన్నారు. సమస్య ప్రారంభమైనప్పుడే ప్రభుత్వం బాధ్యతాయు తంగా స్పందించి ఉంటే ఇంతదాకా వచ్చేది కాదన్నారు. విద్యార్థుల ఆవేదనను నిర్లక్ష్యం చేయ డమే కాకుండా బిజెపి వాట్సప్ యూనివర్సిటీ తమ ప్రభుత్వ తప్పులను కప్పిపుచ్చే ప్రయత్నం చేసిం దన్నారు. ధర్మేంద్ర రాజీనా మా బీజేపీ వాట్సప్ యూనివర్సిటీకి చెంప పెట్టు కొట్టిందన్నారు. ఇకపై దేశం లో ఏ విద్యార్థి కూడా పరీక్షల అవకతవకల వల్ల నష్టపోకుండా కఠినమైన, పారదర్శకమైన పరీక్షల విధానాన్ని అమలు చేయా లని కోరారు. ఒక మంత్రి రాజీనామాతో ఈ అంశం ముగిసిపోదని, విద్యార్థుల్లో విద్యా వ్యవస్థపై సంపూర్ణ విశ్వాసం నెలకొనే వరకు సంస్కరణలు కొనసాగాలని స్పష్టం చేశారు. దేశ యువ త సాధించిన ఈ విజయం భవిష్యత్తులో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందన్నారు.

# అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ

మర్యాదపూర్వకంగా కలిసి నా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్



ములుగు జిల్లా( లోకల్ గైడ్) ప్రవాస భారతీయ తెలుగు మహాసభల వేదికపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజా సంక్షేమ పాలన, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రపంచానికి పరిచయం చేసి, తెలంగాణ గౌరవాన్ని అంతర్జాతీయ వేదికపై మరింత ఉన్నత స్థాయికి చేర్చిన మంత్రి సీతక్క నాయకత్వాన్ని ఈ సందర్భంగా శ్రీ పైడాకుల అశోక్ ప్రశంసించారు. ప్రజల పట్ల అంకితభావంతో, నిరంతరం ప్రజా సంక్షేమాన్ని ధ్యేయంగా చేసుకుని ముందుకు సాగుతున్న మంత్రి సీతక్క నాయకత్వంలో ములుగు జిల్లా మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమెకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, నిరంతర విజయాలు చేకూరాలని, తెలంగాణ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# టీజీఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులకు పూల మొక్కలు అందించి, కలెక్టరేట్ కు ఆహ్వానించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం, జూలై - 25:లోకల్ గైడ్ :రైతు డిస్కం, రెడ్ కో వైస్ చైర్మన్ అండ్ ఎండి ముషారఫ్ ఫారూఖి, టిజి ఎన్పిడిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి లు ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వారికి ఘన స్వాగతం పలికారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిబింబించేలా పూల మొక్కలను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లాలో విద్యుత్ సరఫరా వ్యవస్థ, ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చేపడుతున్న చర్యలు, విద్యుత్ మౌళిక సదుపాయాల బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయంపై సంక్షిప్తంగా వివరించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు టీజీఎన్‌పీడీసీఎల్ అందిస్తున్న సహకారాన్ని ఆయన అభినందించారు.ముషారఫ్ ఫారూఖి, కర్ణాటి వరుణ్ రెడ్డి లు జిల్లా యంత్రాంగం చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందించేందుకు సంస్థ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, వినియోగదారులకు వేగవంతమైన సేవలు అందించడం, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## ఎస్ ఎం సి కమిటీ చైర్మన్ వెంకన్న బాబు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం జరిగింది .



ఏలూరు జిల్లా ,చింతలపూడి ,జులై 25 (ఏలూరు జిల్లా - చింతలపూడి నియోజకవర్గం చింతలపూడి లో ఉన్న డా. బి ఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ విజయ్ అధ్యక్షతన, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ వెంకన్న బాబు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే 4.శీ కార్యక్రమం జరిగింది. ఐటిడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ పేరెంట్ - టీచర్ మీటింగ్ కు కేవలం తల్లులే కాకుండా వారితో పాటు తండ్రులు కూడా హాజరై పిల్లల భవిష్యత్తు బాధ్యతను ఉమ్మడిగా తీసుకోవాలని, లిగురుకుల పాఠశాల అభివృద్ధికి, అదేవిధంగా చింతలపూడి నియోజకవర్గంలో ఉన్న పాఠశాలల అభివృద్ధికి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన చేస్తున్న సేవలను అనీష్ కొనియాడారు. నియోజకవర్గ టిడిపి నాయకులు డా. మారుమూడి థామస్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా వారి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అనంతరం 10 వ తరగతి లో ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన విద్యార్థులకు సన్మానం చేసిన అనంతరం ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల కాళ్లకు విద్యార్థులతో పూలాభిషేకం చేసి ఆశీర్వాదం తీసుకునే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిగురుకుల పాఠశాలకు మంచినీరు అందిస్తున్న దాత ఆంతోనీ ఫాదర్ రాయప్ప,చింతలపూడి సొసైటీ డైరెక్టర్ నందిపాము నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి బాలా శ్రీను,వెంకి, విజయమాదిగ,ముత్తేశ్వర రావు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కామవరపు కోట మండలం కళ్ళచెరువు గ్రామం నందు జిల్లా పరిషత్ హై స్కూల్ కి కంప్యూటర్ బహుకరణ చేసిన ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి



ఏలూరు జిల్లా ,కామవరపు కోట ,జులై 25 కామవరపుకోట మండలం కళ్ళచెరువు గ్రామం నందు జిల్లా పరిషత్ హై స్కూల్ కి కంప్యూటర్ బహుకరణ చేసిన ఎంపీపీ శ్రీమతి మేడవరపు విజయలక్ష్మి అశోక్ . నిన్న జరిగిన మెగా పిటిఎం కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ శ్రీమతి మేడవరపు విజయలక్ష్మి ని స్కూల్



హెచ్ఎం మరియు సిబ్బంది కంప్యూటర్ కావాలని కోరగా వెంటనే స్పందించి సుమారు 68,000 రూ విలువగల కంప్యూటర్ కొనుగోలు చేసి వారి మనవడు దుష్యంత్ రాజశేఖర్ చేతుల మీదుగా స్కూల్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నౌడు సత్తిబాబు, అప్పారావు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్ డౌన్ సమ్మె తో రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేదు పబ్లిక్ డేటా ఎంట్రీ ద్వారా కార్యాలయంలోనే దస్తవేజులు తయారీ సబ్ రిజిస్టర్ ఎస్ శ్రీనివాస్



మొగల్తూరు జులై 25 ప్రతినిధి దస్తవేజు లేఖర్లు చేపట్టిన పెన్ డౌన్ సమ్మె కారణంగా రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రజలు ఎలాంటి ఆందోళన చేయవలసిన అవసరం లేదని మొగల్తూరు సబ రిజిస్టర్ ఎస్ శ్రీనివాస్ స్పష్టం చేశారు శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు మొగల్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అన్ని రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు ఇక పై రిజిస్ట్రేషన్ కోసం వచ్చే కక్షిదారులు నేరుగా సబ రిజిస్టర్ కార్యాలయాన్ని సంప్రదిస్తే పబ్లిక్ డేటా ఎంట్రీ ద్వారా కార్యాలయంలోనే దస్తవేదులు సిద్ధం చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు రిజిస్ట్రేషన్ లకు సంబంధించిన స్టాంపు డ్యూటీ చెల్లింపులు పత్రాలు పరిశీలన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడం దస్తవేజులు వెంటనే అందజేయడం మేరకు కార్యాలయం సిబ్బంది అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు రిజిస్ట్రేషన్ చేయించుకుని వారు అవసరమైన లింకు దస్తవేజులు ఆన్లైన్ అడంగల్ ఆర్ఓ ఆర్ - 1 బి ఆధార్ కార్డులు ఇద్దరు సాక్షులతో పాటు సంబంధిత రుసువు చెల్లించి నేరుగా కార్యాలయానికి రావాలని సూచించారు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎవరైనా ఆటంకం కలిగించిన లేదా లేఖర్లు అడ్డుపడ్డ వెంటనే పోలీసులను సంప్రదించాలని సబ్ రిజిస్టర్ ఎస్ శ్రీనివాస్ తెలిపారు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## కేపీ పాలెం జడ్పీ ఉన్నంత పాఠశాలలో ఘనంగా మేఘ సిటిఎం - 4 .0 తల్లితండ్రులు పూర్వ విద్యార్థులు దాతలతో ఉపాధ్యాయులు ముఖాముఖి



మొగల్తూరు జూన్ 25 ప్రతినిధి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న మెగాపి టి ఎం - 4 .0 కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు దాతలు పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు విద్య పురోగతి క్రమశిక్షణ హాజరు అభ్యాస ఫలితాలు పాఠశాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు ప్రధానోపాధ్యాయురాలు పితాని ఇందిర మాట్లాడుతూ 1964 దాతలు గోపి సోమయ్య గంగా భాయ మ్మ అందించిన స్థలంలో ప్రారంభమైన పాఠశాల ప్రస్తుతం ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అందిస్తున్న గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న ఆదర్శ విద్యా సంస్థగా నిలిచిందన్నారు నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సమక్షంలో పాఠశాల ఎల్ఈ ఏ పి స్కూలు ప్రకటించడం గర్వకారణం మని పేర్కొన్నారు దాతలు సహకారంతో ఆధునిక సైన్స్ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్ కోసం ల్యాబ్ టాప్ లు శుద్ధిచేసిన తాగునీటి కేంద్రం ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు విద్యార్థుల సామాగ్రాభివృద్ధికి డిజిటల్ విద్య కంప్యూటర్ శిక్షణ సైన్స్ ప్రయోగాలు క్రీడాలు సంస్కృతిక కార్యక్రమాలు కెరీర్ మార్గదర్శకత్వానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు మేగ పి టి ఎం ..4.0 సందర్భంగా ప్రతి భ కనబరిచిన విద్యార్థులు అభినందించి తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా సమావేశమై వారు సూచనలు స్వీకరించారు ప్రభుత్వ పాఠశాల మనందరి పాఠశాలల అనే భావంతో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే తమ లక్షణమని ప్రధాన ఉపాధ్యాయురాలు పితాని ఇందిరా తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎస్.ఎ 0 సి చైర్మన్ బొక్క ప్రసాద్ ఇంద్ర మాజీ సర్పంచ్ కడలి కృష్ణమోహన్ ఎంపీటీసీ అందే దొరబాబు బెల్లంకొండ నాని సత్యనేని త్రిమూర్తులు వాటాల సత్యనారాయణ చింతపల్లి కృష్ణమోహన్ కేపీ మంగతాయారు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అసంపూర్తిగా మిగిలిపోయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 22 లక్షల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మట్టిపాటి వెంకట్రాజ





గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి జులై 25 (ద్వారకా తిరుమల మండలం రాళ్ల కుంట గ్రామంలో గత పాలకుల యొక్క నిర్లక్ష్యానికి గురై, అసంపూర్తిగా మిగిలిపోయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, భవనానికి గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు ప్రత్యేక కృషితో 22లక్షలునిధులు మంజూరు చేయించి, తిరిగి పనులు ప్రారంభించడం జరిగింది, గోపాలపురం నియోజకవర్గంప్రజలకు సేవ చేయడానికి వచ్చినప్రజా సేవకుడు , ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు వారికి రాళ్లకుంట గ్రామ ప్రజలందరూ, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆదేశాలతోత్వరిత గతిన ఈ భవనిర్మాణం, పూర్తిచేసి గ్రామపంచాయతీ ప్రజలకు, వైద్య సేవలు అందించడానికి అనుక్షణం పనిచేస్తున్నామని, గ్రామ కూటమి నాయకులు తెలియజేశారు



## చిరుత దాడిలో గొర్రెల మృతి.. బాధిత రైతులను పరామర్శించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు




కళ్యాణదుర్గం పతినిధి బి గోవిందు జులై 25డాక్టర్ తలారి రంగయ్య ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిధిలోని బోయలపల్లి గ్రామంలో చిరుతపులి దాడిలో నష్టపోయిన రైతు చాకలి కిష్టప్పను పరామర్శించారు.ఇటీవల చిరుతపులి దాడిలో పలు గొర్రెలు మృతి చెందగా, మరికొన్ని తీవ్రంగా గాయపడటంతో బాధిత రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని ఓదార్చి, జరిగిన నష్టంపై విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాధిత రైతుకు ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. అలాగే అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి చిరుత సంచారాన్ని నియంత్రించే చర్యలు చేపట్టి, గ్రామ ప్రజలు మరియు పశువుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కార్యదర్శి గొల్ల రామాంజినేయులు, వికలాంగుల విభాగం అధ్యక్షులు పాతలింగప్ప, వైస్ కన్వీనర్ కురుబ మల్లికార్జున, ఐ టి మండల అధ్యక్షులు కె.గంగాధర్ వైఎస్సార్ సీనియర్ నాయకులు బోయలపల్లి మల్లన్న, బొజ్జన్న, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓ వాన దేవుడా.కరుణించి కపాడు!.కంబదూరు మండలంలో భక్తిశ్రద్ధలతో తిమ్మాపురం, కర్తనపర్తి గ్రామాలలో భజనపరుల తో సాగిన వరుణ యాత్ర



గోవిందు జులై 25కంబదూరు,వర్షాభావ పరిస్థితులు నెలకొన్న తరుణంలో ప్రకృతిని, వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు అనంతపురం జిల్లా కంబదూరు మండలంలో గ్రామీణులు వినూత్నంగా ముందుకు కదిలారు.ఓ వాన దేవుడా వర్షించి, సమృద్ధిగా పంటలు పండించవా" అంటూ కంబదూరు మండలంలోని తిమ్మాపురం, కర్తనపర్తి గ్రామ భజనపరులు శనివారం చేపట్టిన భజన యాత్ర ఆధ్యాత్మిక శోభతో పాటు గ్రామస్తుల్లో కొత్త ఆశలను చిగురింపజేసింది. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన యాత్ర మార్గం తిమ్మాపురం గ్రామంలోని చారిత్రాత్మక రామాలయం నుండి ప్రారంభమైన ఈ భజన యాత్ర ఉత్సాహంగా సాగింది. డప్పు చప్పుళ్లు, మంజీరాల ధ్వనులు, శివనామస్మరణలు మరియు వరుణ దేవుడిని కీర్తించే భజనలతో గ్రామమంతా మార్మోగింది.ఈ భజన యాత్ర తిమ్మాపురం రామాలయం నుంచి బయలుదేరి కింది గ్రామాల మీదుగా సాగి చివరికి రామప్ప కొండకు చేరుకుంది:తిమ్మాపురం (రామాలయం) జెక్కిరెడ్డిపల్లి_కొత్తపల్లి కంబదూరు కోటగుడ్డంజెల్లిపల్లిమందకుర్లపల్లిఅండేపల్లిముగింపు : రామప్ప కొండ రైతుల ఆవేదన.. వరుణుడిపై భక్తికాలం కాని కాలంలో వర్షాలు లేక, వేసిన పంటలు ఎండిపోతున్న తరుణంలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పశువులకు తాగునీరు, గడ్డి దొరకని దుస్థితిలో అన్నదాతలు భగవంతుడిని శరణు వేడడమే ఏకైక మార్గంగా భావించారు. ఈ నేపథ్యంలో తిమ్మాపురం గ్రామ భజనపరులు చొరవ తీసుకొని చేపట్టిన ఈ యాత్రకు దారి పొడవునా గ్రామీణ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ప్రతి గ్రామంలోనూ మహిళలు హారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి భజన బృందానికి మద్దతు తెలిపారు. వరుణ దేవుడు కరుణించి భారీ వర్షాలు కురిపిస్తేనే చెరువులు, కుంటలు నిండి, భూగర్భ జలాలు పెరుగుతాయని, తద్వారా తమ కష్టాలు తీరుతాయని రైతులు కన్నీటి పర్యంతమవుతూ వేడుకున్నారు. రామప్ప కొండపై ముగింపు అన్ని గ్రామాల మీదుగా సాగిన ఈ భజన యాత్ర చివరికి రామప్ప కొండ వద్దకు చేరుకుంది. అక్కడ కొలువై ఉన్న దైవ సన్నిధిలో భజనపరులు ప్రత్యేక పూజలు నిర్వహించి, సమృద్ధిగా వర్షాలు కురిపించాలని, పాడిపంటలతో ప్రాంతం కళకళలాడేలా చూడాలని వేడుకున్నారు. తరతరాలుగా వస్తున్న ఈ గ్రామీణ సంప్రదాయం నేటికీ చెక్కుచెదరలేదని చాటిచెప్పేలా ఈ యాత్ర విజయవంతంగా ముగిసింది.

## ప్రభుత్వ నిధులతో నిర్మించిన (ఎస్ డబ్ల్యూ పి సి) కేంద్రం.. ప్రజలకు ఉపయోగం ఎక్కడ?



)ప్రభుత్వ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ (ఘన వ్యర్థాల శుద్ధి కేంద్రం) కోసం నిర్మించిన కౌతాళంలో గ్రామ 9,80579 రూ , లక్షలతో నిర్మించిన నిర్మాణం లో నిరుపయోగంగా మారుతున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలు ప్రస్తుతం నిర్వహణ లేక వెలవెలబోతున్నాయి.కౌతాళం గ్రామం లోని ఈ ఎస్ డబ్ల్యూ పి సి కేంద్రంలో చెత్త వేరు చేసే ప్రక్రియ, వ్యర్థాల శుద్ధి, కంపోస్ట్ తయారీ వంటి పనులు జరగకపోవడంతో భవనం ఉపయోగం లేకుండా పోయిందని ఆవరణలో కలుపు మొక్కలు పెరిగిపోవడం, గేట్లు తెరిచి ఉండడం, ఎలాంటి సిబ్బంది కనిపించకపోవడం నిర్వహణ లోపాలను స్పష్టంగా కనిపిస్తున్నాయిగ్రామాల్లో ఇంటింటి నుంచి చెత్త సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, చివరకు ఆ చెత్తను ఈ కేంద్రాల్లో శాస్త్రీయంగా నిర్వహిస్తున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజల డబ్బుతో నిర్మించిన మౌలిక సదుపాయాలు ఉపయోగంలో లేకపోతే ప్రభుత్వ నిధులు వృథా అయినట్లేనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, (ఎస్ డబ్ల్యూ పి సి) కేంద్రాలను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి: ఎపిటిఎఫ్ మండల మహిళా అధ్యక్షురాలు బి.ఆర్. శిరీష



గోవిందు జులై 25 కుందుర్పి, బెస్తరపల్లి :సమాజంలో మహిళలు అన్ని రంగాలలోనూ విజయవంతంగా ముందుకు సాగుతున్నారని, అదే విధంగా ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలు, ఉద్యమాల వైపు అడుగులు వేయడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు.కుందుర్పి మండల పరిధిలోని బెస్తరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎపిటిఎఫ్ కుందుర్పి మండల శాఖ మహిళా అధ్యక్షురాలిగా ఎంపికైన అదే పాఠశాల పూర్వ విద్యార్థిని బి.ఆర్. శిరీషను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు జి. రవికుమార్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఈ అభినందన సభను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుల అభినందనలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.మహిళలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని, తమ హక్కుల సాధన కోసం పోరాడే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం గర్వకారణమని అన్నారు. పూర్వ విద్యార్థిని ఈ స్థాయికి ఎదగడం పాఠశాలకూ గర్వకారణమని కొనియాడారు.ఉపాధ్యాయుల సమస్యలపై స్పష్టమైన డిమాండ్లుసన్మానం స్వీకరించిన అనంతరం ఎపిటిఎఫ్ మహిళా అధ్యక్షురాలు బి.ఆర్. శిరీష మాట్లాడుతూ.. నేడు మహిళా ఉపాధ్యాయులు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పభుత్వానికి పలు కీలక డిమాండ్లను వినిపించారు: చైల్డ్ కేర్ లీవ్ (సి.సి.ఎల్ జజ) లినిబంధనల సడలింపు ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయులకు మంజూరు చేసిన 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్‌లను వినియోగించుకునే క్రమంలో ఉన్న "పది విడతలలోనే వాడుకోవాలనే" నిబంధనను వెంటనే తొలగించాలి. యాప్‌ల భారం తగ్గింపు వివిధ రకాల యాప్‌ల పేరుతో ఉపాధ్యాయులపై అనవసరమైన పనిభారాన్ని మోపుతున్నారని, దీనివల్ల విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించడానికి తీవ్ర అంతరాయం కలుగుతోందని తెలిపారు. తక్షణమే ఈ యాప్‌ల భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు అలివేలు, ఫర్హానా, యాస్మిన్ బాను, సుధా లక్ష్మి, నేత్రవతి, వాణి, పద్మావతితో పాటు ఉపాధ్యాయులు సూర్యనారాయణ, రమేష్, బాలరాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షురాలికి అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ అర్థిక సహాయంతో సొంతింటి కల సాకారం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

ప్రతి సోమవారం నిర్మాణ దశకు అనుగుణంగా బిల్లులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ

ఈర్లపూడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై - 25లోకల్ గైడ్ :ఈర్లపూడి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల కు ప్రభుత్వ అర్థిక సహాయాన్ని వినియోగించుకొని త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.శనివారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈర్లపూడి గ్రామంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఒక్కొక్కటిగా సందర్శించి, పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈర్లపూడి గ్రామంలో మొదటి విడుతలో 160 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 98 ఇండ్లు పూర్తి అయిన్నాయని, 62 ఇండ్లు వివిధ దశలలో నిర్మాణాలు ఉన్నాయని, ఎక్కవ వరకు గోడల నిర్మాణం పూర్తయి, స్లాబ్ దశలో, నిర్మాణం ఉన్నాయని, లబ్ధిదారులకు నిర్మాణంలో ఏలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా పూర్తయిన దశల ప్రకారం ప్రతి సోమవారం బిల్లులను ప్రభుత్వం నేరుగా బ్యాంక్ ఖాతాకు జమచేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఇండ్లు పూర్తి అయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఇప్పటికే అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించామని కలెక్టర్ గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా రెవెన్యూ, గ్రామపంచాయతీ, హౌసింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోనే నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులు తమ సొంతింటిలో గృహప్రవేశం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేయడంలో అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యతతో కూడిన శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఈఈ జగ్గారావు, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్, ఈర్లపూడి సర్పంచ్ గీతా దేవ్ సింగ్, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ అమరవీరులకు త్రివేణి ఘన నివాళి.



లోకల్ గైడ్. ఖమ్మం. --దేశభక్తిని చాటిన కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు"వీరుల త్యాగాలను స్మరిద్దాం... దేశభక్తిని పెంపొందిద్దాం" అనే సందేశంతో త్రివేణి టాలెంట్ స్కూల్స్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్--2026ను శనివారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు.ఆయన మాట్లాడుతూ, కార్గిల్ యుద్ధంలో అమరులైన వీరుల త్యాగం చిరస్మరణీయమని, వారి ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ఎదగాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, 1999 కార్గిల్ విజయం దేశ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిందని, సైనికుల త్యాగం వల్లే నేడు స్వేచ్ఛ అనుభవిస్తున్నామని తెలిపారు. దేశభక్తి, బాధ్యత, ఐకమత్యాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమం ప్రార్థనా గీతంతో ప్రారంభమై, విద్యార్థులు ప్రసంగాలు చేశారు. ఉపాధ్యాయులు దేశభక్తి కవితలు ఆలపించగా, అందరూ కలిసి దేశభక్తి గీతాలు పాడారు.జై జవాన్ - జై కిసాన్ అంటూ నినాదాలు చేసారు.అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. రెండు నిమిషాల మౌనం పాటించి ఘన నివాళు లర్పించారు. విద్యార్థులు దేశ సమగ్రతకు కట్టుబడి మంచి పౌరులుగా ఎదగాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టు పరిశ్రమ విస్తీర్ణాన్ని పెంచాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నాణ్యమైన పట్టు ఉత్పత్తికి చర్యలు చేపట్టాలి

నా పట్టు - నా అభిమానం కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై - 25లోకల్ గైడ్ :జిల్లాలో పట్టు పరిశ్రమ విస్తీర్ణాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన "నా పట్టు -- నా అభిమానం 2.0" జిల్లా స్థాయి భాగస్వామ్యుల సంప్రదింపుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర పట్టు బోర్డు బెంగళూరు మరియు తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పట్టుపరిశ్రమ రైతులతో ఎన్ని ఎకరాలు చేస్తున్నది, ఎంత కాలం చేస్తున్నది, ఖర్చు, నీటి వినియోగం, రాబడి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 150 ఎకరాల్లో పట్టుపరిశ్రమ ఉందని, ఈ విస్తీర్ణాన్ని 1000 ఎకరాలకు పెంచే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అధికారులు సమర్థవంతంగా పనిచేసి, రైతులకు పట్టుపరిశ్రమ పై అవగాహన కల్పించి, జిల్లాకు క్లస్టర్ హోదా సాధించాలన్నారు. కేంద్ర పట్టు బోర్డు అభివృద్ధి చేసిన ఆధునిక సాంకేతికతలను ప్రతి రైతు తప్పనిసరిగా ఆచరణలోకి తీసుకువచ్చి ఆత్మనిర్భరత సాధించాలని సూచించారు. తెలంగాణలో పట్టుపరిశ్రమ అభివృద్ధిలో ఖమ్మం జిల్లా అగ్రగామిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.పట్టుపరిశ్రమ కు నీటి వినియోగం చాలా తక్కువని, రిస్క్ కూడా తక్కువని, రాబడి ఎక్కువగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. అనుభవజ్ఞులైన రైతులు ఇతర రైతులకు అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. సబ్సిడీ పెంపు విషయమై ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ సమర్పిస్తామని, ప్రస్తుతానికి సబ్సిడీ తో పాటు లబ్ధిదారులు కొంత భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. ఒక్కో రైతు విడివిడిగా కాకుండా ఎక్కువ మంది రైతులు కలిసి చేస్తే మార్కెటింగ్ లాభం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు.కేంద్ర పట్టు బోర్డు, బెంగళూరు సీనియర్ సైంటిస్ట్ డా. జి. సుబ్రహ్మణ్యం కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. పట్టు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా అందించి, ఉత్పాదకత, నాణ్యతను మెరుగుపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పట్టు పరిశ్రమ శాఖ సంయుక్త సంచాలకులు అనసూయ జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి శాఖ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.సమావేశంలో జిల్లా లో పట్టు పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో నిర్వహించిన బేస్‌లైన్ సర్వే వివరాలను సమీక్షించి, రైతులకు సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, నాణ్యమైన పట్టు ఉత్పత్తి, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు, సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో కేంద్ర పట్టు బోర్డు, ములుగు కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ తిరుపమ్ రెడ్డి, డాక్టర్ గుండి రాఘవేందర్, హార్టికల్చర్ అధికారిణి అనిత శ్రీ, అధికారులు, రైతు ప్రతినిధులు, ఇతర భాగస్వామ్యులు, తదితరులు పాల్గొన్నార

# కష్టకాలంలో కార్యకర్తకు అండగా బీఆర్ఎస్ కేటీఆర్ జన్మదినాన 20 వేల ఆర్థిక సాయం అందజేత



లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటకష్టకాలంలో పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ విస్మరించదని, ప్రతి కుటుంబ సభ్యునికి అండగా నిలుస్తుందని ఆ పార్టీ నాయకులు నిరూపించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు పార్టీ బాధ్యతను, మానవత్వాన్ని చాటిచెప్పాయి.?ప్రమాదంలో గాయపడిన కార్యకర్తకు చేయూత?అశ్వారావుపేట మండలం కొత్త కన్నాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నిబద్ధత కలిగిన కార్యకర్త సోడెం పూర్ణ చంద్రరావు గతేడాది జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. నడవలేని స్థితిలో ఇంటికే పరిమితమైన ఆయన పరిస్థితిని తెలుసుకున్న పార్టీ నాయకులు, కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు నారం రాజశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు పూర్ణ చంద్రరావు నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. పార్టీ తరపున ఆయనకు రూ. 20,000 ఆర్థిక సాయంతో పాటు పండ్లను అందజేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త సంక్షేమమే మాకు ముఖ్యం. కష్టకాలంలో కార్యకర్తలను ఒంటరిగా వదిలేసే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కుటుంబం ఎల్లవేళలా తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ నాయకులు నారం రాజశేఖర్ తెలిపారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు బేతి మురళి, సున్నం సురేష్, యువ నాయకులు దుర్గారావు, శ్రీను, నరసింహారావు, వీరాస్వామి, హేమంత్, అనిల్, వెంకన్నబాబుతో పాటు గ్రామస్తులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కష్టకాలంలో తమ ఇంటికి వచ్చి సాయం అందించినందుకు పూర్ణ చంద్రరావు కుటుంబ సభ్యులు పార్టీ నాయకులకు, కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఆసుపత్రుల్లో అవసరమైన మందుల నిల్వలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

ల్యాబ్ పరీక్షల నివేదికలు త్వరితగతిన అందించి రోగులకు సమయానికి చికిత్స అందించాలి

రఘునాథపాలెం మండలం మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై - 25:లోకల్ గైడ్ :ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా సేవల నాణ్యతను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు.శనివారం రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్ సేవలు, మెడికల్ వార్డులు, రోగుల నమోదుతో పాటు ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు.క్యాజువాలిటీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు మందులు, పరీక్షలు, చికిత్సలు సకాలంలో అందుతున్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు.ఆసుపత్రిలోని ఔషధ నిల్వల గదిని పరిశీలించిన కలెక్టర్, అత్యవసర మందులతో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో స్టాక్ ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ల్యాబ్ పరీక్షలు, డయాగ్నస్టిక్ హబ్ సేవలను సమర్థవంతంగా వినియోగించి రోగులకు అవసరమైన పరీక్షల ఫలితాలను వీలైనంత త్వరగా అందించాలని ఆదేశించారు. పరీక్షల నివేదికలు ఆలస్యమైతే చికిత్స కూడా ఆలస్యమవుతుందని, అందువల్ల సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, రోగులు కూర్చునే ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకమైన ఆరోగ్య సేవల కేంద్రాలుగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రతి ప్రత్యేక వైద్య విభాగానికి సంబంధించిన సేవలు, వైద్యుల అందుబాటు రోజులు, పరీక్షల వివరాలు, చికిత్స విధానాలు, మందుల నిల్వల సమాచారం ఆసుపత్రి ఆవరణలో స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్ సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ వేదికపై తెలంగాణకు గర్వకారణంగా నిలిచిన ఫెర్టీ9 వరంగల్ ఫెర్టిలిటీ సెంటర్

డిప్యూటీ మెడికల్ డైరెక్టర్, గైనకాలజిస్ట్ డాక్టర్ కూషణపల్లి అనూష రెడ్డి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై25(లోకల్ గైడ్ న్యూస్): ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, తెలంగాణలో ప్రముఖ ఫెర్టిలిటీ కేర్ నెట్‌వర్క్‌గా పేరుగాంచిన ఫెర్టీ9కు ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు లభించింది. ఇందులో భాగంగా ఫెర్టీ9 క్లినికల్ బృందం ప్రపంచ ప్రఖ్యాత సదస్సుల్లో తమ పరిశోధనా పత్రాలను సమర్పించి సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచింది. డిప్యూటీ మెడికల్ డైరెక్టర్, గైనకాలజిస్ట్ డాక్టర్ కూషణపల్లి అనూష అన్నారు. శనివారం హనంకొండ లో ఏషియన్ మాల్ ఎదురుగ ఫినాకిల్ హాస్పిటల్ పక్కన పెర్టీ9 క్లినిక్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ అనూష మాట్లాడతూ గత ఐదేళ్లుగా నిర్వహించిన ఐ యూ ఐ చికిత్సల ఫలితాలపై ఆధారపడి చేసిన ఈ పరిశోధనలో మహిళల పెరుగుతున్న వివాహ వయస్సు, ఉద్యోగ జీవనశైలి, నైట్ షిఫ్ట్‌ల ప్రభావం, అలాగే పురుషుల్లో వీర్య నాణ్యత తగ్గడం, ఫ్రాగ్మెంటేషన్ పెరగడం వంటి అంశాలు సంతానోత్పత్తిపై చూపుతున్న ప్రభావాన్ని విశ్లేషించారు.మారుతున్న జీవనశైలి, ఆలస్య వివాహాలు, ఉద్యోగ ఒత్తిడి, పురుషుల్లో వీర్య నాణ్యతలో మార్పులు వంటి కారణాల వల్ల సంతాన సమస్యలు పెరుగుతున్నాయి. అయితే సరైన సమయంలో నిపుణులను సంప్రదించి అవసరమైన పరీక్షలు, ఆధునిక ఫెర్టిలిటీ చికిత్సలు ప్రారంభిస్తే విజయావకాశాలు మరింత మెరుగుపడతాయి. ఫెర్టీ9 వరంగల్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక సాంకేతికత, వ్యక్తిగత వైద్య సంరక్షణతో ప్రతి దంపతికి ఉత్తమ ఫెర్టిలిటీ సేవలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము" అని తెలిపారు.ఫెర్టీ9 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 11 ఫెర్టిలిటీ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తోంది. వరంగల్ ఫెర్టిలిటీ సెంటర్ అత్యాధునిక వైద్య సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, ప్రపంచ స్థాయి ఫెర్టిలిటీ చికిత్సలతో వేలాది మంది దంపతులకు తల్లిదండ్రులయ్యే ఆనందాన్ని అందిస్తోంది. పరిశోధన, నాణ్యమైన వైద్య సేవలు, రోగి-కేంద్రిత సంరక్షణతో ఫెర్టిలిటీ రంగంలో విశ్వసనీయ సంస్థగా ఫెర్టీ9 కొనసాగుతోందని పేర్కొన్నారు.

# లక్ష్మీదేవి పేటలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు

డ్రగ్స్ పై 100 కి వెంటనే

సమాచారం ఇవ్వాలి..- ఎస్సై - చల్ల రాజు.



- ములుగు . జిల్లావెంకటాపూర్ (లోకల్ గైడ్ )- ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో శనివారం మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ఎస్సై. చల్ల రాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని. మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత. గ్రామస్తులు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు....

# నల్గొండ పట్టణంలో పలు దేవాలయాలలో ఘనంగా నిర్వహించిన తొలి ఏకాదశి పూజలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వీటి కాలనీ నల్గొండ నందు శనివారం నాడు తొలి ఏకాదశి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరు గోపాలకృష్ణమూర్తి,మేడం ప్రభాకర్, నాగులపల్లి శ్యాంసుందర్, చల్ల లింగారెడ్డి,దీప వినోపరెడ్డి, మామిడి సత్తయ్య, రామకృష్ణారెడ్డి, నాగేశ్వరరావు కత్తుల షణ్ముఖ, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి రేగట్టే మహేందర్ రెడ్డి రాపోలు వెంకటేశ్వర్లు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బండ మధుసూదన్ రెడ్డి భాష్యం శ్రీకాంత్ జ్ఞానేశ్వర్ వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ ప్రభాకర్ యాదగిరి రెడ్డి, పల్నాటినర్సిరెడ్డి తొలి ఏకాదశి అనేది హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన ఏకాదశులలో ఒకటి.తొలి ఏకాదశి విశిష్టతఈ రోజు నుంచి శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి ప్రవేశిస్తాడని పురాణాలు చెబుతాయి. నాలుగు నెలల తర్వాత వచ్చే ప్రబోధిని ఏకాదశి రోజున మేల్కొంటాడని విశ్వాసం.చాతుర్మాస్య వ్రతాలు ఈ రోజుతో ప్రారంభమవుతాయి. ఈ నాలుగు నెలలు భక్తి, జపం, ధ్యానం, దానం చేయడానికి అత్యంత శుభకాలంగా భావిస్తారు.ఈ రోజున ఉపవాసం చేసి, శ్రీమహావిష్ణువును పూజించడం వల్ల పాపాలు తొలగి, పుణ్యం లభిస్తుందని నమ్మకం."ఓం నమో నారాయణాయ" మంత్రాన్ని జపించడం, విష్ణు సహస్రనామం, భగవద్గీత పారాయణం చేయడం ఎంతో శ్రేయస్కరం.తెలుగు రాష్ట్రాల్లో ఈ రోజున తిరుమలతో పాటు అనేక విష్ణు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు నిర్వహిస్తారు.ఈ రోజు చేయాల్సినవిఉపవాసం లేదా ఫలాహారం చేయడం.శ్రీమహావిష్ణువు, మహాలక్ష్మీదేవిని పూజించడం.విష్ణు సహస్రనామ పారాయణం చేయడం.తులసి దళాలతో విష్ణువును అర్చించడం.దానం, అన్నదానం చేయడం.తొలి ఏకాదశి సందేశం:"భక్తితో శ్రీమహావిష్ణువును ఆరాధించి, ఉపవాసం ఆచరించిన వారికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, మనశ్శాంతి, చివరికి మోక్షప్రాప్తి కలుగుతాయని శాస్త్రాలు చెబుతున్నాయి."

# ఎల్-నీనో సవాల్‌ను సమర్థవంతమైన ప్రణాళికతో ఎదుర్కొందాం- మంత్రి సీతక్క



ములుగు జిల్లా( లోకల్ గైడ్ ) వచ్చే వంద రోజులకు సరిపడా తాగునీటి నిలువలు ఉన్నాయి స్థానిక నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలి జలసిరి కార్యక్రమం ద్వారా జల సంరక్షణ చర్యలు చేపట్టాలిదేశవ్యాప్తంగా ఎల్-నీనో పరిస్థితుల ప్రభావం కనిపిస్తున్న నేపథ్యంలో తెలంగాణలో తాగునీటి సరఫరాపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు.రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తూ, అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సింగూరు, పాలేరు వంటి కొన్ని రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గినప్పటికీ, వచ్చే 100 రోజుల పాటు రాష్ట్రంలో ఎలాంటి తాగునీటి సమస్య రాకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు అధికారులు వివరించగా, దానిని కచ్చితంగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. మంత్రి సీతక్క అధ్యక్షతన సచివాలయంలో శనివారం నాడు మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, మిషన్ భగీరథ ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ, "2023లో కూడా ఇలాంటి పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు రాకుండా చేశాం. ఈసారి కూడా అదే నిబద్ధతతో పనిచేయాలి" న్నారు.రాష్ట్రవ్యాప్తంగా 23,455 ఆవాసాల్లో 90 శాతం గ్రామాలకు సాధారణ స్థాయిలో తాగునీటి సరఫరా కొనసాగుతుండటం సానుకూల పరిణామమని, మిగిలిన ప్రాంతాల్లోనూ సమస్యలు వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే 145 పట్టణ స్థానిక సంస్థల్లో 149 యూఎల్‌బీలకు పూర్తిస్థాయిలో నీటి సరఫరా కొనసాగుతుండటం సంతృప్తికరమని పేర్కొన్నారు. మండలాల వారీగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, గ్రామాల్లో మహిళా సంఘాలు, సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి నీటి సరఫరా సమయాలపై ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని ఆదేశించారు.పైప్‌లైన్ లీకేజీలు, మరమ్మతుల కారణంగా ఒకరోజైనా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే పరిస్థితి వస్తే ముందుగానే గ్రామస్తులకు సమాచారం ఇవ్వాలని, తద్వారా ప్రజలు అవసరమైన ఏర్పాట్లు చేసుకునే అవకాశం ఉంటుందని సూచించారు.గ్రామాల్లో ఉన్న బోర్‌వెల్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచాలని, బోర్‌వెల్ల వద్ద రీఛార్జ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. స్థానిక నీటి వనరులను బలోపేతం చేస్తూ జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి నీటి బొట్టును సంరక్షించే దిశగా గ్రామస్థాయిలో అవగాహన పెంచాలని సూచించారు.16వ ఆర్థిక సంఘం నిధులను తాగునీటి అవసరాలకు వినియోగించుకోవచ్చని, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం తాగునీటికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే ఆర్థిక సంఘం నిధులతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. త్వరలో మండల వారీగా సర్పంచ్లతో ఏ ఈ లు సమావేశాలు నిర్వహించి.. తాగునీటి తాజా సరఫరాపై.. సర్పంచ్ల సంతకాలతో నివేదిక రూపొందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథకు ఇంకా అనుసంధానం కాని ఆదివాసీ, గిరిజన గ్రామాలను ఏఈలు వారం రోజుల్లో సందర్శించి నివేదిక సమర్పించాలని, కొన్ని గ్రామాల్లో ప్రతికూల పరిస్థితులు ఉన్న నేపథ్యంలో వారం రోజుల్లో ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రతి 15 రోజులకు ఒకసారి తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహిస్తానని, నిర్లక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శించిన అధికారులను ఉపేక్షించమనని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\